ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 111 పేజీలు: 12 వెల: 6.50

ఒడిశాలో రానున్న బిజెపి సర్కార్: ప్రధాని
మమతా బెనర్జీ సోదరుని ఓటు గల్లంతు
5లో

# ఆ నేతల అరెస్టు తథ్యం!


సోమవారం ఓటువేసిన కేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్, ధర్మేంద్ర, హేమమాలిని, అమీర్‌ఖాన్

## ఐదో విడతలో 57.47% పోలింగ్

### ఓటువేసిన స్మృతి ఇరానీ, రాజ్‌నాథ్, రాహుల్, చిరాగ్ పాశ్వాన్, అమితాబ్, ధర్మేంద్ర తదితర ప్రముఖులు

**న్యూఢిల్లీ, మే 20:** సార్వత్రిక ఎన్నికల్లో ఐదో విడతగా జరిగిన 49 నియోజకవర్గాల్లో సాయంత్రం పోలింగ్‌ముగిసే సమయానికి 57.47శాతం ఓటింగ్‌నమోదయిందని ఎన్నికల సంఘంప్రకటించింది. ఆరు రాష్ట్రాలు,రెండు కేంద్రపాలితప్రాంతాలపరిధిలోని 49నియోజకవర్గాల్లో సగటుపోలింగ్ తక్కువగానే ఉంది. పశ్చిమబెంగాల్‌లోమాత్రం అత్యధికంగా 73శాతంపోలింగ్ నమోదయింది. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గంలో 59శాతం నమోదయింది. గతంలో ఎప్పుడూ కూడా ఇంతభారీ పోలింగ్‌నమోదుకాలేదని జెకె సిఇఒ పికెపోల్ తెలిపారు. బీహార్‌లో 52.60శాతం నమో దయితే జమ్ముకాశ్మీర్‌లో 54.49శాతం, జార్ఖండ్‌లో 673శాతం, >>2

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల చోటు చేరాజకీయ అల్లర్లు,హింసాత్మక ఘటనలపై సిట్ నిర్వహించిన దర్యాప్తు ప్రాథమిక నివేదిక సిద్ధమైంది.ఎన్నికల పోలింగ్ అనంతర గొడవలకు పోలీసు అధికారుల వైఫ్యలం కారణమని సిట్ తన నివేదికలో స్పష్టం చేసింది. అల్లర్లపై నమోదైన 33 కేసుల్లో మరిన్ని కఠినమైన ఐపిఎస్ సెక్షన్లు చేర్చాలని ఆదేశించింది. అల్లర్లను ఉసిగొల్పిన నాయకులు తప్పించుకునేందుకు పోలీసు సహకరించిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.రాజకీయ పార్టీల నేతలు స్వయంగా దాడుల్లో పాల్గొన్నట్లు గుర్తింపు.రాష్ట్రంలో ఈ నెల 13వ తేదిన ,మరుసటి రోజుల్లోరాజకీయ నేపథ్యంలో తలెత్తిన ఘర్షణలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలపై ఏపీ డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా ఏర్పాటు చేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని 13 మంది సిట్ బృందం రెండురోజులుగా ఘటన స్థలాల్లో దర్యాప్తు నిర్వహించింది.పూర్తి స్థాయిలో అల్లర్లపై ప్రాథమిక నివేదికను రూపొందించింది. సోమవారం

### నమోదు చేసిన 33 కేసుల్లో అదనపు సెక్షన్లు నమోదు
### హింసాత్మకదాడులకు పోలీసు వైఫల్యం కీలకం
### ఘటన పరిధిలోని పోలీసు అధికారులపై విచారణ
### రాజకీయ అల్లర్లపై డిజిపికి నివేదిక సమర్పించిన సిట్ చీఫ్ వినీత్‌బ్రిజ్‌లాల్
### సిఇసికి పంపనున్న నివేదిక

డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తాకు సిట్ తన దర్యాప్తు నివేదికను పరిశీలన నిమిత్తం ఇచ్చి,పలు అంశాలను వివరించింది.సిట్ బృందం చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీ హరీష్‌కుమార్ నివేదికను పరిశీలించిన నివేదిక సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి చేరుతుంది.ఆయన నివేదిక రాష్ట్ర ఎన్నికల సంఘానికి,కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదికను పంపిస్తారు. తిరుపతి, అనంతపురం, పల్నాడు జిల్లాలో దర్యాపప్తును సిట్ బృందం నిర్వహించింది.అనంతపురం జిల్లా తాడిపత్రిలో సిట్ అధికారులు ఈ ఘటనలకు సంబంధించి నమోదైన కేసులు, రికార్డులు, వీడియో >>2


సోమవారం డిపిజి హారిష్‌కుమార్ గుప్తాకు నివేదికను అందజేస్తున్న సిట్ చీఫ్ వినీత్‌బ్రిజ్‌లాల్

# మళ్లీ హింసాత్మక ఘటనలు!

### హెచ్చరించిన నిఘా విభాగం
### కౌంటింగ్ అనంతరం అప్రమత్తంగా ఉండాలని సూచన
### పిఠాపురం, కాకినాడ వంటి చోట్ల భద్రతకట్టుదిట్టం

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కి కేంద్ర నిఘా విభాగం(ఇంటిలిజెన్స్) హెచ్చరించింది.ఈ నేపథ్యంలో సత్తెనపల్లి,నగిరి, కుప్పం, పిఠాపురం. అమలాపురం,పుంగనూరు ప్రాంతాల్లో భద్రత చర్యలు చేపట్టాలని హెచ్చరించింది.కీలకంగా పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం, నారా లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి,గన్నవరం నియోజకవర్గాల్లో పోలీసు భద్రత ఎక్కువ అవసరం ఉందని తెలిపింది.నిఘా వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ పోలీసులు కాకినాడ సిటీ, పిఠాపురం నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందనే దిశలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసారు. ఓట్ల లెక్కింపు, తరువాత గొడవలకు ఆస్కారం ఉందనే దిశలో పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ నియోజకవర్గాలో బందోబస్తు చర్యలపై ఎన్నికల కమిషన్‌కు అప్డేట్ నివేదికలు అందిస్తున్నారు.ఇదే సందర్భంలో మంగళగిరి.కుప్పం ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో కాకినాడలోని ఏటిమొగ్గ, దుమ్మలపేట, రామకృష్ణారావుపేట పై ఈసీ ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులను ఆదేశించింది. ఎన్నికల్లో గొడవలు చేసిన, ప్రేరేపించిన వ్యక్తులపై నిఘా పెట్టాలని పోలీసులకు వెల్లడించింది. కాగా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని ఈసీ చెప్పుకొచ్చింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పోలీసులు ఆయా నియోజకవర్గాల్లో ఎవరెవరికి నేర చరిత్ర ఉంది..అనే దానిపై ముందుగానే గుర్తించి వారిపై నజర్ పెట్టనుంది. హింసాత్మక ఘటనల హెచ్చరికలతో ఈ రెండు నియోజకవర్గాల పోలీసులు భద్రతను పెంచారు. కౌంటర్ సమయంలో ఎలాంటి అల్లర్లు చోటు చేసుకో కుండా ఉండేలా భారీగా పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. డౌట్ వచ్చిన వారిని ముందుస్థగానే గుర్తించి వారిపూ ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. అయితే, కౌంటింగ్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిసర ప్రాంతాల్లో కేంద్ర బలగాలను పెద్ద ఎత్తున ఈసీ మోసరించింది. పోలింగ్ రోజున జరిగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో పెట్టుకుని ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ, గుంటూరు. ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లోను ఇంటిలిజెన్స్ ఆదేశాలను అనుసరించి భద్రత చర్యలు తీవ్రంగా చేసారు.

## పెట్రోల్ బంకుల నిర్వాహకులకు ఇసి కీలక ఆదేశాలు

**విజయవాడ.మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చే నెల 4వ తేదిన విడుదలవుతున్న నేపథ్యంలో ఎన్నికల కమీషన్ పూర్తి స్థాయి భద్రతా చర్యలు తీసుకుంటుంది.ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న అవాంఛనీయ పరిస్థితుల దృష్ట్యా పోలీసులను అమ్రత్తంచేయడంతో పాటు పెట్రోలు, డీజిల్ విక్రేతలకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.ఓట్ల లెక్కింపు ముగిసేదాకా సీసాలు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించింది.ఏపీ పౌర సరఫరాల శాఖ ద్వారా ఈసీ నోటీసులు జారీ చేసింది నిబంధనలు అతిక్రమిస్తే పెట్రోలు బంకుల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించింది. ఇదే సందర్భంలో పెట్రోల్ బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం నిబంధనలకు వ్యవహరించని పక్షంలో అప్పటికప్పుడు బంకులు సీజ్‌చేస్తామని రాష్ట్ర పౌరసరఫరా >>2

### ఐదుగురు డిఎస్పీలు సహా
## 12మందికి పోస్టింగ్‌లు
### బదలీ అయిన వారి స్థానంలో నియామకం

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల ఎన్నికల పోలింగ్ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమయ్యారనే ఆరోపణపై కేంద్ర ఎన్నికల ఆదేశాలకు అనుగుణంగా బదిలీ,సస్పెన్షన్ గురైన పలువురు డీఎస్పీ,ఆ కిందిస్థాయి అధికారుల స్థానే ప్రభుత్వం కొత్త వారిని నియమించింది,అయిదుగురు డీఎస్పీలు, అయిదుగురు ఇన్‌స్పెక్టర్లు,ఇద్దరు ఎస్‌ఐలు మొత్తం 12 మంది పోలీసులు అధికారులు నియమితులయ్యారు.ఇటీవల ఎన్నికల పోలింగ్ రోజున,అనంతరం గుంటూరు రెంజ్. అనంతపురం డిఐజీ పరిధిలోను వివిధ స్థాయిల అధికారులను ప్రభుత్వం ఆ విధులనుంచి తప్పించింది.వీరిలో కొందరిని సస్పెండ్ చేసింది.దీంతో వారి స్థానంలో కొత్తగా అధికారులను నియమించడానికి ఈసీకి అధికారుల ప్యానెల్‌ను పంపింది. ఈ జాబితా పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి వారి స్థానే కొత్తవారిని నియమించింది.నరసరావు పేట డీఎస్పీగా ఎం.సుధాకర్‌రావు,గురజాల డీఎస్పీగా సిహెచ్ శ్రీనివాసరావు,తిరుపతి డీఎస్పీగా రవి మనోహరాచారి, తాడిపత్రి డీఎస్పీ జనార్ధన్ నాయుడు, తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా ఎం.వెంకట్రాదిని నియమించారు. గుంటూరురెంజీ పరిధిలోని పల్నాడు జిల్లానన >>2



# రాష్ట్రానికి భారీ వర్షసూచన
### అల్పపీడన ప్రభావం

**విజయవాడ మే,20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో అల్పపీడనం ఏర్పడ నున్న క్రమంలో రాబోయే నాలుగు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది.ఇప్పటికే గత రెండు రోజులుగా అక్కడ్కడ చెదురు మదురుగా వానలు కురుస్తున్నాయి.తీవ్ర ఉక్కపోత వాతావరణ వేకువజాము నుంచి సాయంత్రం సమయం వరకు కొనసాగి.ఒక్కసారిగా వాన పడుతుంది.ఈ లోపుగా ఉక్కపోతకు జనం తడిసిముద్దవుతున్నారు.ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో రాబోయే రోజుల్లో సన్నటి జల్లుతో మంగువా తావరణం, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకా శముందని అమరావతి వాతావరణం కేంద్రం ప్రకటించింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్న మయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు >>2

### ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడుగా
# మహ్మాద్ మొఖ్బర్
### ప్రమాదంలో అధ్యక్షుడితోపాటు మరణించిన మంత్రి, అధికారులు


మహ్మాద్ మొఖ్బర్

**టెహ్రాన్, మే 20:** ఇరాన్ తాత్కాలికఅ ధ్యక్షుడుగా మహ్మద్‌మొఖ్బర్ నియమితులయ్యారు. సుప్రీం లీడర్ అయతొల్లా ఆలీ ఖొమైనా మొఖ్బర్ నియామకానికి ఆమోదముద్రవేసారు. అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ తాజాగా హెలికాప్టర్‌ప్రమాదంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. దీనితో మొదటి ఉపాధ్యక్షుడు మొఖ్బర్‌ను తాత్కాలిక దేశ అధ్యక్షుడుగా నియమించారు. రైసీ సంతాప సందేశంలో ఆలీఖొమైనీ ఈ సందేశం వెల్లడించారు. అలాగే దేశంలో ఐదురోజులు సంతాపదినాలు ప్రకటించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ రాజ్యాంగం ప్రకారం ఇరాన్ అధ్యక్షుడు అకస్మాత్తుగా మరణిస్తే ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ ఆపదవినిచేపడతారు. దీనికి దేశ సుప్రీం లీడర్ ఖొమైనీ ఆమోదముద్ర అవసరం. అనంతరం మొదటి వైస్‌ప్రెసిడెంట్ పార్లమెంటు స్పీకర్ న్యాయవిభాగాధిపతితో కూడిన ఓ కౌన్సిల్‌ను ఏర్పాటుచేస్తారు. ఈ క్రమంలోనే 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడికోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. 1955లో ఇరాన్‌లోని డెజ్‌పుల్‌లో జన్మించిన మొఖ్బర్ ప్రస్తుతం దేశ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 1980ల్లో ఇరాన్ ఇరాక్ యుద్ధసమయంలో ఐఆర్‌జీసీ మెడికల్‌కోర్‌లో అధికారిగా ఉన్నారు. ఖుజెస్థాన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్‌గా పనిచేసారు. టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్‌రంగాల్లో అనుభవం ఉంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో మాస్కోకు డ్రోన్లు, క్షిపణుల సరఫరా ఒప్పందం ఖరారుచేయడంలో కీలకంగా వ్యవహరించారు. అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యకలాపాల్లో ప్రమేయంపై యూరోపియన్ యూనియన్‌నుంచి ఆంక్షలు కూడా ఎదుర్కొన్నారు.

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పొరుగుదేశం అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్‌హామ్ అలియేవ్‌తో కలిసి రెండుదేశాలసరిహద్దుల్లోని తబ్రిజ్‌నగరంలో నిర్మించిన క్విజ్ ఖ్వలాసీ డామ్ ప్రారంభించిన అనంతరం తిరిగి వెళు తుండగా వాతావరణం ఒక్కసారిగా మారిపోవ డంతో రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ పర్వ తశ్రేణుల్లో కుప్పకూలిపోయింది. ఆయనతో పాటు విదేశాంగమంత్రి హోస్సేన్ అమిర్ అబ్దులాహియాన్ మరికొందరు అధికారులు కూడా చనిపోయిన వారిలో ఉన్నారు. తబ్రిజ్ నుంచి బయలుదేరిన అధ్యక్షుడి హెలికాప్టర్ 30నిమిషాల తర్వాత సంకేతాలను అందుకోవడం >>2

# బెంగళూరులో 'రేవ్' రచ్చ

### బర్త్‌డే పేరుతో రేవ్ పార్టీ
### నైజీరియన్ల ఇచ్చిన సమాచారంతో బెంగళూరు పోలీసులు మెరుపుదాడి
### పోలీసుల అదుపులో పలువురు సెలబ్రెటీలు
### 70 మంది పురుషులు, 30 మంది మహిళలు


బెంగళూరు శివారులో సిసిబి పోలీసులు ఫారంహౌస్ రేవ్‌పార్టీపై దాడిచేసిన దృశ్యం

**బెంగళూరు/అనంతపురం,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు శివారులోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని సింగేనా అగ్రహార ప్రాంతంలోని ఒక ఫారం హౌస్‌లో జరిగిన రేవ్‌పార్టీ రచ్చరేపుతోంది. ఆదివారం రాత్రినుంచి సోమవారం ఉదయం వరకు జరిగిన ఈ రేవ్‌పార్టీలో పలువురు సెలబ్రెటీలు పాల్గొనడం విశేషం. మారకద్రవ్యాలు సేవించి రేవ్‌పార్టీ చేసుకుంటున్న పలువురు సెలబ్రిటీలపై పోలీసుల బృందాల దాడి కలకలం రేపుతోంది. హైదరాబాదుకు చెందిన వాసు అనే వ్యక్తి బర్త్‌డే పార్టీ పేరుతో నిర్వహించిన రేవ్ పార్టీలో బెంగళూరుప్రాంతానికి చెందనవారే కాకుండా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు సెలబ్రెటీలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, సినీ తారలు,మహిళాయాక్టర్లు పలువురు మోడళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రేవ్ పార్టీలో ప్రముఖ సినీనటి ఉన్నట్లు సోషియల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా సంబంధిత నటి నేను ఆపార్టీలో లేను హైదరాబాదులో ఉన్నానంటూ ఒక వీడియో కూడా వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేసినప్పుడు ఆంధ్రాకు చెందిన ఒక ఎంఎల్ఎ కారు ఇతర డాక్యుమెంటులు పోలీసులకు దొరికాయని ప్రచారం ఉంది. అయితే రేవ్‌పార్టీతో తమకు ఎలాంటి సంబంధం లేదని సదరు ఎంఎల్ఎ చెబుతున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులో పోలీసుల మెరుపుదాడిలో బయటపడ్డ రేవ్‌పార్టీ వ్యవహారం ఆంధ్రా, తెలంగాణలో చర్చనీయాం >>2



## అలిపిరి నడకదారిలో మళ్లీ జంట చిరుతలు
### తిరుమల జిఎన్‌సి చివరిమెట్ల వద్ద సంచారం, భయంతో భక్తులు పరుగులు

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో సోమవారం సాయంత్రం జంట చిరుతల సంచారం కలకలం రేపింది.ఒక్కసారిగా మెట్లకు సమీపంలోని అటవీప్రాంతంలో కనిపించడంతో భక్తులు కేకలు వేస్తూ భయంతో పరుగులుతీశారు. ఈ సంఘటనతో తిరుమల జిఎన్‌సి >>2



## చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం
### లోయలో పడిన బొలెరో
### 15మంది గిరిజనులు మృతి
### 25 మందికిపైగా గాయాలు

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని కవార్థాలో సోమవారం మధ్యాహ్నం వేగంగా వెళ్తున్న బొలోరో పికప్ అదుపు తప్పి ఇరవై అడుగుల లోయలో పడి పల్టీ కొట్టింది. వాహనంలో ఉన్న 15 మంది అక్కడిక్కడే మృతి చెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. కుక్‌దూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని బహ్‌పానీ గ్రామసమీపంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికలు తెలిపిన సమా చారం మేరకు ప్రజలంతా తునికాకులు తెంపుకుని తిరిగి వస్తున్నారు. ప్రమాదసమయంలో పికప్‌లో 40 మందికి పైగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల వారు సమీప గ్రామాలకు సమాచారం అందించారు. ఘటనా విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేశారు. బొలెరో వాహనంలో ఉన్న వారంతా పికప్‌లో సెమ్హార గ్రామం నుంచి బయలు దేరినట్లు చెబుతున్నాయి. పనులు ముగించుకుని మధ్యాహ్నం రెండు గంటలసమయంలో గ్రామానికి తిరుగుప్రయాణమయ్యారు.ఈ క్రమంలో >>2



బెంగళూరులో రేవ్ పార్టీ వద్ద పట్టుబడిన కారు

# బెంగళూరులో రేవ్ పార్టీ రచ్చ

>> శంగా మారింది. దానికి కారణం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువ మంది రేవ్‌పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 25 మంది యువతులు కూడా ఉండడం చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు శివారులోని ఒక ఫాంహౌస్‌లో రేవ్‌పార్టీ చేసుకుంటుండగా బెంగళూరు సిటీ క్రైంబ్రాంచ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున దాడి చేసి అయిదుగురును అరెస్ట్ చేశారు. జిఆర్.ఫారంహౌస్‌లో జరిగిన ఈ రేవ్‌పార్టీని హైదరాబాదుకు చెందిన వాసు అనే వ్యక్తి ఏర్పాటుచేశాడు. వీరినుంచి 200ఎండిఎంఎ ట్యాబెట్లు, కొకైన్, ఇతర మాదకద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీలో దాదాపు 25కార్లులో ఏపీ హైదరాబాదునుంచి వచ్చిన పలువురు ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది.ఇందులో ఆంధ్రప్రదేశ్ ఎంఎల్ఏ ఒకరి కారుపాస్ కూడా లభ్యమైంది. హోసూరు అత్తిబెలె ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఈ జిఆర్‌ఫార్మ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరుగుతుందని సిసిబి పోలీసులకు కచ్చితమైన సమాచారం అందటంతో దాడిచేశారు.దాదాపు 100 మంది ఈ పార్టీలో పాల్గొన్నారు.వీరంతా మాదక ద్రవ్యాలు తీసుకుని పార్టీలో ఊగిపోతున్నారని పోలీసులు తెలిపారు.ఈరిసార్టులో మాదక ద్రవ్యాల సేవనం పట్ల అనుమానంపైన సిసిబి పోలీసులు పోలీసు జాగిలాలతో సోదాలు నిర్వహించారు. సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ పార్టీ ః రేవ్‌పార్టీ నిర్వాహకులు సన్‌సెట్ టూ సన్‌రైజ్ విక్టరీ పేరిట విందు మందు డ్రగ్స్ సేవనం పార్టీని ఏర్పాటు చేయగా ఈ సమాచారం అందుకున్న బెంగళూరు సిటీ క్రైం బ్రాంచ్ డిసిపి శ్రీనివాస్‌గౌడ నాయకత్వంలోని పోలీసు బృందాలు ఫారంహౌస్‌పైన దాడిచేశారు.

**డ్రగ్‌పెడ్లర్ మరియు ఐయుదుమంది అరెస్టు :** ఫారం హౌస్‌లో జరిగిన రేవ్‌పార్టీకు డ్రగ్స్‌ను సరఫరా చేసిన ఒక డ్రగ్‌పెడ్లర్‌ను అతడితో సంబంధం ఉన్న మరోనలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.కాగా జిఆర్ ఫారం హౌస్‌లో రేవ్‌పార్టీకు హాజరైన25మంది యువతులతో పాటు 100 మందిని సిసిబి పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ రేవ్‌పార్టీలో తెలంగాణలోని హైదరాబాదు,తదితర ప్రాంతాలకు చెందినవారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురుబడాబాబుల కుమారులు సినీ తారలు, మరియు పారిశ్రామికవేత్తలు ఉన్నారని పోలీసులు తెలిపారు.

బెంగళూరు నగరంలో గత వారం పదిహేనురోజులుగా వివిధ ప్రాంతాల్లో పలువురు నైజీరియన్ ప్రజలను అదుపులోనికి తీసుకున్న సిసిబిపోలీసులు వారిచ్చిన సమాచా రం మేరకు బెంగళూరు శివారు ఎలక్ట్రానిక్ సిటీ ఏరియాలో రేవ్ పార్టీ జరుగుతుందని పసిగట్టి పోలీసులు దాడి జరిపారు.దీనికి హాజరైన ప్రము ఖుల వివరాలను ఇతరుల సమాచారాన్ని సిసిబి పోలీసులు సేకరిస్తున్నారు.

# ఆ నేతల అరెస్టు తథ్యం!

>> దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంలో స్థానిక పోలీసులను బలమైన వివరణలు సేకరించిన సిట్ వారికి విచారణ ఘటనకు సంబంధించి నమోదైన కేసులపై తీసుకోవాలని అంశాలపై పలు సూచనలు చేసింది. తాడిపత్రిలో సిట్ విచారణ సందర్భంగా టీడీపీ, వైకాంగ్రెస్ వర్గాలు వారిని కలిసి పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు.సిట్ ఈ పట్టణంలోని వాహనాలను సైతం చెక్‌చేసింది. ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో చోటు చేసుకున్న దాడులు,సీసీకెమెరాల పుటేజీని పరిశీలించింది. చంద్రగిరి హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ సందర్భంగా అధికారులకు టీడీపీ ఇన్‌ఛార్జి పులవర్తి నాని, ఎంపీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి తరపున న్యాయవాదులు, కూచువారి పల్లె గ్రామస్తులు ఫిర్యాదులు చేసుకున్నారు.పల్నాడు జిల్లాలోని కోసూరు, అచ్చంపేట మండలాల్లో సిట్ బృందం దర్యాప్తు చేపట్టింది.పోలింగ్ సందర్భంగా జరిగిన ఘర్షణలపై సిట్ క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించింది. పెదకూరపాడు నియోజకవర్గంలోను సిట్ అధికారులు గొర్రు,వేల్పూరు గ్రామంలో సిట్ అధికారులు అల్లర్ల ఘటనలపై దృష్టి పెట్టారు. నిన్నటే నరసరావుపేట పోలీసు స్టేషన్ కొందరు అనుమానితులను,ఆరోపణలను ఎదుర్కొంటున్న వారిని విచారించింది.ఏపీటీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో విచారణ నిర్వహిస్తున్న సందర్భంలో ముంత అంబటి రాంబాబు సిట్ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేశారు.సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో పోలీసులు సహకారంతో తెలుగుదేశం కార్యకర్తలు దాడులు జరిపినట్లు ఆరోపించారు.సిట్ అధికారులు పల్నాడులో జరిగిన అల్లర్లకు సంబంధించి వీడియోలను అధికారులు పరిశీలించారు.సిట్ అధికారులు కారంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనలపైన అక్కడి పోలీస్‌స్టేషన్‌లోను దర్యాప్తు చేసారు. దాడులు,ఘర్షణలకు సంబంధించిన కేసుల రికార్డులను పరిశీలించారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల అనంతరం తిరుపతి, అనంతపురం,పల్నాడు ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి.తిరుపతిలో జరిగిన ఈ ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.దీంతో నేరుగా స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్ర నాథ్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించి, ప్రత్యక్ష విచారణ జరిపించింది.వారి అందించిన వివరాల నివేదికను అనుసరించి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న ప్రాంతాల్లో విచారణకు సిట్‌ను ఏర్పాటు చేసి రెండురోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది.ఆ వెంటనుపీపీగా వినీత్ బ్రిజ్‌లాల్ వ్యవహరిస్తారు.ఏసీబీ ఎస్పీ రమాదేవి,ఏసీబీ చెందిన అదనపు ఎస్పీ సౌమ్యలత,డీఎస్పీ శ్రీకాకుళం,వల్లూరు శ్రీనివాసరావు,ఒంగోలు,రవిమనోహరాచారి డీఎస్పీ తిరుపతి,వి.భూషణం, శ్రీరామకృష్ణఐపీ..జీవ శ్రీనివాస్ ఐఎంఈ,ఎస్ ప్రభాకరరావు డీఎస్పీ,సీఐడీ,కె.వెంకటరావు ఐపీ ఇంటిలిజెన్స్, మోయిన్ పీటీసీ ఒంగోలు, డీఎస్పీ సిట్ కమిటీ సభ్యులుగా నియమించారు.వీర్గానే ,మొత్తం 13 మంది సభ్యులు సిట్‌లో ఉన్నారు. సిట్ నియామకం అయిన వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించింది.సిట్‌చీఫ్ బ్రిజ్‌లాల్ తమ బృందం దర్యాప్తు చాలా వరకు ముగిసిందని మీడియాకు తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రాథమిక నివేదికను రూపొందించామని వివరించారు.ఈ నివేదికను డీజీపీకి ఇచ్చామని తెలిపారు.

మొత్తం రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో చోటు చేసుకున్న ఘటనల్లో రాజకీయ నాయకుల ప్రమేయం ఉందన్నారు.వారిపై కేసులు నమోదైనట్లు తెలిపారు.వారు ఎంతటి వారైన అరెస్ట్ చేయమని ఆదేశించామన్నారు. సిట్ నివేదికలో పలు సంచలనంశాలు బయట పడినట్లు సమాచారం.అల్లర్లకు సంబంధించి పోలీసు అధికారులపై వచ్చిన అభియోగాలపైన శాఖాపరంగాను విచారించినట్లు సమాచారం.



సోమవారం ఓటు వేసిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్

# ఐదో విడతలో 57.47% పోలింగ్

>> లడక్‌లో 67.15శాతం, మహారాష్ట్రలో 48.88శాతం, ఒడిశాలో 60.72శాతం, ఉత్తరప్రదేశ్‌లో 57.79శాతం, పశ్చిమబెంగాల్‌లో 73శాతం సాయంత్రం ఆరుగంటల సమయానికి నమోదయిందని ఈసీ ప్రకటించింది. నాలుగువిడతలుగాజరిగిన పోలింగ్‌లో సగటు 66.95శాతంగా పోలింగ్ ఉంది. ఉత్కతరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమబెంగాల్‌లో ఏడు, బీహార్‌లో ఐదు, ఒడిశాలో ఐదు, జార్ఖండ్‌లోమూడు, జమ్ముకాశ్మీర్ లడక్‌లలో చెరొక స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఐదో విడత ఎన్నికల్లో హైప్రొఫైల్ స్థానాలున్నాయి. కేంద్ర మంత్రులు, ప్రముఖ నాయకులు ఈసారి పోటీలో ఉన్నారు. రాయ్‌బరేలినుంచి రాహుల్‌గాంధీ, అమేథినుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరాని, యూపిలోని లక్నో స్థానంనుంచి రాజ్‌నాథ్‌సింగ్;కైసర్‌గంజ్ జిల్లానుంచి కరణ్‌భూషన్‌సింగ్, బీహార్‌లోని సారన్‌నియోజకవర్గంనుంచి రోహిణిఆచార్య, హాజీపూర్‌నుంచి చిరాగ్ పాశ్వాన్, ముంబయినార్త్‌నుంచి పియూష్‌గోయల్, ముంబయి నార్త్‌సెంట్రల్‌నుంచి ఉజ్వల్ నికమ్, జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లానుంచి ఓమర్ అబ్దుల్లాలు పోటీలో ఉన్నారు. 49లోక్‌సభ స్థానాలతోపాటు ఒడిశాలోని 35అసెంబ్లీస్థానాలకు కూడా ఎన్నికలు జరిగాయి.మొత్తం 8.95కోట్లమంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో 4.26 కోట్లమంది మహిళలు, 4.69 కోట్లమంది పురుషులు ఉన్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు 7.81 లక్షలమంది, వందేళ్లకు పైబడిన వారు 24,792 మంది ఒడిశాలో ఉన్నారు. పోలింగ్‌కోసం 94,732 కేంద్రాలు ఏర్పాటు చేస్తే 9.47 లక్షలమంది పోలింగ్‌సిబ్బంది విధుల్లోఉన్నారు. ఐదోవిడత 49 స్థానాలను గత ఎన్నికల్లో బిజెపి 32స్థానాలు గెలిచింది. మిత్రపక్షాలు 7స్థానాలు గెలుచుకున్నాయి. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఒక్క రాయ్‌బరేలి స్థానంమాత్రమే గెలిచింది. తృణమూల్‌కాంగ్రెస్ ఏడుస్థానాలు గెలిచింది.మొత్తంగాచూస్తే గతఎన్నికల్లో ఎన్డీయే 39స్థానాలు గెలిస్తే, మిగిలిన రెండుస్థానాలు బిజెడి పార్టీ గెలిచింది. ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల సరళిని పోలిస్తే 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో 42 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన రెండుదశల్లో ఎన్నికలు ఈనెల 25, జూన్ ఒకటవ తేదీ జరుగుతాయి.

# అలిపిరి నడకదారిలో మళ్లీ జంట చిరుతలు

>> టోల్‌గేట్ సమీపంలోని విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అటవీశాఖ సిబ్బంది ఆ ప్రాంతంలో చిరుతల సంచారం, పాదముద్రలను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నారు. నడకమార్గంలో తిరుమలలో చివరిమెట్లు వద్ద చిరుతల సంచారంతో అక్కడ భక్తులు భయంతో వస్తున్నారు. సోమవారం సాయంత్రం నుండి మోకాళ్లపర్వతం మీదుగా తిరుమలకు వస్తున్న భక్తులను గుంపులుగుంపులుగా వచ్చేలా చూస్తున్నారు. మూడునెలల తరువాత నడకమార్గంలో చిరుతలు కనిపించడంతో అటవీశాఖ అప్రమత్తమైంది.దట్టమైన శేషాచలం కొండల్లోని సప్తగిరులకు కాలినడక మార్గాల్లో "గోవిందా..గోవింద" నామస్మరణలతో భక్తివిశ్వాసాలతో వచ్చే భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేస్తోంది. గతంలో గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిసరాల్లో సంచరించే చిరుతలు ఏకంగా తిరుమలలో చివరిమెట్ల ప్రాంతంలో సంచారం అందరిలోనూ భయంగొల్పిస్తోంది.గతంలో పట్టివదలిన చిరుతలే ఇప్పుడు సంచరిస్తున్నట్లు భావిస్తున్నారు. మొత్తంమీద చిరుతలను పట్టివేయడానికి చర్యలు తీసుకునేందుకు టిటిడి ఉపక్రమించింది.

# ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడుగా మహ్మద్ మొఖ్బర్

>> లేదు. సిగ్నల్స్ రాకపోవడంతో వెంటనే అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రాథమికంగా ఇరాన్ అధికారులు ఇదొక ప్రమాదం అని చెప్పారు. ఇరాన్ ఉప అధ్యక్షుడు కార్యనిర్వాహక వ్యవహారాల అధినేత మోహిసిన్ మన్సూరి మాట్లాడుతూ రెస్క్యూటీమ్‌లను వెంటనే పంపించామని చెప్పారు. ఇరాన్ అధ్యక్షుడి అకాల మరణంపై సుప్రీంనేత ఆయొతొల్లా ఖొమైనా మాట్లాడుతూ అందరూ శాంతియుతంగా ఉండాలని, దేశ పాలనకు ఎలాంటి అంతరాయం ఉండదని అన్నారు.

**ఇరాన్ విదేశాంగ మంత్రిగా అలీ బఘేరి:** ఇరాన్‌కు చెందిన ప్రముఖ అణు సంధానకర్త అలీ బఘేరిని ఆ దేశ విదేశాంగ మంత్రిగా నియమించారు. విదేశాంగ శాఖకు శాశ్వత మంత్రిని నియమించే వరకు ఆయన తాత్కాలిక మంత్రిగా వ్యవహరించనున్నారు. ఈమేరకు ఇరాన్ సర్కారు అధికారిక మీడియా ద్వారా ఒక ప్రకటన చేసింది.

# చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

>> ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి ముందు ఆదివారం రాత్రి కొత్వాలి ప్రాంతంలోని సింగన్‌పురం గ్రామసమీపంలో అదే ట్రక్కుతో మూడు పోలీసు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతిచెందగా, డ్రైవర్‌తో సహా నలుగురు పోలీసులు గాయపడ్డారు. ఘటనా ప్రాంతానికి పోలీసులు చేరుకుని ప్రమాద ఘటనా వివరాలు తెలుసుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అంబులెన్స్ సహాయంతో సమీపంలోని వైద్యశాలకు తరలించారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సీఎం సావో విచారం వ్యక్తం చేసి గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# రాష్ట్రానికి భారీ వర్షసూచన

>> కురుస్తాయని తెలిసింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది.బంగాళాఖాతంలో ఈనెల 22న అల్పపీడనం ఏర్పడనుందని భారతవాతావరణ విభాగం తెలిపింది. ఇది ఈశాన్య దిశగా పయనించి 24 నాటికి వాయుగుండంగా బలపడనుంది. ఇది ఏ దిశగా పయనిస్తుందన్న దానిపై రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో అండమాన్ సమీపంలో ఏర్పడే తుపాన్లలో అధిక శాతం ఉత్తర దిశగా పయనించి బంగ్లాదేశ్ సమీపంలో ఏర్పడే తుపాన్లలో అధిక శాతం ఉత్తర దిశగా పయనించి బంగ్లాదేశ్ సమీపంలో తీరం దాటుతాయి. మరోవైపు సముద్ర ఉపరితల ఉష్ణోగ్ర తలు ఎక్కువగా ఉండటంతో ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం లేకపోలేదని కొన్ని ప్రైవేటు సంస్థలు అంచనా వేస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ఆదివారం దేశంలోని నికోబార్ దీవులకు చేరుకున్నా యని, 31 నాటికి కేరళ తీరాన్ని తాకనున్నాయని ఐఎండీ అంచనా వేసింది. అనంతరం 5వ తేదీ నాటికి రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశముంది. ఈఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

# ఐదుగురు డిఎస్పీలు సహా 12మందికి పోస్టింగ్‌లు

>>డిఎస్‌బి-1 ఇన్‌స్పెక్టరుగా బి.సురేష్‌బాబు,డిఎస్‌బి-2 ఇన్‌స్పెక్టరుగా యు,శోభన్‌బాబు, కారంపూడి ఎస్ఐగా కె.అమీర్, నాగార్జునసాగర్ ఎస్ఐగా ఎం,పట్టాబి,ఎ.విశ్వనాధ్‌చౌదరిని ,అనంతపురం డిఐజీ పరిధిలోని తిరుపతి జిల్లా ఎస్‌బి ఇన్‌స్పెక్టర్‌గాను,అలిపిరి ఇన్‌స్పెక్టరుగా ఎం,రామారావును,తాడిపర్తి ఇన్‌స్పెక్టరుగా పి.నాగేంద్రప్రసాద్‌ను నియమించారు.ఇప్పటికే పల్నాడు,అనంతపురం,తిరుపతి జిల్లాల పరిధిలో ఈసీ చర్యలు తీసుకున్న ఎస్పీల స్థానే రాష్ట్ర ప్రభుత్వం కొత్త వారిని నియమించింది.

# పెట్రోల్ బంకుల నిర్వాహకులకు ఇసి కీలక ఆదేశాలు

>> లశాఖ స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున..సీసాలు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ పోయ డం వాటిని కొనుగోలు చేసిన వారు దుశ్చర్యలకు పాల్పడే అవకాశాలున్నాయని,వాటిని దృష్టిలో పెట్టుకోవాలని సూచింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేవరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని పేర్కొంది. దీనిపై ఇంధన డీలర్ల సమాన్య సానుకూలంగానే స్పందించింది.లారీ యాజమానుల సంఘం కుడా యూనియన్ బంకులకు బాటిల్స్ లో,క్యానుల్లో పెట్రోలు పోయవద్దని సూచించింది.బంకుల వద్ద విధిగా సీసీ కేమేరాలు ఉండాలని ఆదేశించిండి.వీటి పూటేజిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని పోలీసు శాఖను ఎన్నికల సంఘం కోరింది. ఈసీ, పౌర సరఫరాల శాఖ ఆదేశాలకు పెట్రోల్ బంకులన్నీ విధాలుగా అమలు చేయాలని కోరింది. పల్నాడు జిల్లాలో ఇటీవల పోలీసుల తనిఖీల్లో పెద్దమొత్తంలో పెట్రోల్ బాంబులు లభ్యమైన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ చర్యలను అమలు చేస్తోంది.

# అభయహస్తంకాదు, భస్మాసుర హస్తమై కాటేస్తోంది

## ఖమ్మంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో కెటిఆర్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అభయహస్తం అని చెప్పి ఇప్పుడు భస్మాసుర హస్తమై కాటేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మంలోని ఎస్బీఐటీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420హామీలిచ్చి, అన్నింటిని అమలుచేయకుండా మోసం చేస్తుందన్నారు. ఒకటే సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రేవంత్‌రెడ్డి చెప్పాడని, ఆర్నెళ్లు గడిచినా ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, పరీక్షలకు రుసుము లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్, టెట్ ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచాడని విమర్శించారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలిచ్చామని అబద్దాలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీని, ఐటి హబ్‌ల ద్వారా ఖమ్మం, వరంగల్, నల్గొండ లాంటి ద్వితియశ్రేణి నగరాలకు విస్తరించామన్నారు. వరంగల్‌కు టెక్ మహీంద్రా లాంటి కంపెనీలను తీసుకువస్తే, రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత టెక్ మహేంద్రా మూసేసుకుని పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కొత్త పరిశ్రమలను తెచ్చే తెలివి కాదు, ఉన్న పరిశ్రమలను నిలుపుకునే శక్తి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. నిరుద్యోగభృతి, నిరుద్యోగుల సమస్యల గురించి, ఈ ప్రాంతంలో రావాల్సిన పరిశ్రమల గురించి ప్రశ్నించే వ్యక్తి రాకేష్‌రెడ్డి అన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు, బూతు మాటలు మాట్లాడే వ్యక్తి కావాలా తేల్చుకోవాలన్నారు. గోల్డ్ మెడలిస్ట్, ఉన్నత విద్యావంతుడైన రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు శాసనమండలిలో ఉండాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట కోచ్‌ప్యాక్టరీ ఇలా అనేక విషయాల్లో మాట తప్పిన బీజేపికి బుద్ధి చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్ల ప్రతి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపామని, దేశంలోనే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, పేపర్ లీక్ అయిందని సోషల్ మీడియాలో అడ్డగోలు ప్రచారం చేశారన్నారు. పనిమాత్రమే గీటురాయి అయితే వేల కోట్లతో ఖమ్మంలో అభివృద్ధి చేశామని, ఇక్కడ పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలవాల్సిందన్నారు. అయినా దురదృష్టవశాత్తూ ఓడిపోయామని, ఎంపీగా నామ గెలుస్తారన్న విశ్వాసం ఉందన్నారు.2లక్షల ఉద్యోగాలు ఏమైందని గల్లా పట్టి అడగాలంటే రాకేష్‌రెడ్డికి అవకాశమియ్యాలన్నారు. అందరూ ఆలోచించాల్సింది వచ్చే ఎలక్షన్ గురించి కాదు, నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచించే నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. విద్యావంతుల నిర్లిప్తత, ఉదాసీనత సమాజానికి ప్రమాదకరమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి,ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర,నామనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-05-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి సా.5.40,
చిత్త తె.5.46
వర్జ్యం ఉ.11.49-1.34
దు.మ.ఉ.8.18-9.10, 2) రా.11.54-12.46
శుభసమయం ఉ.10.40-11.20,
సా.7.30-8.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. స్వల్ప ధనలాభం పొందుతారు.

**వృషభం :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. నూతన వస్త్ర లాభ సూచన.

**మిథునం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తీరతాయి. వస్తులాభం పొందుతారు.

**కర్కాటకం :** సోదరులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

**సింహం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని విధంగా ధనలాభం పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ధన,వస్తు లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:**మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్యం వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**కుంభం :** ఆరోగ్య కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం :** ఆర్థిక వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/05/24

| DAY - SINGAM SERIES Dr No:240 | DAY - KUIL SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.100000/- 693303 | 1st Prize Rs.100000/- 114915 |
| 2nd Prize Rs.7000/- 30867 | 2nd Prize Rs.7000/- 42477 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05389 09542 11025 33723 49773 | 03687 06695 12951 36147 37438 |
| 53328 66507 80293 97145 97514 | 47728 51013 83290 86349 90538 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0638 2525 4178 4655 4904 5090 7188 | 0110 1150 1780 2627 5848 7030 7330 |
| 7448 8070 9745 | 7615 8669 8940 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0021 2199 4239 5274 5328 6129 7488 | 1779 2444 3558 7423 8426 8626 8988 |
| 7824 7975 8302 | 9311 9563 9775 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1283 2497 4383 6071 7704 9176 | 0120 1168 2300 4344 5497 7495 9044 |
| 0101 1290 2562 4389 6081 7980 9288 | 0182 1255 2381 4498 5523 7497 9176 |
| 0105 1300 2601 4427 6536 8121 9352 | 0219 1284 2522 4700 5575 7720 9296 |
| 0112 1499 2777 4468 6642 8160 9404 | 0237 1308 2538 4747 5752 7789 9614 |
| 0114 1656 2823 4513 6656 8200 9433 | 0238 1397 2707 4914 5865 7876 9688 |
| 0554 1715 2918 4565 6794 8445 9463 | 0286 1441 2795 5015 5927 7893 9722 |
| 0595 1899 3112 4724 6815 8469 9634 | 0578 1471 2835 5059 5972 7899 9760 |
| 0601 2165 3316 4732 7122 8605 9842 | 0647 1710 2847 5090 6102 8020 9763 |
| 0623 2229 3697 4753 7151 8647 9896 | 0712 1757 2927 5098 6187 8162 9805 |
| 0663 2247 3902 5317 7343 8671 9986 | 0838 1858 3409 5126 6190 8174 9972 |
| 0906 2282 3941 5422 7458 8709 | 0843 1903 3627 5186 6365 8212 |
| 0958 2288 3999 5548 7460 8773 | 0847 1950 3650 5287 6469 8238 |
| 1098 2339 4238 5911 7512 8954 | 1047 2096 3667 5291 6544 8306 |
| 1176 2452 4334 5942 7625 9047 | 1120 2103 3765 5374 6550 8652 |
| 1187 2476 4337 6053 7673 9088 | 1148 2283 4314 5484 6577 8658 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/05/24

| DAY - ROSA SERIES Dr No:240 | DAY - DEAR SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.100000/- 839399 | 1st Prize Rs.100000/- 481887 |
| 2nd Prize Rs.7000/- 25926 | 2nd Prize Rs.7000/- 82560 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01425 03401 06076 06904 35264 | 09824 22137 23576 40294 51543 |
| 44538 77115 93140 94412 98648 | 58337 71992 90834 92102 97860 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1091 1862 2311 3523 6281 6369 6937 | 0497 1128 3094 3388 4387 6777 6897 |
| 8384 9126 9257 | 7373 7875 8924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0185 1643 2888 3540 3841 4089 5203 | 0858 3227 3428 3499 3993 5774 6152 |
| 7756 9277 9385 | 7132 7333 8960 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1463 3067 4373 5962 7163 8459 | 0026 1776 3091 4607 5957 7040 8846 |
| 0071 1586 3084 4407 5990 7282 8471 | 0072 2026 3231 4703 5980 7053 8934 |
| 0117 1695 3094 4515 6025 7300 8628 | 0088 2062 3309 4854 6067 7238 9019 |
| 0147 1930 3167 4608 6064 7343 9113 | 0092 2092 3383 5043 6170 7299 9032 |
| 0380 2231 3253 4649 6080 7485 9558 | 0319 2130 3493 5074 6174 7306 9223 |
| 0526 2244 3361 4652 6106 7516 9588 | 0432 2377 3508 5108 6272 7326 9392 |
| 0565 2245 3409 4684 6301 7673 9590 | 0485 2426 3674 5112 6299 7461 9427 |
| 0590 2272 3601 4704 6588 7706 9746 | 0509 2442 3769 5206 6318 7590 9555 |
| 0777 2302 3644 4813 6590 7880 9984 | 0758 2446 3837 5236 6366 7728 9693 |
| 0848 2389 3650 4955 6612 7903 9985 | 1009 2454 3911 5316 6371 7752 9869 |
| 0930 2422 3697 5256 6650 7926 | 1290 2581 3934 5632 6673 8017 |
| 1061 2685 3735 5323 6727 7991 | 1385 2620 4015 5714 6685 8316 |
| 1092 2807 3867 5525 7018 8044 | 1416 2647 4140 5722 6759 8505 |
| 1103 2864 3927 5755 7042 8205 | 1541 2880 4366 5741 6929 8611 |
| 1117 3032 4117 5779 7091 8331 | 1766 3083 4467 5788 6991 8633 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/05/24

| DAY - THANGAM SERIES Dr No:240 | DAY - VAIRAM SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.100000/- 474504 | 1st Prize Rs.50000/- 276658 |
| 2nd Prize Rs.7000/- 71122 | 2nd Prize Rs.7000/- 68049 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07549 10092 21806 31542 32038 | 02256 22842 34236 35414 44355 |
| 42806 44088 46579 82797 91003 | 49247 49463 49645 64816 86706 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0140 2748 2980 4339 4893 5655 6141 | 0241 1535 2428 3313 4565 5780 8066 |
| 6776 8424 8447 | 8777 8898 9548 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2747 3314 3927 4028 4738 7258 7629 | 1040 2664 2930 3149 3283 4280 4318 |
| 8267 9552 9816 | 4526 5844 9311 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 2081 3634 4459 6057 7710 8991 | 0015 1298 2679 4043 5806 7664 9105 |
| 0172 2139 3806 4577 6245 7777 9074 | 0102 1428 2706 4050 6280 7702 9137 |
| 0228 2153 3840 4578 6409 7823 9104 | 0114 1455 2802 4140 6371 7734 9212 |
| 0303 2413 3956 4653 6673 7961 9105 | 0202 1476 2809 4302 6478 7779 9438 |
| 0456 2474 3972 4786 6685 7972 9359 | 0372 1656 2899 4350 6514 7788 9440 |
| 0562 2539 4040 4938 6773 8225 9475 | 0421 1813 2928 4381 6621 7863 9710 |
| 0673 2885 4047 5053 6961 8255 9527 | 0479 1838 3072 4494 6642 8033 9712 |
| 0851 2957 4156 5118 6967 8265 9584 | 0504 1855 3121 4553 6660 8135 9807 |
| 1115 3041 4170 5258 7112 8272 9603 | 0607 1941 3276 4595 6778 8185 9965 |
| 1174 3058 4230 5558 7152 8276 9892 | 0687 1959 3360 4993 7175 8316 9992 |
| 1615 3079 4252 5778 7185 8280 | 0794 2040 3600 5094 7445 8334 |
| 1735 3205 4269 5844 7288 8329 | 0889 2061 3809 5226 7573 8628 |
| 1768 3361 4409 5872 7435 8837 | 0997 2139 3820 5384 7594 8635 |
| 1786 3554 4423 5878 7452 8867 | 1187 2321 3868 5385 7641 8869 |
| 1999 3571 4450 6021 7610 8942 | 1278 2469 3929 5639 7652 9005 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:240 | DAY - MANI SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.50000/- 763893 | 1st Prize Rs.50000/- 546641 |
| 2nd Prize Rs.7000/- 04121 | 2nd Prize Rs.7000/- 92581 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15039 26160 26178 32915 39440 | 02318 15395 17876 18404 54213 |
| 49336 67390 69981 79612 91180 | 64011 90123 90468 96344 97757 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0397 1922 2534 3593 4061 4430 4768 | 1796 2615 3032 3182 4492 7504 8433 |
| 5764 6096 9320 | 8669 9271 9469 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0549 1749 2647 3730 4208 4658 4938 | 0121 1526 1561 1867 2718 2731 2815 |
| 5402 8435 9033 | 5289 7797 7832 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1873 3484 5057 6375 8376 9472 | 0218 1417 2864 3744 5464 7378 9145 |
| 0253 1990 3608 5107 6977 8398 9477 | 0342 1509 3052 3747 5465 7578 9236 |
| 0292 1998 3823 5110 7008 8469 9607 | 0354 1921 3119 4027 5535 7601 9310 |
| 0346 2173 3856 5478 7018 8602 9616 | 0380 2050 3121 4266 5561 7653 9490 |
| 0404 2306 3867 5517 7132 8730 9685 | 0514 2168 3175 4288 5905 7766 9694 |
| 0409 2406 4049 5578 7334 8816 9742 | 0600 2218 3317 4330 5912 7840 9742 |
| 0511 2557 4059 5587 7550 8817 9767 | 0660 2336 3357 4539 5979 7959 9755 |
| 0554 2589 4189 5936 7626 8899 9843 | 0676 2349 3364 4573 6197 7962 9779 |
| 0603 2658 4229 5981 7662 8941 9893 | 0683 2394 3516 4583 6229 7985 9852 |
| 0620 2746 4398 6003 7825 8963 9957 | 0763 2516 3523 4623 6267 8029 9974 |
| 0717 3001 4496 6078 7888 9147 | 0782 2544 3531 4742 6949 8244 |
| 0930 3189 4766 6210 7968 9365 | 0944 2545 3651 4835 7051 8384 |
| 1218 3219 4866 6239 8122 9418 | 1179 2776 3666 4958 7127 8448 |
| 1533 3368 4929 6260 8267 9422 | 1187 2786 3716 5042 7174 8456 |
| 1722 3370 4974 6313 8305 9429 | 1389 2810 3741 5422 7214 8597 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/05/24

| DAY - KUMARAN SERIES Dr No:240 | DAY - VISHNU SERIES Dr No:240 |
|---|---|
| 1st Prize Rs.50000/- 937275 | 1st Prize Rs.50000/- 562159 |
| 2nd Prize Rs.7000/- 26591 | 2nd Prize Rs.7000/- 47853 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13113 14674 20205 59067 59465 | 09273 18791 20259 23924 27871 |
| 66398 72889 85033 94163 99542 | 41413 45502 56343 65344 66210 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1675 2779 2834 3373 4173 4851 4968 | 2074 4365 4753 5461 5944 6007 6674 |
| 6744 6910 7900 | 7544 7920 9061 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0729 0750 0765 1140 2125 4925 5666 | 1215 1386 2399 3964 4231 6206 7763 |
| 8011 8160 9650 | 7867 9265 9554 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 0985 2153 3264 4807 6741 9049 | 0047 1288 3448 4635 6047 7423 9275 |
| 0286 0995 2229 3331 4869 6742 9087 | 0166 1482 3556 4647 6143 7467 9342 |
| 0289 1044 2261 3478 4873 6827 9267 | 0238 1777 3644 4651 6232 7538 9345 |
| 0388 1224 2327 3497 5202 6906 9278 | 0487 1891 3749 4652 6243 7881 9351 |
| 0446 1347 2340 3505 5224 7168 9517 | 0519 2038 3757 4864 6294 7964 9453 |
| 0473 1387 2400 3740 5252 7368 9563 | 0522 2047 3763 4957 6305 8087 9536 |
| 0536 1394 2637 3827 5466 7623 9786 | 0565 2089 3828 4981 6339 8088 9647 |
| 0580 1488 2758 3889 5745 7725 9869 | 0567 2318 4060 5053 6416 8161 9733 |
| 0601 1608 2809 3941 5852 7899 9962 | 0573 2382 4124 5134 6505 8405 9782 |
| 0700 1639 2822 3947 6181 8061 9994 | 0666 2559 4218 5262 6621 8518 9968 |
| 0720 1692 2832 4378 6256 8275 | 0867 2723 4244 5381 6711 8579 |
| 0832 1749 3028 4449 6320 8284 | 0876 2979 4292 5528 6813 8663 |
| 0874 1812 3155 4463 6353 8588 | 0906 3079 4395 5758 6892 8920 |
| 0946 1954 3181 4480 6422 8672 | 1119 3199 4602 5842 7252 9166 |
| 0954 2149 3236 4636 6617 8844 | 1148 3388 4611 5965 7300 9244 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/05/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:240 | DAY - LION SERIES Dr No:99 |
|---|---|
| 1st Prize Rs.50000/- 657216 | 1st Prize Rs.50000/- 523583 |
| 2nd Prize Rs.7000/- 79739 | 2nd Prize Rs.7000/- 67130 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13255 13929 35246 35833 46801 | 12179 12681 23195 34919 45987 |
| 68233 68594 68881 81462 92396 | 56737 67781 78676 89522 91127 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0174 0203 0563 0898 1863 2471 3762 | 0000 0716 0815 0962 1618 2346 3372 |
| 6056 6775 9784 | 6772 8419 8690 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0536 0718 0994 1057 1100 2981 3013 | 0151 1074 2654 3485 3771 5942 6692 |
| 3541 3956 9388 | 8678 9153 9992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 1378 2603 5142 5839 7152 9441 | 0057 1181 2938 4856 6376 7493 8861 |
| 0243 1443 2682 5167 5893 7159 9478 | 0131 1212 3024 4865 6508 7501 9290 |
| 0260 1486 2727 5212 5898 7269 9483 | 0222 1286 3169 4909 6533 7657 9303 |
| 0400 1523 2855 5217 5915 7392 9590 | 0305 1296 3459 5245 6563 7664 9312 |
| 0496 1605 2880 5234 6016 7396 9671 | 0323 1490 3539 5413 6609 7717 9332 |
| 0665 1618 2973 5287 6024 7463 9727 | 0341 1752 3570 5571 6711 7799 9444 |
| 0835 1697 3307 5300 6174 7632 9738 | 0372 1884 3578 5614 6763 7847 9448 |
| 0868 1923 3312 5320 6270 7749 9823 | 0467 1979 3984 5653 6831 7925 9521 |
| 0973 2145 3742 5387 6651 7796 9933 | 0735 2309 4185 5715 6880 7937 9745 |
| 1031 2187 3798 5453 6815 7926 9988 | 0750 2357 4304 5969 7038 8011 9771 |
| 1067 2204 4346 5689 6820 7934 | 0768 2538 4475 5970 7139 8060 |
| 1101 2346 4560 5699 6953 8459 | 0969 2540 4628 6088 7378 8218 |
| 1147 2419 4764 5715 7051 8652 | 1059 2590 4705 6225 7424 8359 |
| 1264 2511 4972 5779 7092 8829 | 1101 2713 4731 6247 7451 8479 |
| 1294 2518 4997 5837 7111 8892 | 1163 2746 4768 6310 7481 8570 |

## సిఎం జగన్‌పై రాయి విసిరిన కేసు నిందితునికి బెయిల్‌పై విచారణ జూన్ 2కు వాయిదా

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వెళ్ళిన సీఎం జగన్‌పై రాయి విసిరిన ఘటనలో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న వేముల సతీష్ అలియాస్ బెయిల్ కోసం దాఖలు చేసుకున్న పిటిషన్‌ను నగరంలోని సెషన్స్ కోర్టు విచారణను జూన్2కు వాయిదా వేసింది.గత నెల 13న సీఎం జగన్ విజయవాడలో మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచారయాత్రలో భాగంగా ఆయనపై సతీష్ రాయి విసిరాడు.ఇది సీఎం జగన్ కంటిపై భాగంలో నుదిటికి తగిలి.పక్కనే ఉన్న మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కంటికి తగిలింది.ఈ ఘటనలో పోలీసులు వేముల సతీష్ అలియాస్ సత్తిని కీలక నిందితునిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న సతీష్ తన న్యాయవాది సలీం ద్వారా బెయిల్ పిటిషన్ దాఖలు, చేసుకోగా విజయవాడ కోర్టు విచారణ చేపట్టింది. నేటి విచారణలో సతీష్ అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని,జామిన్ ఇవ్వాలని అతని తరపు న్యాయవాది కోర్టును కోరారు. కోర్టు విచారణ వాయిదా వేసింది.

## భోగాపురం విమానాశ్రయ నిర్మాణం వేగవంతం చేయాలి

### ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి

**(విజయనగరం జిల్లా) మే 20 ప్రభాతవార్త :** విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం, రన్ వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ భవనాలు, ఇతర నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఎయిర్‌పోర్టు ప్లాన్లను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలను జిఎంఆర్ ప్రతినిధులు చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి వివరించారు.



ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్‌పి.మేరి ప్రశాంతి

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు

### కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు, సిసి కెమెరాలతో నిఘా

**ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఏలూరు జిల్లాల్లోని కుక్కునూరు,వేలేరుపాడు ప్రాంతాల్లో అనుమతిలేని ఇసుక రీచ్‌ల నుండి అక్రమంగా రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధేశించారు. సోమవారం ఆయన రుద్రంకోట, దాచారం, వంజరం, ఇబ్రహీంపేట ఇసుక రీచ్‌లను పరిశీలించారు.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,ఎస్‌పి.డి మేరిప్రశాంతి,ఐటిడిఎ ప్రాజెక్ట్ మేనేజర్ సూర్యతేజ, అడిషనల్ ఎస్‌పి ఎన్ సూర్య చంద్రరావు, ఆర్‌డిఓ కె. అద్దయ్యతో కలిసి ఇసుక రీచ్‌లలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడుతూ ఇసుక అక్రమ మైనింగ్ రవాణాలను ఎట్టి పరిస్థితిలోను ఉపేక్షించేది లేదన్నారు. రుద్రంకోట,ఇబ్రహీంపేట ఇసుక రీచ్‌ల వద్ద స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రతి ఇసుక రీచ్ వద్ద నిరంతరం పనిచేసేలా పటిష్టమైన నిఘా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమన్నారు.అవసరమైన చోట అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయమని పోలీస్,గనులశాఖ వారిని ఆదేశించారు.

ఎక్కడైన రవాణా జరుగుతుంటే స్థానికులు రెవెన్యూ అధికారులకు, పోలిస్‌లకు సమాచారం ఇవ్వవచ్చు నని అట్టి వారి వివరాలు గోప్యంగా ఉంచు తామన్నారు. గనులశాఖ డిడి బి.రవికుమార్, భూగర్భజలశాఖ డిడి విజయ్‌కుమార్, ఇ.సత్యనారాయణ, జిల్లా పంచాయితీ అధికారి తూటిక శ్రీనివాస విశ్వనాథ్ పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

## 23న పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ పౌర్ణమిగరుడసేవ 23వతేదీ గురువారం తిఉమలలో జరగ నుంది. ప్రతినెలా పౌర్ణమి ఘడియల్లో మలయప్పస్వామి విశేష ఆభరణాల అలంకృతుడై గరుడ వాహనంపై ఊరేగుతాడు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో భక్తులను కటాక్షిస్తాడు, 23వతేదీ సాయంత్రం 7గంటలకు జరుగుతుంది.



## విహార యాత్రలో మంత్రి ఉషాశ్రీ చరణ్ దంపతులు కేదార్‌నాథ్, బద్రినాథ్ ఆలయాల సందర్శన

**అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో** ఇన్నాళ్లు ఎన్నికల్లో బిజీబిజీగా గడిపిన రాష్ట్ర మంత్రి పె నుకొండ వైసీ పీ అభ్యర్థి ఉషాశ్రీ చరణ్ విహార యాత్రలో రిలాక్స్ అవుతున్నారు. భర్త చరణ్‌రె డ్డితో కలిసి మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రస్తుతం భార తదేశంలోని ఉత్తరాఖండ్‌లోని కేధర్‌నాథ్, బద్రీనాథ్, రిషికేష్‌లోని దేవాలయాలలోని శివలింగాన్ని దర్శించుకుని మొక్కలు తీర్చు కున్నారు. రాష్ట్ర నియో జకవర్గ ప్రజలం దరూ సుభిక్షంగా ఉండా లని ఆకాం క్షించారు.




**TENDER NOTICE**

Sealed quotations are invited for the disposal of accident SANY Excavator- Model: SY210C-9AC SPARC"-YOM-2014, Invoice Value is Rs. 66.25 Lacs, in "as is where in condition" lying at VV Engineering Works, #1-54/1 SBT Site-D Block Beside Walmart. Aga;, Vizag. The interested parties can come up with Sealed Quotations with an EMD of 5% of your offer by crossed cheque. **Last date of submission of quote is 23-05-2024. For Submitting of quotes please contact Mr. Naidu, 9989241144. For inspection of Excavator. Kindly contact Mr. P Suavanarnvana +918790141711**


## ప్రవాస భారతీయ వైద్యుడు లోకేశ్ అడ్డగింత.. శాటిలైట్ ఫోన్ స్వాధీనం

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ విమానాశ్రయంలో ఇటీవల ప్రవాస భారతీయుడు లోకేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో అతను తిరిగి విదేశాలకు వెళ్ళేందుకు పోలీసులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఎన్‌ఆర్‌ఐ లోకేష్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ ఉయ్యూరు లోకేశ్ గుంటూరు జిల్లా వెంకటాపురానికి వచ్చారు. ఆయన తిరిగి అమెరికా వెళ్తుండగా విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో పోలీసులు, అక్కడి భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు.+ ఆయన నుంచి శాటిలైట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఆయనను గన్నవకం పోలీసులకు అప్పగించారు.. అమెరికా పౌరసత్వం కలిగిన లోకేష్ శుక్రవారం రాత్రి బాగా పొద్దుపోయిన సమయంలో సీఎం జగన్ విదేశాలకు వెళ్ళేందుకు వస్తుండగా లోకేష్ అక్కడికి చేరుకున్నారు. ఆయన ఆ సమయంలో తన దగ్గర ఉన్న శాటిలైట్ ఫోన్‌లో సీఎం జగన్‌పై వివాదస్పద వ్యాఖ్యలు చేస్తూ పోలీసుల కంటపడ్డారు.దాంతో ఆయన వారి వాగ్వాదానికి దిగారు.వారు ఆయనను అనుమానిస్తూ గన్నవరం స్టేషన్‌కు తరలి స్తుండగా తనకు గుండెలో నొప్పిగా ఉందని అంబులెన్స్ పిలిపించాలని కోరారు. తాను అమెరికాకు తిరిగి వెళ్లేందుకు గన్నవరం విమానాశ్రయం వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో చెక్‌ఇన్‌లో ఆయన వద్ద శాటిలైట్ ఫోన్ ఉన్నట్లు ఎస్పీఎఫ్ సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆయన నుంచి శాటిలైట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దానిని తాను వర్జీనియాలో కొనుగోలు చేశానని, వస్తూ వెంట తీసుకొచ్చానని అధికారులకు లోకేశ్ వివరణ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరిస్తానని చెప్పడంతో నిన్న మధ్యాహ్నం తర్వాత ఆయనను విడిచిపెట్టారు. డాక్టర్ లోకేశ్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఉన్న శాటిలైట్ ఫోన్‌ను గుర్తించామని,ఆ ఫోన్‌తో ఆయన దేశీయ విమానాశ్రయాల మీదుగా రాకపోకలు సాగించినట్టు గుర్తించామని పోలీసులు తెలిపారు. విమానాశ్రయంలో తనపై అమానుషంగా ప్రవర్తించారంటూ

డాక్టర్ లోకేశ్ చేసిన ఫిర్యాదుపై అమెరికా రాయబార కార్యలయం స్పందించింది. గన్నవరం పోలీసుల నుంచి వివరాలు సేకరించింది.లోకేష్ నుంచి అమెరికా రాయబార కార్యాలయం వివరణ కోరింది.

## నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలు తెరిచేందుకు అనుమతించిన కేంద్రప్రభుత్వం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 20, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న కొబ్బరి రైతులను ఆదుకునేందుకు నాఫెడ్ కేంద్రాల ద్వారా కొబ్బరిని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఆయిల్ ఫెడ్ ఎండీ చావల బాబూ రావు, ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావులు వెల్లడించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం 6 నెలల పాటు కొనసాగిస్తారని, రెండు విడతలుగా మూడు నెలలు చొప్పున 6 మాసాల్లో 8వేల క్వింటాళ్ల మిల్లింగ్ కొబ్బరి కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేసు న్నామన్నారు. క్వింటాళ్ల మిల్లింగ్ కొబ్బరికి, రూ,11,160 అలాగే బాల్ కోప్రా రూ.12,020 మద్దతు ధర నిర్ణయించారు. కోనసీమ జిల్లాలో 1.26 లక్షల ఎకరాల్లో కొబ్బరి పంట విస్తరించి ఉంది. బహిరంగ మార్కెట్లో కొబ్బరి ధరలు పతనమైనప్పుడు నాఫెడ్ ద్వారా ఏర్పాటు చేసి కొబ్బరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ప్రాంత రైతుల కొబ్బరి కొనుగోలు చేసు న్న విషయం తెలిసిందే. పెంచిన మద్దతు ధరతో ఈ ఏడాది 2024లో నాఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయనున్నారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను 2023 డిసెంబర్ 27నే నిర్ణయించింది. అయితే దీనిపై కేంద్రప్రభుత్వం సోమవారం జీవో విడుదల చేసింది. కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే ముందు కేంద్ర నోడల్ ఏజన్సీ అన్ని రకాల వసతులను పరిశీంచి తగిన నివేదికను రూపొందించాలని సూచించారు.


**OFFICE OF THE RECOVERY OFFICER - II, DEBTS RECOVERY TRIBUNAL (DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020**

**DEMAND NOTICE**

**(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.)**

**RC/43/2023** **04-03-2024**

**IDBI Bank Limited, Basheerbagh Branch, Hyderabad.**
**Versus**
**Sri. Kadali Venkata Ramana & others**

To,
**(CD-1) Sri. Kadali Venkata Ramana,** S/o Sri. Suryanarayana, D No. 2-24-6, Sri Nagar, Kakinada, East Godavari District.
**(CD-2) Sri. Padala Srinivasa Reddy,** S/o Sri. P Abbulu Reddy, D No. 70-7-71, Thota Subbba Rao Nagar, Kakinada, East Godavari District-533003.
**(CD-3) M/s Oak Tree Holiday Homes and Projects Pvt Ltd,** Rep. by its Prop. Sri. Kadali Venkata Ramana, S/o Sri. K. Suryanarayana, Flat No. 401, Plot No. 76 & 77, Sri Sai Nagar, Road No. 5, Near JNTU, Kukatpally, Hyderabad-500072.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/291/2017** an amount of **Rs. 4,02,46,510/- (Rupees four crore two lakhs forty six thousand five hundred and ten only)** along with pendentallite and future interest @ 13.40% p.a compounded with yearly rests from **28.03.2017** till realization/ date of payment and the costs become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above som within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **23-07-2024** at 10:30 am, for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money. 16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 04 March 2024)

**(Avasarala Anil)**
**Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**


## గ్యాస్ పైప్‌లైన్‌కు గ్రామస్తులు సహకరించాలి



**ప్రభాతవార్త,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** పశ్చిమ గోదావరి జిల్లా,నరసాపురం మండలం,సీతారామపురం సౌత్,రుస్తుంబాద యర్రంశెట్టివారిపాలెం గ్రామాల్లో పైప్‌లైన్ వేయటానికి గ్రామస్తులు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీన్ ఆదిత్య ఓఎన్‌జిసి అధికారులతో కలిసి గ్రామస్తులతో మాట్లాడారు.పైప్‌లైన్ వెళ్ళే ఏరియాను గుర్తించడం జరిగిందని ఆయా గ్రామాల ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా న్యాయం జరుగుతుందని,జాతీయ ప్రయోజనాలు దృష్ట్యా ఆటంక పర్చవద్దని సూచించారు. 3.20 కిలో మీటర్ల మేర మూడున్నర మీటర్ల వెడల్పున పైప్‌లైన్ వేయడం జరుగుతుందని మూడు గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.15లక్షలు చొప్పున రూ.45 లక్షలు గ్రామాల అభివృద్ధికి నిధులను పైప్‌లైన్‌లు వెళ్ళే మార్గంలో భూముల క్రయవిక్ర యాలకు ఏవిధమైన ఇబ్బంది లేకుం డా చూడడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామస్తుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.సర్పంచులు డి.వెంకట్, బి.రవీంద్ర, ఎ.చంద్ర శేఖర్,జిల్లా సర్వేఅధికారి కె.జాషువ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ యంగ్ యూనివర్సిటీ ర్యాంక్



**ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, మే 20,ప్రభాతవార్త :** బోధన,పరిశోధన రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతూ ఏఎన్‌యు మరోసారి మెరిసింది. అంతర్జాతీయ స్థాయిలో తన సత్తాను చాటింది.ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్,యూకె ఆధ్వర్యంలో ప్రకటించిన యంగ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024లో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అంతర్జాతీయంగా బ్యాండ్ 401- 500ర్యాంక్‌ని మరియు రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంక్ ని సొంతం చేసుకుంది.పనితీరు సూచి కలు బోధన (అభ్యాస వాతావరణం),పరిశోధన వాతా వరణం (పరిమాణం, ఆదాయం,కీర్తి), పరిశోధన నాణ్యత (సైటేషన్ ప్రభావం,పరిశోధన బలం,పరిశోధన శ్రేష్ఠత - పరిశోధన ప్రభావం), అంతర్జాతీయ దృక్పథం (సిబ్బంది,విద్యార్థులు - పరిశోధన), పరిశ్రమలు (ఇన్‌కమ్ అండ్ పేటెంట్స్)లను పరిశీలించి ర్యాంకులను విడుదల చేసింది.ఈ సందర్భంగా,విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్,ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ హర్షం వ్యక్తంచేసి ర్యాంకింగ్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని అభినందించారు. రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ సంతోషం వ్యక్తంచేశారు.


**OFFICE OF THE RECOVERY OFFICER - II, DEBTS RECOVERY TRIBUNAL (DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020**

**FORM-17**
**(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)**
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
**R.P. No. 742 of 2019 in OA No. 151 of 2017**
**IDBI Bank Ltd., Basheerbagh Branch, Hyderabad, Telangana**
**Versus**
**Sri Byrraju Venkata Srinivasa Rao, S/o Krishnam Raju,**

To
**(CD-1) Sri Byrraju Venkata Srinivasa Raju & others** D.No. 1-48, Pendyala Village, Nidadavole Mandal, East Godavari District.
**(CD-2) Sri Chekuri Venkatarama Subba Raju,** S/o Shivaji Rao, D.No. 3-79, Pendyala Village, Nidadavole Mandal, East Godavari District.
**(CD-3) Sri Dasari Siva Shankar, S/o Lakshmaiah,** D.No. 4-9-16, Koritepadu, Nayudu peta, Guntur Mandal, Guntur District.
**(CD-4) Sri Nadimpalli Naga Raju,** S/o Sri N Satyanarayana Raju, D.No. 1-85, Pendyala Village, Nidadavole Mandal, East Godavari District.
**(CD-5) Sri Uppuluri Veera Venkata Satyanarayana,** S/o Sri Annavaram, D.No. 3-40, Pendyala Village, Nidadavole Mandal, East Godavari District.
**(CD-6) Sri Addala Achutha Rama Raju,** S/o Sri Satyanarayana Raju, D.No. 1-52, Pendyala Village, Nidadavole Mandal, East Godavari District.
**(CD-7) Sri Kalidindi Rangaraju,** S/o Suryanarayana Raju, H.No. 5-8-4/100, Swamandhra and Garden, Malkajgiri Mandal, Yapral Village, Rangareddy District.

Whereas in execution of Recovery Certificate dated 07.01.2021 in O.A.No. 151/2017 for Rs. 1,03,18,427/- with future interest @ 13.15% p.a. with compound interest yearly rests from 01.02.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SPECIFICATION OF PROPERTIES**
**SCHEDULE-I**
**Properties mortgaged by Sri Kalidindi Ranga Raju(7th defendant)**

All that piece and parcel of land comprised in and forming part 5472 Sq.yards in Plot No. 31 to 40 and 42 to 58 in R.S.No.556/1,2,3a,3b,4,5,6,7,8,9 and R.S.No. 29, Belgam Harigana Veedi, Belgam Harijana Veedi, Belgam, Parwathipuram Muncipality and Parwathipuram Municipal plan approval no. IP No. 46/06/V dt. 9.6.2006 Parwathipuram sub-registry, Vijayanagaram dist. And bounded by

**Boundaries of Plot No. 31 to 40**

East : 40 ft width road — South : 40ft width road
West : Other land — West : Others land and some part 40 ft road

**Boundaries of Plot No. 42 to 58**

East : 40 ft width road — South : 40 ft width road
West Municipality Road — North : 40 ft width road

**SCHEDULE-II**

All that piece and parcel of land comprised in and forming part 5942 Sq. yards in Sai Gardens Layout Plot Nos.60 to 83, and 86 to 94 in R.S.No. 556/1,2,3a,3b,4,5,6,7,8,9 and R.S. 560/2a, 2b,3,3Bha,4a,4b,4c,5,6 and 561/1,2,3,8 and 563/3 situated at ward No. 17, Block No. 29, Belgam Harijana Veedi, Belgam, Parwathipuram Muncipality and Parwathipuram Municipal plan approval no. IP No. 46/06/V dt.9.6.2006 parwathipuram Sub-Registry, Vijayanagaram dist. And bounded by

**Boundaries of Plot Nos. 60 to 83**

East : 40 ft width road — South : 40 ft width road
West : 40 ft width road — North: 40 ft width road

**(B.N.S.V.S.K.BANGARRAJU)**
**Recovery Officer-II**
**Debts Recovery Tribunal, Visakhapatnam**



**OFFICE OF THE RECOVERY OFFICER - II, DEBTS RECOVERY TRIBUNAL (DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020**

**DEMAND NOTICE**

**(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.)**

**R.P. No. 42 of 2023 in OA No. 294 of 2017**
**IDBI Bank Limited, Basheerbagh Branch, Hyderabad**
**Versus**
**Smt. Kadali Padmini & Others**

To
**(CDR 1) Smt. Kadali Padmini,** W/o. Sri K. Venkata Ramans, D.No. 2-24-6, Sri Nagar, Kakinada, East Godavari District.
**(CDR 2) Sri Pilli Suryanarayana,** S/o. Sri P. Siva Kesava Rao, D.No.70-2-81/1, Pilli Vari Street, Ramanayya Peta, Kakinada, East Godavari District.
**(CDR 3) Smt. Kaki Sujatha,** W/o. Sri K. Satyanrayana, D.No. 10-3-537/14, Vijaya Nagar Colony, Hyderabad, Rangareddy District.
**(CDR 4) Sri K. Ratna Rajesh,** S/o. Sri Venkata Rama Gopal, D.No. 2-49-10, Endorments Colony, Kakinada, East Godavari District.
**(CDR. 5) Sri Kadali Venkata Ramana,** S/o. Sri K. Suryanaryana, D.No. 2-24-6, Sri Nagar, Kakinada, East Godavari District.
**(CDR 6) Sri J. Srinivas,** S/o. Sri J. Suryanarayana, D.NO. MIG-1-128, A.P.HB Colony, Bhimavaram West Godavari District.
**(CDR 7) Sunt. J. Bharati Lakshmi,** W/o. Sri J. Srinivas, D.No. MIG-1-128, A.P.HB Colony, Bhimavaram, West Godavari District.
**(CDR 8) Smt. M. Peddintiu,** W/o. Sri M. Satyanarayana, D.No. MIG-10-1-51/1C, Ward No. 17, Bhimavaram, West Godavari District.
**(CDR. 9) Smt. V. Sarsawathi,** W/o. V.V.S.K.D.N. Soma Raju, D.No. 27-17-85/2, Sita Towers, A.S.R. Nagar, Bhimavaram, West Godavari District.
**(CDR 10) Sri Koripalli Raja Shekar,** S/o. Sri V.V.S.N. Murthy, D.No. 2-83/1, Kunduru, Pannarru Mandal, East Godavari District.


This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/294/2017 an amount of Rs.3,76,38,381/- (Rupees Three Crore Seventy Six Lakhs Thirty Right Thousand Three Hundred Eighty One Only) along with pendentellite and future interest @13.40% p.a. compounded yearly rests w.e.f. 28/03/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **10/06/2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **29/02/2024**

**(B.N.S.V.S.K. BANGAR RAJU)**
**Recovery Officer**


## కన్నుల పండుగగా శ్రీ సత్యదేవుని కల్యాణం

### 8 కౌంటర్‌ల ద్వారా తలంబ్రాలు పంపిణీ - పట్టు వస్త్రాలు సమర్పించిన కమిషనర్ సత్యనారాయణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 20, ప్రభాతవార్త :** భువనమోహన రూపుడైన సత్యదేవుని దివ్య కళ్యాణం రత్నగిరిపై భక్తజన నేత్రానందం అంగరంగ వైభవంగా నయనా నందకరం ఆనందకరంగా జరిగింది. వరాలిచ్చే దేవుడు వరుడై అనంతలక్ష్మి అమ్మవారిని పరిణయ మాడిన వేళ ప్రకృతి పరవశించింది. రత్నగిరి పులకించింది. మంగళ వాయిద్యాలు వేద మంత్రాలు సుగంధభరిత పుష్ప పరిణామాలతో రత్నగిరి దివ్యక్షేత్రం అనువనువున కళ్యాణ శోభతో శోభిల్లింది. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం అంకురార్పణతో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, నాంది దేవత పఠణ నిర్వహించిన అర్చకులు ధ్వజారోహణం చేసి గరుడ విభాగం ఎగురవేసి కళ్యాణానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారికి సువర్ణ యజ్ఞోపవీతం అమ్మవారి మంగళ సూత్రాలు సాంప్రదాయబద్ధంగా మేళతాళాలు మంత్రోచ్చారణల నడుమ బ్రాహ్మణుని ఇంటి నుంచి తీసుకొచ్చారు. రాత్రి 7గంటలకు బాజాభజంత్రీలు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి వారు వెండి గరుడ వాహనంపై అమ్మవారు గజ వాహనంపై సీతారాములు వెండి పల్లకి యందు గ్రామోత్సవం నిర్వహించి కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు. సర్వ శిల్ప కళా శోభితమై వివిధ పరిమలాల పుష్పాలతో దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన శాశ్వత



కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్లను కూర్చోబెట్టారు. మరో వేదికపై క్షేత్రపాలకులైన, పెండ్లి పెద్దలు సీతారాములను వేదికపై ఆశీనులు గావించి అర్చక స్వాములు కళ్యాణ తంతుకు శ్రీకారం చుట్టారు. ముందుగా గణపతి పూజ పుణ్యాహవచనం కన్యా వరుణలు జరిపి, అనంతలక్ష్మి అమ్మవారితో మంగళ గౌరీ పూజ జరిపించారు. స్వామి అమ్మవార్ల వంశ వృక్షాన్ని వివరించే ప్రవరను వేద పండితులు పఠించారు. దిజత్వాన్ని ప్రసాదించే సువర్ణ మంత్ర పూర్వకంగా స్వామికి అలంకరణ చేశారు. శ్రీ చరణుని పాదాలను పవిత్ర జలాలతో కడిగి పాద ప్రక్షాళన కార్యక్రమం జరిపారు. మధుపర్క ప్రశన జరిపి మధుపర్యాలు స్వామికి ధరింపజేశారు. చతుర్వేద పండితులు దేశ కాలమాన పరిస్థితులు వివరించి మహా సంకల్పని చూర్ణిక మంత్రాలు పఠించారు. సుముహూర్త వేళ భక్త రక్షణలో ఒకరికి ఒకరు బాసటగా ఉండాలంటూ జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని స్వామి అమ్మవార్ల ఒకరి శిరస్సుపై మరొకరు ఉంచారు. అమ్మవారి దివ్య తేజస్సు ప్రసాదించే యాగచ్చి ద్రాభిషేకాన్ని నిర్వహించిన అనంతరం భక్తజన గోవింద నామ స్మరణ మధ్య మాంగల్యం తంతునానేనా లోక రక్షణ హేతునా అంటూ స్వామి అమ్మవారి మెడలో మంగళ సూత్రాన్ని దర్శించుకునేలా చూపించారు.

వార్త


మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.

-ఎ.బెర్గ్

# సేద్యానికి ముప్పుతెస్తున్న నకిలీలు

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లింది. ఆందోళనబాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను మోసం చేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో తమకు జరిగినా, జరుగుతున్న నష్టాలను బయటి ప్రపంచానికి తెలియచేసేందుకు రోడ్లపైకి రావడం ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. తెలంగాణలో ఇటీవల రబీ పంటకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం,అకాల వర్షాలు తోడుకావడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. లక్షలాది రూపాయల విలువైన ధాన్యం నీటిపాలైపోయింది. మరికొన్ని ప్రాంతాల్లో తడిసి ముద్దగా మారిపోయాయి. తడిసిన ధాన్యాన్ని కొనేందుకు దళారులు అంతగా ముందుకు రాకపోవడం, వచ్చినా సరైన ధర ఇవ్వకపోవడంతో రైతులు రోడ్లెక్కుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి తెచ్చిన పంటలను మార్కెట్ యార్డులో నిల్వచేసిన తర్వాత నీటిపాలు కావడంతో రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. రైతుల సంక్షేమం కోసమే ఉన్న మార్కెట్ కమిటీలు కనీసం టార్పాలియన్ లాంటివి ఇచ్చి రైతుల ధాన్యాలను వర్షం నుండి కాపాడలేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒకటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఎన్నోసార్లు పాలకపెద్దలు హామీలు గుప్పిస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో మోసం జరుగుతున్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజన్ ఆరంభం కాబోతున్నది. దేశవ్యాప్తంగా వర్షాలకు ఆధారమైన నైరుతీ రుతుపవనాలు ఈసారి ఆశావాహమైన రీతిలో ముందుకు కదులుతున్నాయి. ఈసీజన్‌లో వర్షాలు సాధారణం కంటే ఎక్కువగానే కురుస్తాయని భారత వాతావరణశాఖ ఆదివారం వెల్లడించింది. ఇప్పటికే దక్షిణ బంగాళాఖాతం మీదుకు అండమాన్ నికోబార్ దీవులకు చేరుకున్నాయని ఆ శాఖ వెల్లడించింది. నైరుతీ రుతుపవనాలు ఆదివారం మాల్దీవులు, కొమెరన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులకు, దక్షిణ అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ నెల చివరి నాటికి రుతుపవనాలు కేరళకు చేరుకొని ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని అంచనా వేస్తున్నది. ఇలా ముందుగా నైరుతీరుతుపవనాలు కేరళకు రావడం ఇది మొదటిసారి కాదు. గత ఒకటిన్నర దశాబ్దపు చరిత్రపరిశీలిస్తే 1918లో చాలా ముందుగా మే11న రుతుపవనాలు కేరళను తాకాయి. అత్యంత ఆలస్యంగా 1972జూన్ 18న ప్రవేశించాయి. మనదేశంలో సాగయ్యే పంటల్లో యాభైరెండు శాతానికిపైగానైరుతీ రుతుపవనాల మీదనే ఆధారపడి పండుతాయి. ఈసారి వాతావరణ శాఖ శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం ఎంతో ముందుగానే సాగుకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది.పంటకు విత్తనాలే మూలం. ఆ విత్తనాలు సకాలంలో నాణ్యమైనవి అందించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. యేటా ఎందరో రైతులు నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని కూడా పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాదియేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని భారీ ఎత్తున నిల్వలు చేసుకుంటున్నట్లు కూడా సమాచారం అందుతుంది. ప్రతి యేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్నదాడుల్లో వేలాది కోట్ల రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. నిందితులపై కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈనకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయాధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తనచట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆచట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని దాన్ని స్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా కొలిక్కిరావడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసే దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి.

సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు ఎటువైపు?

**ఎన్నికలు ముగిసినా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజుకున్న రావణకాష్టం కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగం. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ప్రజాస్వామ్య స్ఫూర్తికి కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో హుందాతనం ప్రదర్శించాలి. రాజకీయాల్లో ప్రభువులు, భృత్యులు అంటూ ఎవరూ ఉండరు. ప్రజల అభిప్రాయాలే ఓటింగ్ రూపంలో నిర్దిష్టమైన కాలానికి తమను పాలించే వారిని నిర్దేశిస్తాయి. కాబట్టి శాశ్వత పాలకులంటూ ఎవరు ఉండరు. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గమనించాలి. రాజకీయాల్లో స్థిత ప్రజ్ఞత కనబరచాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అత్యధిక శాతం ఓటింగ్ జరగడాన్ని రాజకీయ పార్టీల దృక్కోణం నుంచిఆయా పార్టీల ఆలోచనా సరళిని బట్టి కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రతీఒక్కరూ ఓటరు చైతన్యాన్ని ప్రశంసించక తప్పదు. ఓటు వేయడం బద్ధకంగా మారుతున్న పరిస్థితుల్లో రాజకీయ పార్టీల పట్ల సదాభిప్రాయం లేకపోవడం వలన ఓటింగ్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఓటున్న ప్రజలంతా ఉత్సాహంతో ఈ ఎన్నికల్లో పాల్గొని తమకున్న ప్రజాస్వామ్యస్ఫూర్తిని ప్రతిధ్వనింపచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లోను ఇటీవల జరిగిన ఎన్నికల కంటే మునుపెన్నడూ అధికశాతం ఓటింగ్ నమోదు కాలేదు. ఇటీవల జరిగిన ఎపి ఎన్నికల్లో 81.89 శాతం ఓటింగ్ నమోదు కావడం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల చరిత్రలో ఒక అరుదైన రికార్డును సృష్టించింది. ఇది 2019లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఓటింగ్‌తో పోల్చిచూస్తే 2.09 శాతం అధికంగా ఉన్నట్టు ఎన్నికల అధికారులు వెల్లడించిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4.41 కోట్ల మంది ఓటర్లుండగా మూడు కోట్ల 33లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం విశేషం. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో జరుగుతున్న ఎన్నికల్లో నాలుగవ దశలో జరిగిన ఎన్నికలు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నాలుగు దశల ఎన్నికలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక శాతంఓటు నమోదైన రాష్ట్రంగా చరిత్ర సృష్టించింది. ఒంగోలు లోక్‌సభ స్థానంలో అత్యధిక శాతం మంది ఓటింగ్‌లో పాల్గొనగా, విశాఖపట్నం లోక్‌సభ స్థానం ఓటింగ్ శాతంలో చివర స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప శాతం ఓటింగ్ నమోదయిన విశాఖ లోక్‌సభలో స్థానంలో కూడా సుమారు 71శాతం పోలింగ్ నమోదుకావడం అత్యల్ప శాతం ఓటింగ్ జరిగిన స్థానాల జాబితాలో రికార్డుస్థాయిలో ఓటింగ్ శాతం జరిగిన స్థానంగా సంచలనంగా సృష్టించింది. దర్శి అసెంబ్లీ స్థానంలో అత్యధిక శాతం ఓటింగ్ జరగగా, తిరుపతిలో అత్యల్ప శాతం ఓటింగ్ జరిగింది. గత ఎన్నికల్లో జనసేన సుమారు ఆరుశాతం, కాంగ్రెస్ 1.17 శాతం, బిజెపి 0.84 శాతం, వైసిపి 49.95 శాతం, టిడిపి 39.17 శాతం ఓట్లు సాధించాయి. 2019ఎన్నికల్లో తెలుగుదేశం, వైసిపి మేనిఫెస్టోలతో పాటు, ఎన్నికల సమయంలో చోటుచేసుకున్నఅనేక పరిణామాల నేపథ్యంలో వైసిపి సుమారు పది శాతంపైగా వ్యత్యాసంతో టిడిపి నుండి అధికారం హస్తగతం చేసుకున్నది. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. వైఎస్ షర్మిల సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన జవసత్వాలు పుంజుకుంటున్నప్పటికీ ఈ ఎన్నికల్లో కడప, లోక్‌సభ, కడప లోక్‌సభ పరిధిలోని కొన్ని అసెంబ్లీస్థానాల్లో మినహా మిగిలిన చోట్ల ఆశించినంత ప్రభావం చూపించకపోవచ్చు. కాని సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో పుంజుకునే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారు.? అనే విషయంలో భారీ స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి. ఎన్నికల్లో వివిధ పార్టీలుఓట్ల కోసం పంపిణీ చేసిన డబ్బుకంటే బెట్టింగుల్లో కాసే డబ్బు అధికంగా ఉందనే వాదన సత్యదూరం కాదు. పెరిగిన ఓటు శాతం బట్టి, ప్రభుత్వ వ్యతిరేకతను బట్టి ఎన్డీయే అలవెన్స్‌ను బట్టితామే అధికారంలోకి వస్తామని తెలుగుదేశం ధంకా బజాయించి చెబుతుంటే, కొన్ని సర్వేలు కూడా ఆ పార్టీ



అభిప్రాయానికి ఊతమివ్వడం గమనార్హం. ఇక అధికార వైసిపి తాము అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని వాదిస్తున్నది. ఈ ఎన్నికల్లో పెరిగిన సుమారు రెండు శాతం ఓటింగ్, ఉద్యోగ వర్గాల ఒక శాతం పోస్టల్ బ్యాలెట్, గతంలోని జనసేన ఆరుశాతం ఓటింగ్, బిజెపికి చెందిన రమారమి ఒక శాతం ఓటింగ్ వైసిపికి దూరమైన కొన్ని సామాజికవర్గాల ఓటింగ్, ఉపాధి అవకాశాలను ఆశిస్తున్న నూతన యువత, ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుందనే ఆవేదనతో పలువురు విద్యావంతులు అధికార వైసిపికి దూరమైనట్టుగా తెలుగుదేశం పార్టీ భావిస్తున్నది. సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా తమకే లాభిస్తుందని, అందువలన తమకే అధికంగా విజయావకాశాలున్నాయని ఆ పార్టీ వాదన. అయితే ఎగ్జిట్‌పోల్ ఫలితాలపై జూన్ 1వ తేదీ వరకు ఇ.సి నిషేధం ఉన్న దృష్ట్యా ఈ పరిస్థితుల్లో మీడియా హౌస్‌లు జూన్ 1వ తేదీ వరకు తాము చెప్పబోయే పోల్ అంచనాలను గుంభనంగా ఉంచుతున్నాయి. ఎన్నికలు ముగిసినా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజుకున్న రావణకాష్టం కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగం. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ప్రజాస్వామ్య స్ఫూర్తికి కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో హుందాతనం ప్రదర్శించాలి. రాజకీయాల్లో ప్రభువులు, భృత్యులు అంటూ ఎవరూ ఉండరు. ప్రజల అభిప్రాయాలే ఓటింగ్ రూపంలో నిర్దిష్టమైన కాలానికి తమను పాలించే వారిని నిర్దేశిస్తాయి. కాబట్టి శాశ్వత పాలకులంటూ ఎవరు ఉండరు. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గమనించాలి. రాజకీయాల్లో స్థిత ప్రజ్ఞత కనబరచాలి. ఇక తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఈ నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికలతో పోల్చి చూస్తే సుమారు మూడు శాతం అధికంగా ఓటు నమోదైంది. 65.67 శాతం ఓటింగ్‌తో తెలంగాణ ఎన్నికల పోరు ముగిసింది. అయితే గత సంవత్సరం చివర్లో జరిగిన ఎన్నికలతో పోల్చి చూస్తే ఈ ఎన్నికల్లో ఓటు శాతం 8.7 శాతం తక్కువ.భువనగిరి లోక్‌సభలో అత్యధికంగా 76.78 శాతం ఓటు నమోదవగా, హైదరాబాద్‌లో అత్యల్పంగా 48.8 శాతం ఓటు నమోదుకావడం బాధాకరం. అయినప్పటికీ ఇక్కడ గతంలో కంటే మూడు శాతం అధికంగా ఓటర్లు పాల్గొనడం కొసమెరుపు.విద్యాధిక యువత ఓటుకు దూరంగా ఉండడం విచారకరం. లక్షల్లో ఖర్చు పెట్టుకుని విదేశాల నుండి గ్రామాలకు తరలివచ్చి, అనేక మంది పౌరులు ఓటు వేస్తున్న నేపథ్యంలో నగర ప్రాంతాల ప్రజలు బాధ్యతను మరచి, ఓటువేయకుండా హక్కుల గురించి ప్రశ్నించడంలో ఔచిత్యం లేదు. ధనికులు పోటీ చేస్తున్న నియోజకవర్గంగా పేరొందిన చేవెళ్లతోపాటు సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదకావడం ఓటర్ల నిరాసక్తతను, నిర్లిప్తతను సూచిస్తున్నది. తెలంగాణలో ఎవరు అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలువబోతున్నారనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమైనా గతంలోకంటే తాము బాగా పుంజుకోబోతున్నామని బిజెపి చెబుతుండగా 10 నుంచి 13 స్థానాలు గెలవబోతున్నామని కాంగ్రెస్, పూర్వవైభవం సాధించబోతున్నామని బిఆర్‌ఎస్ పార్టీలు చెబుతున్నాయి. పైకి అందరూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోపల మాత్రం పలు రకాల అనుమానాలతో సంశయాలతో సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఎన్నికలు పరిసమాప్తమై ఫలితాలకోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిని సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ తెలుగుదేశం పార్టీ, తాము అమలు చేసిన పథకాల ఆధారంగా వైసిపి పార్టీ ఎన్నికల సమయంలోపాల్గొన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్య వాగ్దానాలకు, సైద్ధాంతిక వాదానికి, తెలంగాణలో గత 10 సంవత్సరాలు సాగిన పాలనకు మధ్య జరిగిన త్రిముఖ హోరాహోరీ పోరులో గెలుపెవరిదో? తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు రేవంత్ సామర్థ్యానికి పరీక్షగా మారాయి.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు ఏమాత్రం విశ్వసిస్తారో వేచి చూడాలి. కొంత మంది విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం అతి తక్కువ కాలంలో హామీలన్నీ అమలుపరచడం సాధ్యం కాదని,మరికొంత సమయమిచ్చి చూడాలని ప్రజలుభావించి, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గుచూపినట్లు చెబుతున్నారు.ఏదిఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలతోపాటు తెలంగాణ లోక్‌సభఎన్నికలుకూడా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. •

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగదా?

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు రెండు సంవత్సరాల నుంచి కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇప్పట్లో తెరపడే సూచనలు కనపడటం లేదు. ఇక ఏ రాజీ మార్గాలు లేవు. చర్చలు లేవు. పౌరుషాలు, పట్టింపులతోనే యుద్ధం భీకరంగా కొనసాగుతోంది.ఎవరిని తక్కువ అంచనా వేయడానికి వీలులేకుండా ఉంది. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం అందుతుండటం, అది రెచ్చిపోవడం జరుగుతోంది.మునుపెన్నడూ లేనిదాడి రష్యాచేసింది. అందమైన హ్యారీపొట్టర్ భవనం రష్యా ధ్వంసం చేయడం, దాని తాలుకు అవశేషాలు మిగలడం పలువురిని బాధలకు గురి చేసింది. దానికితోడు రష్యా విషవాయువు ప్రయోగించడం చూస్తే ఉక్రెయిన్‌ను నామరూపాలు లేకుండా చేయాలనే తలంపుతో ఉన్నట్లు ఉంది. అందుఫలితమే 'క్లారో పిక్రిన్' విషవాయువు ప్రయోగించింది. అది అత్యంత ప్రమాదకరమైన వాయువు. కేవలం దాని తాలూకు పొగపీల్చినా అనారోగ్యబారిన పడతారు.రకరకాల రుగ్మతలు వ్యక్తులను పీడిస్తాయి. ఇటువంటివి వాడకూడదని ఒక ఒప్పందం ఉంది. ఈ వాయువును మొదటి ప్రపంచ యుద్ధంలో మొదటిసారిగా జర్మనీ వినియోగించింది. అప్పుడే దీని ప్రభావం వలన తీవ్ర నష్టం వాటిల్లింది. క్లారో పిక్రిన్ వాడటం అనేది పౌరులను నష్టపరచడానికే. వీటి ఉద్దేశం తెలిసే 193 దేశాలు దీన్ని ధ్వంసం చేశాయి. కొన్ని భద్రపరచినట్లు తెలుస్తోంది. యుద్ధంలో వైరిదేశ సైనికులను విశేషంగా నష్టపరచడానికి గాయ పరచడానికి దీన్ని వాడతారు. అందు నిమిత్తం ఈ ఆధునిక యుగంలో వీటిని ఏ దేశంకూడా ఉపయోగించకుండా కెమికల్ వెపన్స్ కన్వెన్షన్'అనే ఒక అంగీకారానికి విశ్వదేశాలు వచ్చాయి.అయితే రష్యా దీన్ని ఉల్లంఘించింది. క్లోరో పిక్రిన్' వాడి ఎందరికో కడుపు కోత మిగిల్చింది. వీటితోపాటు విషపూరిత గ్రేనేడ్లు ఉక్రెయిన్‌పై విచక్షణారహితంగా వాడటం దేశాలను నివ్వెరపరచింది. ఈ వాయువును ముందుగా పసిగట్టింది అమెరికానే.ఇక ఉక్రెయిన్‌కు ఎటువంటి ఆయుధాలు ఇస్తుందో నని ఆందోళన ఉంది.ఉక్రెయిన్ మాత్రం ప్రతీకారంతోనేఉంది. పౌరుల ఆక్రందనలు, బాధలు పట్టనట్లు ఉంది. క్లోరో పిక్రిన్ కంటే అత్యంత విషపూరిత వాయువునే ఉక్రెయిన్, అమెరికాను కోరుతుందనే ఆలోచన ఉన్నట్లు ఉంది. అదే జరిగితే ఇక రెండు దేశాలు దాడులు, ప్రతిదాడులతో పేట్రేగిపోవచ్చు.మొత్తానికి నష్టపోయేది పౌరులేకదా. ఇప్పటికైనా ఉక్రెయిన్ కళ్లతెరవాలి. అగ్రదేశం అండ ఉందని మిడిసిపడకుండా రాజీమార్గాలు అన్వేషించాలి. జెలెన్‌స్కీ అందరిని ఆశ్చర్యపరుస్తూ ఒక సముచిత నిర్ణయం తీసుకోవాలి. ఇక ఎంతచేసినా ఫలితం నష్టమే కదా అని అది పునరాలోచించుకోవాలి.ఆ దేశంలో పౌరులందరూ జెలెన్‌స్కీపై ఆగ్రహంతో ఉన్నారు.మనం ఎక్కడఉన్నాం అనే భ్రాంతితో ఉన్నారు.అమెరికా, మరికొన్ని దేశాలు ఉక్రెయిన్‌కు సర్దిచెప్పాలి.విశ్వం ప్రగతిపథం లో పయనించాలి. ఇలా యుద్ధాలు, విషవాయువులతో ఆటలాడుకోవద్దు.కొద్దిరోజులు దాడులు,ప్రతి దాడులు ఆగిపోతే మేలు. రష్యామౌనంగా ఉంది కదా అని ఉక్రెయిన్,ఉక్రెయిన్ మౌనంగా ఉందని రష్యాదాడులు చేయరాదు. అప్పుడే యుద్ధం ఆగిపోతుంది.దేశాలలో కూడామార్పు వస్తుంది. లేకపోతే రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ఎప్పటికీ ఆగదు. ఏదైనా అద్భుతం జరిగితేతప్ప ఇదిఆగిపోయేటట్లు కనుచూపు మేరలో కనపడటం లేదు. ఈఆధునిక యుగంలో ఇది దీర్ఘ కాలం కొనసాగినా కొనసాగవచ్చు. మానవ ప్రయత్నాలు విఫలం అయినవి. ఇక ఈ యుద్ధాన్ని ఆ దైవమే ఆపాలి. •

# ప్రజావాక్కు



### పెరుగుతున్న ధరలను అరికట్టలేమా?

ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడునిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. రాబోయే రోజుల్లో పలువస్తువుల ధరలు పెరగనున్నట్లుగా ఆర్థిక నిపుణుల సూచనలు సామాన్యుల్లో గుబులు రేపుతోంది.నిత్యావసర వస్తువులధరలు రోజు రోజుకూ పెరుగుతుండటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. ధరలు నియంత్రించడం కోసం జిల్లాలవారీగా ధరల పర్యవేక్షణ కమిటీ ఉన్నా అధికారులుపట్టించుకోవడంలేదు.బయటిమార్కెట్లో బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కూలీ,నాలి చేసుకుని ప్రతి కుటుంబం ధరలు మంటలకు తట్టుకోలేక సతమతమవుతున్నాయి. ఉప్పు నుంచి పప్పు దాకా నూనె నుంచి కూరగాయల దాకా ఏది పట్టుకున్నా ధరల షాక్ కొడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అప్పుల ఊబిలో దేశాలు

ఎందుకు ఇండోపసిఫిక్ ప్రాంతం రోజూవార్తల్లో నిలుస్తోంది. ఎందుకు ఏదో ఒక అలజడి రేగుతోంది. అంటే చైనా కవ్వింపు చర్యలు ఒకవైపు,అరుణాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ దేశపు మ్యాపులలో చూపుతూ వికృత ఆనందం పొందడం నుంచి నేపాల్‌కూడా అరుణాచల్‌ప్రదేశ్‌లోని లింపియాదురా, లిపులేక్ ప్రాంతాలను తమఆధీనంలోకి తీసుకోవడం అనే వికృత చర్యలకు దిగడం చైనా ఆధిపత్యానికి కారణం ఇరాన్ ఇజ్రాయెల్ మంటలు మణిపూర్‌ని తాకడంలో చైనా తాలూకు ఆధిపత్య ధోరణి చూడొచ్చు. ఇప్పుడు ప్రపంచ రాజకీయాలు అన్ని అమెరికావైపు చైనా వైపు అన్న ధోరణిలో సాగుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### ఇప్పటికైనా జరిగేనా?

వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు ఎన్నికల ముందు 114జి.ఓ తెచ్చిదాదాపు అన్నిశాఖల ఒప్పందఉద్యోగుల సర్టిఫికేట్స్ వగైరా ఒరిజినల్స్ వెరిఫై చేసిన వాటిలో మెడికల్ డిపార్టుమెంట్, మరికొన్ని శాఖలలో సుమారు మూడు వేల పైచిలుకు క్రమబద్ధీకరణ చేసి ఏకారణం చేతనో మిగతా శాఖలలో క్రమబద్ధీకరణను నిలిపివేశారు.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు చేర్చండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కుటుంబాల సర్వే నిర్వహించి కుటుంబ యజమాని, కుటుంబ యజమానురాలు, వారి పిల్లలు ఆడ,మగ వారి వయసుల వివరాలతో 2024వ సంవత్సరంలో నూతన రేషన్ కార్డులలో పిల్లల పేర్లు కూడా చేర్చాలి. గత కొన్ని సంవత్సరాల నుండి పిల్లల పేర్లు రేషన్ కార్డులలో చేర్చాలని ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. మీసేవ కేంద్రాలలో కూడా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో నమోదు కావడం లేదు. కనుక పెండింగ్‌లో ఉన్న పిల్లల పేర్లను రేషన్ కార్డులలో చేర్చాలి. ప్రతిరేషన్ డీలర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ వివరాలు సభ్యుల వివరాలు పిల్లల పేర్లుకొత్త రేషన్ కార్డులలో నమోదు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వారంలో ఒకరోజు ముడతల చొక్కా

మొక్కలునాటడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం మొదలైనవి పర్యావరణ పరిరక్షణ చర్యలు. అయితే ఇటీవల ముడతల చొక్కా ధరించడం కూడా పర్యావరణ పరిరక్షణే అనే ప్రచారం విరివిగా సాగుతోంది. ఐఐటి ముంబాయికి చెందిన ప్రొఫెసర్ చేతన్ సోలంకి ఇస్త్రీ చేయని బట్టలు ధరిస్తూ అవి పర్యావరణానికి ఏ విధంగా ప్రయోజనమో ప్రచారం చేస్తున్నారు. ఒక జత బట్టలు ఇస్త్రీ చేస్తే 200 గ్రాములవరకు కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుందని ఆయన వివరిస్తున్నారు. ఈ ఆలోచనను అమలు చేయడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సంస్థ ముందుకొచ్చింది. వారంలో ఒక రోజు ముడతల చొక్కా ధరించడాన్ని పాటించాలని తమ సిబ్బందికి సూచించింది.

-చల్లచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సంప్రదాయాలు మారాలి

భారతదేశంలోని అన్ని దేవాలయాలు,చర్చిలు,మసీదులలో టికెట్ దర్శనం పెట్టాలి. ఆ టిక్కెట్ రేటు మూడు విధాలుగా ఉండాలి. సామాన్యుడికి మధ్యతరగతి వారికి ఉన్నత తరగతి వారికి వేర్వేరు విధాలుగాఉండాలి.దర్శనంకూడా బాహ్యాలయం, అంతరాలయం, స్వామిసన్నిధి అను మూడువిధాలుగా ఉండాలి. అందరూ చదువుకున్నారు. ఒకజాతివాళ్లు, ఒక కులంవాళ్లు మాత్రమే అంతరాలయంలో దేవుడి సన్నిధిలో నిలబడి మంత్రాలు చదువుతూ అతనికి మాత్రమే అర్థమయ్యేలా చదవడం మంచిదికాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

# తెలుగు సంస్కృతిని పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

ఒక సమాజం సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి. సంస్కృతి అంటే సంస్కరించినది అని అర్థం. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతులు, సంప్రదాయాలు, వస్త్రధారణ,భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు, జీవన విధానం అన్నీ సంస్కృతిలోని భాగాలే. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు వేలాది యేళ్ల చరిత్రఉంది. ప్రాచీన విద్యా సభ్యతా సంస్కృతులకు ఆలవాలమైన భారతావనిలో తెలుగు సంస్కృతికి విడదీయరాని బంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు సంస్కృతిలో భాగమై నానాటికీ అనాదరణకు గురవుతున్న తెలుగు భాష పునర్వైభవానికి కృషి సల్పాల్సిన సమయం ఆసన్నమైంది. విదేశాల్లో తెలుగు వికాసానికి ఎనలేని కృషి జరుగుతుంటే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది. బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్‌కువెళ్లిన వ్యవసాయ కూలీలు 1985 సంవత్సరాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. 12.5లక్షలకుపైగా జనాభాలో లక్షమందికి పైగా తెలుగువాళ్లు ఉండగా, తమ వారసులకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారికతను సాధించిపెట్టేందుకు కృతనిశ్చయంతో, తెలుగు భాషా మాధ్యమంలో పాఠశాలలు నిర్వహింపచేసుకుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదివించడం గొప్పలలో కెల్లా గొప్ప. అక్కడ తెలుగు వారి కోసం చాలా సంస్థలున్నాయి. ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. మారిషస్ అధికారికటీవీ ఛానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు.డీడీ యాదగిరి చానెల్ మారిషస్‌లో వస్తుంది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలున్నాయి. మారిషస్ యూనివర్సిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులున్నాయి. అంతేకాకుండా మారిషస్ తెలుగుమహా సభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి. ఆస్ట్రేలియాలో తెలుగు భాషా వికాసం కోసం చాలాకాలంగా అనేక సాహిత్య, సాంస్కృతిక సంస్థలు కృషిచేస్తూ భావితరాలకు బాటలు వేస్తున్నాయి. 'తెలుగు మల్లి' సాహిత్య మాసపత్రిక, భువన విజయం వంటి సాంస్కృతిక సంస్థలు ఈ క్రమంలో తెలుగు ప్రజల అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి. తెలుగు భాషకు ఆస్ట్రేలియాలో అరుదైన గౌరవం లభించింది. అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. దీంతో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో ఇకపై పన్నెండో తరగతివరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలిగింది. ఇందుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్, సిడ్నీ, విక్టోరియా, న్యూసౌత్‌వేల్స్, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా మొదలైన రాష్ట్రాల్లోని తెలుగు వారి




పిల్లలకు ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు తెలుగు ఐచ్ఛికంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే అవకాశం కలుగనుంది. ఆస్ట్రేలియా 'తెలుగు సమాఖ్య, తెలుగు మల్లి, భువనవిజయం' వంటి సాంస్కృతిక సంస్థలు 16యేళ్ల కృషి చేసి విజయం సాధించాయి. అమెరికాలో మన తెలుగు భాషకు గౌరవం దక్కింది.డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలోతెలుగు ప్రజలకు సమాచారం అందించేందుకు అధికారిక భాషగా తెలుగు భాషను గుర్తించింది. యూఎస్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఇటీవలి అధ్యయనం తెలుగును యుఎస్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషగా చూపిస్తుంది. ఇది గత ఏడు సంవత్సరాలలో 86 శాతం పెరిగింది.2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 3న జరగగా ఆ ఎన్నికల్లో ఓటరు బ్యాలెట్ పేపర్‌లోని అధికారిక భాషల జాబితాలో తెలుగు భాష కూడా చేర్చారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి 123వ జయంతి సందర్భంగా మొట్టమొదటి ప్రపంచ సంగీతసాహిత్య సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. 2020 నవంబర్ 1 ఆదివారం రోజున 12 గంటల పాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించబడింది. అంతేకాదు మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్‌రికార్డ్స్,తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో గౌరవస్థానం దక్కింది.12గంటల ఈ నిర్విరామ సంగీత కార్యక్రమాన్ని వేలాది మంది వీక్షించి, ఆనందించడంసంగీత చరిత్రలో ఒక చెరిగిపోని సంఘటన. ప్రపంచ తెలుగు సాంస్కృతి మహోత్సవంలో దాదాపు 45 దేశాల నుంచి 64 తెలుగు సంఘాలు ఒకే తాటిపైకి వచ్చాయి. తెలుగు చరిత్రలో కనీవినీ ఎరుగని రికార్డు అది. జయహో భారతీయం, భారతదేశం జిజ్ఞాస భారతదేశం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా,ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఆఫ్రికా, ఫ్రాన్స్‌తెలుగు అసోసియేషన్, సౌత్‌ఆఫ్రియా తెలుగుకమ్యూనిటీ, జర్మనీ తెలుగు అసోసియేషన్, సింగపూర్ తెలుగు సమాజం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్, బహరేన్ తెలుగు కళాపరిషత్, తెలుగు వెలుగు జర్మనీ, డెన్మార్క్ తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఆస్ట్రేలియా, సింగపూర్ తెలుగు కమిటీ, చైనా తెలుగు అసోసియేషన్,తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెన్ బెర్రా, కామన్ అసోసియేషన్ ఆఫ్ చైనా, యునైటెడ్ తెలుగు అసోసియేషన్ ఫోరమ్- కువైట్ ఇలా చాలా అసోసియేషన్స్,అమెరికా తెలుగు మహిళ సంఘాలతోపాటుఆయా దేశాలలో వివిధ రాష్ట్రాలతెలుగు అసోసియేషన్స్ భాగస్వామ్యం అయ్యాయి.తెలుగు భాషను నికోలే కొంటి 'ఇటాలియన్ ఆఫ్ దిఈస్ట్' అని 1402లోనే ప్రశంసించారు. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాలపట్ల కనీసఅవగాహన లేకుండాపోతున్నది.దేశ భాషలందు తెలుగు లెస్ అన్న నానుడి దేశ భాషలందు 'తెలుగు లెస్' అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడుకుంటూ ప్రపంచమంతా విస్తరించారు.ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 15 కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా.2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9కోట్ల మంది ఉన్నారు. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

21-5pg5.qxd:21-5pg5.qxd 1/1/02 5:47 AM Page 1



# ఒడిశాలో తొలిసారి రానున్న బిజెపి సర్కారు



## ప్రధాని మోడీ జోస్యం


**కటక్, మే 20:** అవినీతిపై ఒడిశాలోని బిజూ జనతాదళ్ (బిజెడి) ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి తప్పుపట్టారు. రాష్ట్రానికి ప్రభుత్వం కేవలం ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా, మైనింగ్ మాఫియాలను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో తొలి సారి బిజెపి ముఖ్యమంత్రిని ఎన్నుకోనుండటం ద్వారా ప్రజలు కొత్త చరిత్రను సృష్టించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. కటక్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందని మీడియా చెబుతోందని, కానీ అది నిజం కాదని అన్నారు. ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేస్తుందన్నారు. బిజెడి రాష్ట్రానికి ఎద్దైనా ఇచ్చి ఉంటే అది భూ మాఫియా, ఇసుక, బొగ్గు, మైనింగ్ మాఫియా మాత్రమేనని అన్నారు.

**జూన్ 10న ఒడిశాలో ప్రమాణస్వీకారం:** 'మహిళలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు విచ్చేశారు. మొదటిసారి ప్రజల్లో ఎంతో ఉత్సుకత కనిపిస్తోంది. 25 యేళ్ల తర్వాత కనిపిస్తున్న ఈ ఉత్సాహం చూస్తుంటే ఒడిశా కొత్త చరిత్రను సృష్టించడం ఖాయమైనట్టే. జూన్ 10న ఒడిశాలోని బిజెపి తొలి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయడం తథ్యం. మీ అందరి ఆశీస్సులతో మోడీ ప్రభుత్వం ఢిల్లీలో మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తుంది' అని మోడీ అన్నారు.

ఒడిశాలోని అధికార బిజెడి ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడుతూ.. కటక్ ప్రజలు సమస్యలు బిజెడి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కటక్ చుట్టూ నదులున్నా తాగునీటి సమస్య ఉందని, ట్యాపుల ద్వారా నీళ్లు ఇవ్వాలని తాను కోరుకున్నప్పటికీ వాళ్లు అడ్డుకున్నారని ఆరోపించారు. బిజెడి తప్పిదాలను ఈ ఎన్నికల్లో ప్రజలు శిక్షించబోతున్నారని, బిజెడి ప్రభుత్వ తప్పిదాలు, ప్రజలను లూటీ చేయడం పూర్తిగా ఈ ఎన్నికల్లో బయటపడ్డాయని చెప్పారు. బిజెడి అవినీతితో యువత బాగా నష్టపోయిందని, వలసలు పోతున్నారని, పెట్టుబడులకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం అనుమతించడంలేదని అన్నారు. రాష్ట్రాన్ని దయనీయ స్థితిలోకి బిజెడి ప్రభుత్వం నెట్టేసిందని అన్నారు. ఈ ఎన్నికలు చాలా విలువైనవనీ, రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వారందరినీ శిక్షించాలని పిలుపు నిచ్చారు. కాగా, దీనికిముందు కటక్‌లో మోడీ రోడ్‌షో నిర్వహించారు.

# ఇరాన్ అధ్యక్షుడి దుర్మరణం వెనుక ఇజ్రాయెల్ పాత్ర?

**న్యూఢిల్లీ, మే 20:** హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంతో ప్రపంచదేశాలు ఉలిక్కిపడ్డాయి. అయితే, మధ్య ప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ రైసీ ప్రమాదానికి గురికావడం చర్చనీయాంశమయింది. హెలికాప్టర్ ప్రమాదంలో శత్రుదేశం ఇజ్రాయెల్ పాత్ర ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే టెల్ అవీల్ స్పందించింది. రైసీ మరణంలో తమకు ఎటువంటి ప్రమేయం లేదని అంతర్జాతీయ మీడియా సంస్థకు స్పష్టం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం వేళ సిరియాలో ఇరాన్‌కు చెందిన జనరల్‌ను నెతన్యాహు సైన్యం మట్టుబెట్టడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఇందుకు దీటుగా స్పందిస్తామని హెచ్చరించిన ఇరాన్ శత్రుదేశంపై డ్రోన్‌లతో విరుచుకుపడింది. వాటిని ఇజ్రాయెల్ దళాలు నిలువరించినప్పటికీ, ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీయవచ్చనే ఆందోళన నెలకొంది. ఇలా హమాస్ యుద్ధం, సిరియా సంక్షోభం, ఎర్రసముద్రంలో దాడులు తదితర కీలక పరిణామాలు ఏకకాలంలో తెరపైకి వచ్చిన సమయంలో రైసీ దుర్మరణం పలు అనుమానాలకు దారితీసింది. ఇరాన్‌లో కీలక వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ఇద్దరు శక్తిమంతమైన నేతలు ప్రమాదంలో చనిపోవడం వెనుక విదేశీ లేదా స్థానిక శత్రువుల ప్రమేయం ఉందా? అన్న అనుమానాలు కూడా మొదలయ్యాయి. ఇదే సమయంలో చిరకాల శత్రువుగా ఉన్న ఇజ్రాయెల్ పాత్రను తోసిపుచ్చలేమనే కథనాలు



వెలువడ్డాయి. ఇరాన్‌తోపాటు అనేక మంది శత్రుదేశాల సభ్యులను అంతమొందించిన చరిత్ర ఇజ్రాయెల్ నిఘా సంస్థ మోసాద్‌కు ఉంది. అంతేకాకుండా ఇరాన్‌లో అనేకమంది అణుశాస్త్రవేత్తలను ఇజ్రాయెల్ హత్య చేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు హెలికాప్టర్ ప్రమాదానికి గురికావడం దీనివెనుక ఇజ్రాయెల్ హస్తం ఉండవచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే అధ్యక్షుడిని అంతమొందించే సాహసం చేయకపోవచ్చని, ఒకవేళ అదే చేస్తే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొవాల్సి వస్తుందనే వాదన కూడా ఉంది. ఇలా భిన్న కథనాల నేపథ్యంలో స్పందించిన ఇజ్రాయెల్ తమ ప్రమేయం లేదని పేర్కొంది. మరోవైపు అమెరికా చట్టసభ సభ్యుడు చక్ షుమెర్ ఈ తరహా వాదనలను తోసిపుచ్చారు. కుట్ర కోణాలకు ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు కనిపించలేదని అభిప్రాయపడ్డారు.

# ప్రాసిక్యూటర్ నుంచి ఇరాన్ ప్రెసిడెంట్ దాకా..

## ఎవరీ ఇబ్రహీం రైసీ..?

**టెహ్రాన్, మే 20:** ఇరాన్ అధ్యక్షుడు రైసీ చాలా వేగంగా స్థానిక రాజకీయ వర్గాలోలన ఎదిగారు. ప్రాసిక్యూటర్‌గా జీవితం మొదలు పెట్టిన ఆయన అధ్యక్ష స్థానానికి చేరుకున్నారు. ఇరాన్ అధ్యక్షడు ఇబ్రహీం రైసీ హెలీకాప్టర్ ప్రమాదంలో మరణించిన వార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఇప్పటికే హమాస్ యుద్ధ, సిరియా సంక్షోభం, అణు ఒప్పందం, ఎర్ర సముద్రంలో దాడులు ఇలా ఆందోళనకరంగా అంశాలు ఏకకాలంలో తెరపైకి వచ్చిన వేళ ఈ ప్రమాదం జరగడం టెహ్రాన్‌కు మంత్రి ఇద్దరూ ప్రమాదంలో ప్రాణాలుకోల్పోవడం ఎదురు దెబ్బే. రైసీ ఇరాన్‌లోని బలమైన సంప్రదాయ వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన 15వ ఏట క్వామ్‌లో మత విద్యను అభ్యసించారు. అక్కడే గతంలో ఇరాన్ లోని ప్రముఖ ముస్లిం స్కాలర్లు కూడా చదువుకొన్నారు. ఆయనను 20 ఏట ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత పలు నగరాల్లో విధులు నిర్వహించారు. డిప్యూటీ ప్రాసిక్యూటర్‌గా రాజధాని టెహ్రాన్‌కు బదిలీ చేశారు. 1983లో జమైలానుమను ఆయన వివాహం చేసుకున్నారు. ఆ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.

1988లో రైసీ జీవితంలో అత్యంత వివాదస్పదమైన బాధ్యలను స్వీకరించారు. రాజకీయ ఖైదీలకు మరణశిక్షలను ఆయన పర్యవేక్షించారు. ఈ పదవితో ఆయన ప్రతిపక్షాల్లో అపఖ్యాతి పాలయ్యారు. అమెరికా కూడా ఆయనపై ఆంక్షలు విధించడానికి కారణమైంది. 1989లో ఖొమైనీ మరణం తర్వాత, టెహ్రాన్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలను అందుకున్నారు. వారసలుగా వచ్చిన ఖమేనీ నీడలో క్రమంగా ఆయన దేశంలో కీలక పదవు లను అందుకొన్నారు.

2016లో మషాద్‌లోని అస్టాన్ ఖుద్స్ రజీవీ ఛైర్మన్‌గా నియమితుల య్యారు. 2015లో ఇరాన్ అణుఒప్పందం చేసుకోవడాన్ని రైసీ తీవ్రంగా వ్యతిరేకించారు 2017లో నాటి అధ్యక్షుడు హసన్ రౌహానీపై అధ్యక్షపదవి కోసం పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కానీ, దేశంలోని అతివాద వర్గం నుంచి బలమైన మద్దతు ఆయనకు లభించింది. నాటి నుంచి అధ్యక్ష ఎన్నికల్ల గెలిచేందుకు ఏర్పాటు చేసుకోవడం మొదలు పెట్టాడు. 2021లో ఆయన కలనెరవేరి..ఆ ఎన్నికల్లో గెలిచారు. అప్పటికే ట్రంప్ అమెరికాను అణు ఒప్పందం నుంచి బయటకు తెచ్చేశారు. దివంగత ఖొమైనీ, ప్రస్తుతం సుప్రీం లీడర్ ఖుమేనీలతో రైసీకి మంచి సంబంధాలున్నాయి. ఆయన సైన్యం, న్యాయ, పాలన విభాగాలతో అద్భు తమైన సమన్వయంతో పని చేస్తారనే పేరుంది. 2022లో మాషా అమిని అనే యువతిపై ఇరాన్ మోరాల్ పోలీసులు దాడి చేసి చంపడంతో రైసీ సర్కారుపై దేశ వ్యాప్తంగా తొలిసారి వ్యతిరేకత వచ్చింది. ఈ అల్లర్లలో దాదాపు 500 మంది చనిపోయి ఉంటారని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. ఇరాన్ ఇజ్రాయెల్, ఇజ్రాయెల్ -హమాస్, హుతీల దుండుగుకు చర్యలు వంటి వివాదాల్లో ఇరాన్‌వైఖరిని ఆయనే నిర్దేశించారు. దీనికి తోడు సిరియా ఇరాన్ దౌత్యకార్యాలయంపై దాడికి తీవ్రంగా స్పందిచారు. నేరుగా ఇజ్రాయెల్‌పైకివందల కొద్దీడ్రోన్లను పంపారు.

# థాణె న్యాయవాదికి దొరికిన వందేళ్లనాటి తీర్పు కాపీ!

**ముంబై, మే 20:** మహారాష్ట్రలోని థాణెలో ఓ న్యాయవాదికి మామిడి పండ్ల దొంగతనానికి సంబంధించిన కేసులో వందేళ్ల కిందట థాణె న్యాయస్థానం వెలువరించిన తీర్పు కాపీ దొరికింది. ఈ కేసులో నలుగురు యువకులను దోషులుగా ప్రకటిస్తూ అప్పటి న్యాయమూర్తి టి.ఎ.ఫెర్నాండెజ్ జులై 5,1924న తీర్పు వెలువరించారు. అనంతరం వారి వయసును పరిగణలోకి తీసుకుని మందలించి విడిచిపెట్టారు. యువకులకు శిక్ష విధించి వారి జీవితాలను నాశనం చేయాలని తాన భావించడం లేదని తీర్పు వెలువరిస్తూ న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. పుణెలో ఉండే న్యాయవాది పునీత్ మహిమాకర్ ఇటీవల ఇల్లుమారారు. ఈ క్రమంలో పాత ఇంటి అటకపై ఛాన్నాళ్లుగా పడి ఉన్న ఓ సంచి కనిపించింది.

దానిని తెరచి చూడగా కొన్ని స్థిరాస్థి పత్రాలతోపాటు తీర్పు కాపీ కనిపిం చిందని, ఆయన మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. 'రాజు(క్రౌన్) వెర్సెస్ అంజీలో అల్వారీస్, ముగ్గురు ఇతరుల్ను కేసు పేరుతో ఉన్న ఈ కేసులో 185 ఆకుపచ్చ పండ్ల దొంగతనానికి సంబంధించి నలుగురు యువకులపై ఐపీసీ379/109 కింద అభియోగాలు మోపారు. బొస్టయివ్ ఎల్లీస్ ఆండ్రాయిడ్‌కు చెందిన మామిడి తోటలో నిందితులు పండ్ల దొంగతనం చేశారని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాది వాదించారు. ఇలా నిందితులు పండ్ల దొంగతనం చేశారని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాది వాదించారు.



ఇలా దొంగతనం చేసిన మామిడి పండ్లను నిందితులు స్థానిక మార్కెట్‌లో ఓ డీలర్‌కు విక్రయిస్తుండగా తాము చూశామని కొందరు వ్యక్తులు సాక్ష్యం చెప్పారు. అదే సమయంలో డిఫెన్స్ న్యాయవాది తమ కక్షిదారులు నిర్దోషులని వాదించారు. అనంతరం న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ఈ తీర్పు కాపీని పరిక్షించడం పై ప్రస్తుతం తాను దృష్టిసారించినట్లు పునీత్ తెలిపారు.

# ఆగ్రాలోని ముగ్గురు బూట్ల వ్యాపారుల నివాసాల్లో ఐటి సోదాలు

## పరుపు పైకిలేపి చూస్తే నోట్ల కట్టల గుట్టలు!

## 10 యంత్రాలతో లెక్కించాల్సిన పరిస్థితి

**లక్నో, మే 20:** ఇటీవల ఆగ్రాలోని ముగ్గురు వ్యాపారుల నివాస ప్రాంగణాల్లో నిర్వహించిన ఐటి సోదాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో పెద్ద మొత్తంలో నగదు పట్టుబడిందని ఐటి అధికారులు వెల్లడించారు. ఆగ్రాలోని ఓ షూ వ్యాపారికి సంబంధించిన నివాస ప్రాంగణంలో సుమారు రూ. 60 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నామని ఐటి అధికారులు తెలిపారు. ఆగ్రా నగరంలో ముగ్గురు షూ వ్యాపారులకు




సంబంధించిన ఆరుచోట్ల నివాస ప్రాంగణాల్లో ఈ ఐటి దాడులు నిర్వహించామని, ఒక వ్యాపారవేత్త నివాస ప్రాంగణంలో పెద్ద మొత్తంలో నగదు లభ్యమైందని వెల్లడించారు. హర్మిలాప్ సంస్థ యజమాని రామ్‌నాథ్‌దాంగ్‌కు చెందిన నివాసంలో ఈ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

**ఎలా బయట పడిందంటే..?**

ముగ్గురు వ్యాపారస్తులు పన్ను ఎగవేతకు పాల్పడ్డారనే సమాచారం అందడంతో ఆదాయ పన్ను శాఖ రంగంలోకి దిగింది. పకడ్బందీగా ఏకంగా ఆరుచోట్ల ఐటి సోదాలు నిర్వహించినట్లు ఐటి అధికారులు ప్రకటించారు. మంచం, పరుపులు, అల్మారా కింద నోట్లను దాచిపెట్టారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అధికారులు విడుదల చేశారు. దీంతో ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. మంచంపై, మంచం పక్కన కుప్పలు కుప్పలుగా పడివున్న నోట్ల కుప్పలు ఆ ఫొటోల్లో కనిపించాయి. కింద కూడా కొన్ని బ్యాగులు నగదులో నిండి ఉండడం ఫొటోల్లో కనిపించింది. కాగా భారీ స్థాయిలో పట్టుబడన ఈ నగదును లెక్కించడానికి అధికారులు బ్యాంకు నుంచి ఏకంగా 10 నోట్ల లెక్కింపు యంత్రాలను తెచ్చుకోవాల్సి వచ్చిందని అధికారులు వివరించారు.

కాగా ఆగ్రాకు చెందిన ముగ్గురు వ్యాపారస్తులు పన్ను ఎగవేత, అక్రమ ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో ప్రమేయం ఉన్నట్లు ఐటి అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం మేరకు ముందుగా ఆగ్రా నగరంలో ఆరుచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించడంతో పెద్ద మొత్తంలో నగదు, పలు డాక్యుమెంట్లను అధికారులు స్వాధనం చేసుకున్నారు.

# ప్రపంచంలో ఘోర హెలికాప్టర్ ప్రమాదాలివే..



**టెహ్రాన్, మే 20:** ప్రపంచంలో ఇప్పటివరకు సంభవించిన అత్యంత ఘోరమైన హెలీకాప్టర్ ప్రమాదాలు ఏవో చూద్దాం. అత్యవసర సమయాల్లో హెలీకాప్టర్లు ఎంత ఉపయోగకరమో వాటి చరిత్రే వీటిలో కొన్ని సాంకేతిక లోపాల వల్ల కూలిపోతే, మరికొన్ని ప్రతికూల వాతావరణం వల్ల కుప్పకూలాయి. మరికొన్ని శత్రువుల దాడులకు నేలకొరిగాయి. తాజాగా ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణంతో హెలీకాప్టర్ ప్రమాదాలపై మరోసారి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటి ప్రపంచంలో సంభవించిన అత్యంత ఘోరమైన హెలీకాప్టర్ ప్రమాదాలెంటో చూద్దాం. 1968: వియత్నా- సీహెచ్-53ఏ: వియత్నాం యుద్ధంలో పలు హెలీకాప్టర్లు నేలకొరిగాయి. 1968: జనవరి 8న సీహెచ్-53ఏ సీ స్టాలియన్ కూలిన ఘటనలో 46 మంది దుర్మరణం చెందారు. 10రోజుల తర్వాత శకలాలు లభ్యమయ్యాయి. ప్రతికూల వాతావరణమే ఈ దుర్ఘటనకు కారణంగా తేల్చారు. 1977-ఇజ్రాయెల్ -సిహెచ్ -53డీ స్టాలియన్ : జోర్డాన్ వ్యాలీలో 197 మే 10న సీహెచ్ -53డీసీ స్టాలియన్ హెలీకాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 54 మంది మృతి చెందారు. దీనికి ఇప్పటి వరకు కారణం తెలియరాలేదు. పాలస్తీనా లేదా జోర్డాన్‌కు చెందిన ఉగ్రవాదలు పని అనుమానించారు.

1981-ఇంగ్లాండ్ -వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60: వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60 హెలికాప్టర్ ఆగస్టు 13,1981న ప్రమాదానికి గురైంది. దీంట్లో ఇద్దరు పైలెట్లు సహా 13 మంది మరణించారు. మెయిన్ రోటార్ గేర్‌బాక్స్‌లో లోపం వల్ల ప్రమాదం జరిగిందని అంచనా వేశారు. ధ్రువీకరించడానికి శకలాలు కూడా దొరకలేదు. 1983- ఇంగ్లాండ్ -సికోర్‌స్కీ ఎస్-61: సెల్టిక్ సముద్రంలో 1983 జులై 16న సికోర్‌స్కీ ఎస్-61 వాణిజ్య హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 20 మంది చనిపోయారు. ప్రతికూల వాతావరణాన్ని అంచనా వేయడంలో పైలెట్ తప్పిదమే ప్రమాదానికి కారణం. 1986-స్కాట్లాండ్-బోయింగ్ 234 ఎల్ఆర్ చినూక్ : 1986నవంబర్ 6న జరిగిన ఈ హెలికాప్టర్ ప్రమాదంలో 45 మంది మృతి చెందారు. ఐరోపా చరిత్రలోనే అతిపెద్ద హెలికాప్టర్ ప్రమాదం. సంబర్గ్ విమానాశ్రమానికి సమీపంలోని సముద్రంలో ఇది మునిగిపోయిది. సాంకేతిక లోపం వల్ల ఇది జరిగింది. 1997-ఇజ్రాయెల్- సీకోర్‌స్కీ ఎస్-65సీ -3: ఆగస్టు 17,1997న ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదమే 2000లో లెబనాన్ సరిహద్దుల నుంచి ఇజ్రాయెల్ బలగాల ఉపసంహరణకు కారణమైంది. 73 మంది సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అసలుకారణంతెలియకపోయినప్పటికీ సాంకేతికలోపంవల్లే జరిగినట్లు అంచనా వేశారు. 2002- రష్యా మిల్ మీ -26: ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక హెలి కాప్టర్‌గా మిల్ మీ- 26కు పేరుంది. ఇది రెండో చెచెన్ యుద్ధంలో కుప్పకూలింది. చెచెన్ వేర్పాటువాదలు క్షిపిణి వల్లే ఇది జరిగినట్లు రష్యాప్రకటించింది. 127 మంది రష్యన్ సైనికులు మరణించారు. 2009-వెనిజువెలా -మిల్‌మీ -35: వెనిజువెలాలోని తాచిరా ప్రాంతంలో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. 17మంది సైనిక సిబ్బంది మరణించారు. దీనికి సరైన కారణం తెలియరాలేదు. ప్రతికూల వాతావరణం వల్లే సంభవించి ఉంటుందని అంచనావేశారు. 2020- యూఎస్ఏ-సికోర్‌స్కీ ఎస్-76బీ: కాలిఫోర్నియాలోని కాలబాసాస్ ప్రాంతంలో 2020 జనవరి 26న ఈ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎన్‌బీఏ లెజెండ్ కోబే బ్రయంట్ ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం వల్లే ప్రమాదం జరిగింది. 2021-భారత్ మిల్ మీ 17వీ-5 భారత వాయుసేనకు చెందిన మిల్ మీ 17వీ-5 తమిళనాడులోని కోయంబత్తూరు -వెల్లింగ్టన్ మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో భారత త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్, ఆయన సతీమణి సహా 13మంది మరణించారు. ప్రతి కూల వాతావరణమే ప్రమాదానికి కారణమైంది. లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రముఖ నటి సౌందర్య సైతం హెలికాప్టటర్ ప్రమాదాల్లో మరణించిన విషయం తెలిసిందే. సంజయ్‌గాంధీ, మాధరావు సింధియా విమాన ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోయారు.

# 'పోల్' పదనిసలు



అమేథీలో క్యూలో నిలబడి ఓటు వేసిన కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

## అమేథీలో ఓటేసిన స్మృతి ఇరానీ!

**అమేథి, మే 20:** కేంద్ర మంత్రి, సిట్టింగ్ ఎంపీ అయిన స్మృతీ ఇరానీ తన నియోజక వర్గం ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఐదో దశ పోలింగ్ కొనసాగుతున్నది. ఉదయం 7గం.లకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఈ నేథ్యంలో సామన్య ప్రజలతోపాటు పలువురు ప్రముఖులు సైతం ఉదయమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రి, సిట్టింగ్ ఎంపీ అయిన స్మృతీ ఇరానీ తన నియోజకవర్గం ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. క్యూలీ నిల్చొని మరీ ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును వేయాలని పిలుపు నిచ్చారు. ఈ దశలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు. వీరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, స్మృతీ ఇరానీ, పీయూష్ గోయల్, సాధ్వి నిరంజన్ జ్యోతి, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్ సహా పలువురు కీలక నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 94,732 పోలింగ్ స్టేషన్‌లలో 8.95కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ 49 స్థానాల్లో 40 స్థానాలు ఎన్డీయే సిట్టింగ్ స్థానాలు కావడంతో బీజేపీకి ఈ దశ చాలా కీలకంగా మారింది.



## రాయ్‌బరేలిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాహుల్‌గాంధీ

**లక్నో, మే 20:** కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్న రాహుల్‌గాంధీ సోమవారం రాయ్‌బరేలిలో పర్యటించారు. రాయ్‌బరేలిలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. రాహుల్ రాకతో పోలింగ్ కేంద్రంవద్ద పెద్ద కోలాహలం నెలకొంది. ప్రజలు పెద్దసంఖ్యలో గుమిగూడి రాహుల్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్‌కుకంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలిలో రాహుల్‌గాంధీ విజయం కోసం ఆపార్టీ శ్రేణులు చెమటోడ్చారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం ప్రచారానికి వచ్చి తన కొడుకును రాయ్‌బరేలి ప్రజలకు అప్పగిస్తు న్నానని, మీ కోసం ఇక రాహుల్ పని చేస్తారని పేర్కొన్నారు.

## పౌరసత్వం తర్వాత ఓటు వేసిన అక్షయ్‌కుమార్



**ముంబయి, మే 20:** తన భారత పౌరసత్వాన్ని తిరిగి పొందిన తర్వాత ప్రముఖ నటుడు అక్షయ్‌కుమార్ తొలిసారి ఓటేశారు. ముంబయిలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్‌లో వచ్చి తన హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాదేశం అభివృద్ధి దిశగా తన ప్రయాణం కొనసాగించాలని, బలంగా ఉండాలని కోరుకుంటున్నానను. అది మనసులో పెట్టుకుని ఓటేశాను. దేశ ప్రజలు వారికి ఏది సరైందని భావిస్తే దానికే ఓటేయాలి. పోలింగ్ శాతం బాగుంటుందని అనుకుం టున్నాను అని మీడియాతో మాట్లాడారు. పౌరసత్వం తర్వాత తొలిసారి ఓటువేయ డంపై సంతోషం వ్యక్తం చేశారు. 2023లో అక్షయ్‌కు భారత పౌరసత్వం వచ్చింది. అంతకు ముందు వరకు ఆయనకు కెనడా సిటిజెన్‌షిప్ ఉంది. దానిపైగతంలో మాట్లాడుతూ 1990లో గడ్డు పరిస్థితులు ఎదర్కొన్నా. వరుసగా 15 సినిమాలు పరా జయం పాలయ్యాయి. కెనడాలో ఉన్న స్నేహితుడి సలహా మేరకు అక్కడికి వెళ్లి పనిచేయాలని నిర్ణయించుకున్నా. అందుకోసమే పాస్‌పోర్ట్ కు అప్లయ్ చేశా. అప్పుడే కెనడా పాస్‌పోర్ట్‌వచ్చింది. అంతలోనే అప్పటికే నటించిన రెండు సినిమాలు భారత్‌లో ఘనవిజయం సాధించడంతో అక్కడికి వెళ్లాల్సిన అవసరంరాలేదు. ఈ క్రమంలోనే పాస్‌పోర్ట్‌విషయం మరిచిపోయా అని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని మోడీని అక్షయ్ ఇంటర్వ్యూ చేసిన సంగతి తెలిసిందే. అప్పుడే భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునివ్వడం విమర్శలకు దారితీసింది. దానిపై అక్షయ్ వివరణ ఇస్తూ భారత్ పౌరసత్వాన్ని తిరిగి పొందాలనుకుంటున్నానని, పాస్ పోర్టుకోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

## మమతా బెనర్జీ సోదరుడి ఓటు గల్లంతు



**కోల్‌కత్తా, మే 20:** బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోదరుడు బబున్ బెనర్జీ ఓటు గల్లంతయింది. ఆయనకు హౌరా ప్రాంతంలో ఓటు హక్కు ఉంది. ఐదో విడతలోభాగంగా ఆయన పోలింగ్‌కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలనిభావించారు. కానీ ఆతని ఓటు గల్లంతైనట్లుగా తెలిసింది. ఓటు గల్లంతుపై ఆయన్ను ప్రశ్నిస్తే స్పందిం చేందుకు నిరాకరించారు. బబున్ ఓటు గల్లంతుపై ఎన్నికలసంఘం పరిశీలన చేస్తోందని, ఏం జరి గిందనే అంశంపై ఈసీయే వివరణ ఇస్తుందని తృణమూల్ కాంగ్రెస్ తెలిపింది. ప్రతి ఎన్నికల ముందు ఏదో ఒక సమస్యను సృష్టిస్తారని తనకు దురా శాపరులు అంటే ఇష్ట ముండదని మమతా బెనర్జీ అన్నారు. తాను వార సత్వ రాజకీ యాలను ప్రోత్సహిం చనని అన్నారు. హౌరా నుంచి తృణమూల్ కాంగ్రెస్ మరోసారి ప్రసూన్‌బెనర్జీకి టికెట్ ఇవ్వడంపై బబున్ తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేసారు. టికెట్ ఆశించినప్పటికీ నిరాశఎదురయింది. దీనితో మమతా బబున్ మధ్య అంతరాలు పెరిగాయి.

## ఇవిఎంకు దండవేసి ఓటువేసిన శాంతిగిరి మహరాజ్

**నాసిక్,(మహారాష్ట్ర),మే 20:** నాసిక్ లోక్‌సభా స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేస్తున్న శాంతిగిరి మహరాజ్ ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత ఈవీఎంకు పూలదండవేసి నమస్కరించిన వైనం అధికారులకు చిక్కులు తెచ్చిపెట్టింది. నాసిక్ జిల్లాలోని త్రయంబకేశ్వర్‌లోని పోలింగ్‌స్టేషన్‌లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. త్రయంబకేశ్వర్ దేవాలయంలోప్రార్థనలు నిర్వహించినతర్వాత ఆయన పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వినియోగించుకున్నారు. ఆతర్వాత బయటకు వచ్చిన వెంటనే ఈవిఎం యంత్రం ఉన్న బాక్సుకు పూలదండ వేసి నమస్కరించి అందరికీ నమస్కరించి వెళ్లిపోయాడు. బయటకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని పటిష్టంచేయాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆదేవుణ్ణి మనసుపెట్టి ఎవరికి ఓటు వేయాలో అడగండి ఆ తర్వాతనే మీరు ఓటు వేయండి అంటూ శాంతిగిరి మహరాజ్ ఓటర్లను చైతన్యపరిచారు. కానీ ఆయన పోలింగ్ బాక్స్‌కు దండవేసిన అంశంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది.



21-5p6exHMNWJQE.qxd:21-5p6exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1



# మాస్టర్ ప్లాన్‌తో భక్తులకు మెరుగైన సేవలు

## ఇఓ కెఎస్ రామారావు



జ్యోతిర్మయి దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి చేపట్టిన మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భక్తులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన దేవస్థానంలోని అన్ని విభాగాల అధిపతులతో తన కార్యాలయంలో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అమ్మవారి దర్శనానికి పెరుగుతున్న రద్దీ దృష్ట్యా దుర్గమ్మ ఆలయంలో పార్కింగ్ సౌకర్యం, దుర్గమ్మ ఆలయాని ్న మరింత శోభాయమానంగా తీర్చిదిద్దడం, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రతి అంశంలోనూ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ప్రధాన భూమికగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహక ఇంజనీర్ లింగం రమాదేవి, ఇంజనీరింగ్ సిబ్బంది, ఆలయ ఏఇఓలు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులందించారు.

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి ఖమ్మంకు చెందిన అల ్లం దుర్గారావు రు.1,11,111 ల విరాళాన్ని అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులందించారు.

**- ఆదిపరాశక్తికి నృత్యనీరాజనం:** సకల లోకాలనేలే ఆదిపరాశక్తి దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకు అనుగుణంగా హైదరాబాద్‌కు చెందిన జొన్నలగడ్డ ఈశ్వర్ ప్రసాద్ తన నృత్యవిన్యాసంతో రక్తికట్టించారు. సోమవారం ధర్మపథంలో భాగంగా జరిగిన ఈ నృత్యకేళిలో జయజయ దుర్గే, శ్రీమన్నారాయణ, స్వాగతం కృష్ణా, ఓ రఘువీర అంటూ సాగిన కీర్తనలకు తన దైన శైలిలో నృత్యరీతులను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# ఇసుక రీచ్ తనిఖీ చేసిన అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్



ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**- సరఫరాపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు**

**అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో** ఇసుక రీచ్‌పై నిత్యం నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ అధికారులు, పోలీసులను ఆదేశించారు. సోమవారం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని పెన్నా నదిలో ఉన్న సర్వే నెంబర్ 1లో ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సోమవారం మైన్స్, గ్రౌండ్ వాటర్ అధికారులు, తహశీల్దారు, పోలీసులు, జిల్లా శాండ్ కమిటీ మెంబర్లతో కలిసి ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇసుక చీర్‌లలో ఎలాంటి అక్రమ తవ్వకాలు జరగకుండా చర్యలు తీసీ కోవాలన్నారు. పోలీసులు రాత్రికి కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, చెక్‌పోస్ట్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రీచ్‌లో ఇసుక నాణ్యత ఎలా ఉంది, ఇక్కడ ఎంత క్వాంటిటీ ఉంది, ఇక్కడ ఎవరైనా అక్రమ తవ్వకాలు చేస్తున్నారా అంటూ పలు వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తే జరిమానా విధించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, వాహనాలను సీజ్ చేయడం చేయాలన్నారు. ఇప్పటిదాకా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, ఎలాంటి చర్యలు తీసుకున్నారు. తదితర వివరాలపై రిపోర్టు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి నాగయ్య, సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, తహశీల్దారు రాజశేఖర్, ఏఎస్ఐ మహాదేవ్, ఆర్ఐ రామాంజులరెడ్డి, జిల్లా శాండ్ క మిటీ మెంబర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కల్యాణం, మృత్యుంజయ అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషే కాలతో పునీతమౌతుంది.

**స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడ షాభిషేకాలం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చ కర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు, గజమాలలు, వెండి నాగా భరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# రాష్ట్ర హైకోర్టులో సమ్మర్ వేకేషన్ కోర్టులు

**విజయవాడ,మే 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో వేసవి శెలవుల దృష్ట్యా అత్యావసర కేసుల విచారణకు సమ్మర్ వేకేషన్ ప్రత్యేక కోర్టులు నిర్వహించారు. మొదటి దశలో కేసుల విచారణ ఇప్పటికే పూర్తయింది. ఇదే దశలో ఈ నెల 21 ననుంచి 23 వరకు జస్టిస్ సుబ్బారెడ్డి, జస్టిస్ జ్యోతిర్మమయి డివిజన్ బెంచి కేసులను ఈ నెల 28 నుంచి 30 వరకు సింగిల్ బెంచి కేసులను జస్టిస్ శ్రీనివాస్ విచారిస్తారు. ఇప్పటికే ఆరంభమైన మొదటి దశలోని సింగిల్ బెంచి కేసులు 30వ తేది వరకు జరుగుతాయి. జస్టిస్ సుబ్బారెడ్డి, సింగిల్ బెంచి -2లో జస్టిస్ శ్రీనివాస్ కేసుల విచారణ చేస్తారు. ఈ పరిధిలో ఇప్పటికే జరుగుతున్న కీలక కేసుల తీవ్రత ఇతరంశాలను దృష్ట్యా డివిజన్ బెంచి విచారణ చేస్తుంది. ఈ ధర్మాసనానికి జస్టిస్ కిరణ్మయి. జస్టిస్ న్యాపతి విజయ్ న్యాయమూర్తులుగా ఉంటారు. డివిజన్ బెంచి స్పెల్ సెకండ్‌లో జూన్ 4వ తారీఖు నుంచి 6 తేది వరకు జరుగుతుంది. ఇదే స్పెల్‌లో జూన్ 11వ తేదినుంచి సింగిల్ బెంచి కేసులను జస్టిస్ సుమతి జగదం విచారిస్తారు. ఉదయం 10.30 నిమిషాల నుంచి బెంచిల్లో ఆయా అంశాలపై కేసులు నమోదు చేసుకోవచ్చు. లంచ్ మోషన్ పిటిషన్లు ఉదయం10.15 నిమిషాల లోపు స్వీకరిస్తారు. ఆయా ఫిర్యాదు అంశాల తీవ్రతను బట్టి పిటిషన్లు లంచ్‌మోషన్ కింద స్వీకరిస్తారు. హెబిషియేష్ కార్పరస్ పిటిషన్లు, సున్నితంశాల్లో బెయిల్స్, ఇతరంశాల తీవ్రత, అవసరతను బట్టి వేకేషన్ కోర్టుల్లో కేసులు విచారణకు స్వీకరిస్తారు. పిటిషన్‌ను స్వీకరించిన సమయంలోనే విచారణ సమయాన్ని వెల్లడిస్తారు. మొదటి స్పెల్‌లో ఈ నెల 13 నుంచే సమ్మర్ వేకేషన్ కేసులు విచారిస్తున్నారు.

# చార్‌ధామ్ యాత్రలో ఇప్పటివరకూ 14 మంది మృతి

**డెహ్రాడూన్, మే 20:** ఉత్తరాఖండ్‌లో అత్యంత పవిత్రంగా జరిగే చార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకూ 14 మంది మృతిచెందినట్లు తేలింది. ఈనెల 10వ తేదీనుంచి ప్రారంభించిన ఈ యాత్రకు దేశం నలుమూలలనుంచి లక్షలాదిగా యాత్రీకులు తరలివస్తున్నారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు లేవని భక్తులు తీవ్ర నిరసన కూడా వ్యక్తంచేస్తున్నారు. దీనికితోడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు ప్రకటించడం, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా సక్రమంగా జరగడం లేదని భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కేదార్‌నాథ్, బద్రీనాధ్, గంగోత్రి, యమునోత్రి ధామ్‌లలో భక్తుల రద్దీకూడా రోజురోజుకూ పెరుగుతోంది. గంగోత్రి యమునోత్రి ధామ్‌లోనే మొత్తం 14 మంది భక్తులు మృతిచెందారు. యమునోత్రి యాత్రలో గుజరాత్; మహారాష్ట్రకు చెందిన మరో ఇద్దరుభక్తులు మృతిచెందారు. ఈ మరణాలన్నీ గుండెపోటు కారణంగానే సంభవించాయని చెపుతున్నారు. ఐదారురోజులుగా వేచి ఉంటున్నా రిజస్ట్రేషన్ జరగడంలేదని భక్తులు బోర్డు నిర్వాకంపై మండిపడుతున్నారు.



# పోలీసులకు ఆహార కొరత కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు

**అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో తాడిపత్రిలో సోమవారం పోలీస్ సిబ్బందికి పూర్తిస్థాయిలో ఆహారం తయారు చేసి అందిస్తున్నారు. తాడిపత్రిలో పోలీసులకు ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న పోలీసు అధికారులు సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వార్త దినపత్రిక పోలీసులకు ఆహార కొరత పేరుతో వార్త కథనంను ఆదివారం దినపత్రికలో రాష్ట్రస్థాయిలో ప్రచురించింది. ఈ వార్తకు స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం నుంచి వంట మనుషులను ఏర్పాటు చేసి పలు జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులకు సిబ్బందికి ఆహ్వారాన్ని అందిస్తున్నారు. వార్త దినపత్రికలో వార్తను ప్రచురించడం వల్లే తమకు ఆహారము మంచి నీరు సౌకర్యాలు అధికారులు కల్పించారని పలువురు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

# అహ్మాదాబాద్ ఎయిర్‌పోర్టులో నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టు



**అహ్మాదాబాద్, మే 20:** ఐసిస ఉగ్రవా దులుగా అనుమానిస్తున్న నలుగురు వ్యక్తులను ఎటిఎస్ స్క్వాడ్ అరెసు చేసింది. గుజరాత్‌లోని అహ్మాదా బాద్ ఎయిర్‌పోర్టులో వారిని అరెస్టుచేసారు. వీరు నలుగురుకూడా శ్రీలంక జాతీయు లని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఎయిర్‌పోర్టుకు బాంబు హెచ్చరిక అందిన తర్వాత గుజరాత్‌లోని యాంటీ టెర్ర్ స్క్వాడ్ ఈ అరెస్టులుచేయడం గుజరాత్‌లో ఐసిస్ ఉగ్రవాదుల అలికిడిపెరిగిందని తెలుస్తోంది. ఈ నలుగురు వ్యక్తులు కూడా తమను తీసుకెళ్లే వ్యక్తికోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్నట్లు తెలుస్తోంది. వారి ఫోన్‌ల నుంచి ఎవరితో చర్చించారో ఆ చాట్‌లను కూడా రికవరీచేసారు. పాకిస్థాన్‌లోని ఏజెంట్లు ఈ నలుగురికి దాడులు చేసేందుకుగాను ఆయుధాలు పంపిస్తామని హామీలిచ్చారు. వాటికోసం సంబంధిత వ్యక్తికోసం ఎదురుచూస్తున్న తరుణంలోనే ఈ నలుగురు ఎటిఎస్ సిబ్బందికి పట్టుబడ్డారు. శ్రీలంక నుంచి చెన్నై మీదుగా అహ్మాదాబాద్‌కు ఈనలుగురు చేరుకున్నారు. వారి టార్గెట్ ప్రాంతానికి చేరుకునే లోపే వారు నలుగురు కూడా అరెస్టు కావడం గమనార్హం.

# ఉత్కంఠ రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

**ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు లొంగుబాటు ముందా?**

**రెడ్‌కార్నర్ నోటీసు ముందా?**

**కేసును జూబ్లీహిల్స్ పిఎస్‌కు మార్చడం లేదు: డిసిపి**

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతూ ఉత్కఠ రేపుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, ఆరవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావు అమెరికా నుంచి భారత్‌కు వచ్చి పోలీసులకు లొంగిపోతున్నట్లు ఓవైపు వార్తలు వస్తుండగా దీనిని పోలీసు అధికారులు గమనిస్తూనే వీరిపై రెడ్ కార్నర్ నోటీసుల జారీకి సిబిఐ ద్వారా ఇంటర్‌పోల్‌కు లేఖ రాయించా రు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ముందుగా లొంగిపోతారా...? వీరు లొంగిపోవడానికి ముందే రెడ్ కార్నర్ నోటీసు జారీ అవుతుందా అనేది చ ర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పశ్చిమ మండల డిసిపి వి జయ్ కుమార్ తెలిపారు.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపి, పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేకెత్తించిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ విచారణ నెల రోజులుగా పెద్దగా పురోగతి లేకున్నా ఉ త్కంఠ మాత్రం రేకెత్తిస్తూనే వుంది. గత మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూసిన ఈ కేసులో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు, ఆ తరువాత అదనపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, అనంతరం టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు అరెస్టవడం తెలిసిందే. వీరిని కొన్ని రోజుల పాటు కస్టడీలోకి తీసుకు ని విచారించిన తరువాత ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నలుగురిని చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. వీరంతా ప్రస్తుతం జైల్లోనే వున్నారు. కాగా రాధాకిషన్ రావుకు మాత్రం కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న తన తల్లిని చూసేందుకు కొన్ని గంటల పాటు మధ్యంతర బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. ఇదే సమయంలో నలుగురు అధికారుల రెగ్యులర్ బెయిల్‌ను రెండుసార్లు కోర్టు కొట్టివేసింది. ఇక ఈ కేసు విచారణలో వెలుగుచూసిన అంశాలన్నీ ప్రభాకర్ రా వు, శ్రవణ్ రావులపై వేలెత్తి చూపాయి. అయితే ఈ కేసు వెలుగు చూసే సమయానికి ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు అమెరికాకు వెళ్లిపోయారు. వీరితో పాటు అమెరికాకు వెళ్లిన రాధాకిషన్ రావు కేసు విచారణ నిమిత్తం మార్చి నెలలోనే పోలీసుల ఎదుట లొంగిపోగా ఆయనను వెంటనే అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని విచారణ చేశాక జైలుకు తరలించారు. రాధాకిషన్ రావు లొంగిపోయినట్లే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు కూడా లొంగిపోతారని ఈ కేసును విచారించిన పశ్చిమ మండల పో లీసులు భావించినా వారిద్దరు అమెరికా నుంచి రాలేదు. వారిద్దరిని లొంగిపోయేలా చేసేందుకు హైదరాబాద్‌లో వున్న బంధువులపై ఒత్తిడి తెచ్చినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే వీరి అరెస్టు కోసం వారెంట్ జారీ చేయాలని నాంపల్లి కోర్టును పోలీసులు కోరి సఫలమయ్యారు. అయితే తమ అరెస్టుకు వారెంట్ ఇవ్వవద్దని అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు కోర్టును కోరారు. ఈ విషయమై వీరిద్దరు తమ న్యాయవాదుల చేత ప్రత్యేకంగా పిటిషన్లు వేయించినా కోర్టు పరిగణలోకి తీసుకోకుండా అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీని తరువాత ఈ వారెంట్‌కు సంబంధించిన సమాచారాన్ని సిఐడి ద్వారా సిబిఐకి పంపిన పోలీసులు అక్కడి నుంచి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూసేందుకు ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కా ర్యాలయానికి పంపడంలోనూ సఫలమయ్యారు.

మొత్తం మీద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూడడంలోనూ పోలీసులు విజ యం సాధించారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయడం ఇంటర్ పోల్ అధికారుల పని అవడంతో వారు ఎప్పుడు జారీ చేస్తారనేది చూడాల్సి వుంది. పోలీసుల వద్ద వున్న సమాచారం ప్రకారం వారం పది రోజుల్లోనే ప్రభాకర్ రావు, శ్రవ ణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యే వీలుంది. అయితే తమపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఒక రకంగా ఇది అవమానకరం అవడంతో అంతకన్నా ముందే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు లొంగిపోతారనే ప్రచారం కూడా వుంది. ఇదే విషయమై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు తమకు పరిచయం వున్న పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు ముందుగా జారీ అవుతుం దా...? లేదా ఇది జారీకన్నా ముందే వారు పోలీసులకు లొంగిపోతారా...? అనేది ఉత్కంఠగా మారింది. రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే సిబిఐ పోలీసులు అమె రికా వచ్చి అరెస్టు చేసే అవకాశాలున్నాయి. అంతకన్నా ముందే ఇంటర్ పోల్ అధికారులు అమెరికా అధికారులకు సమాచారం ఇస్తే అక్కడి అధికారులు వీరిని బలవం తంగా భారత్‌కు పంపే వీలుంది. అదే జరిగితే వీరిని అమెరికాలోని ఏ విమానాశ్రయంలో వచ్చినా అరెస్టు చేసే వీలుంది. ఒకవేళ అక్కడి నుంచి ఎలాగోలా తప్పించు కుని భారత్‌కు వచ్చినా ఇక్కడ కూడా వారు ఏ విమానాశ్రయంలో దిగినా అరెస్టు చేసే వీలుంది.

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను జూబ్లీహిల్స్ పోలీసు స్టేష న్‌కు మారుస్తున్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ ఖండించారు. ఇవన్నీ అవాస్తవాలని ఆయన వెల్లడించారు.

# నేటితో ముగియనున్న 10 వర్సిటీల విసిల పదవీకాలం

**ఇన్‌ఛార్జిలుగా ఐఎఎస్‌లా?.. పాత విసిలకే అవకాశం ఇస్తారా?**

**నేడు ఉత్తర్వులు వచ్చే అవకాశం**

**నెలాఖరు వరకు విసిల నియామకం!**

**10 విసి పోస్టులకు 1,382 దరఖాస్తులు**

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల(వీసీ) పదవీ కాలం నేటి(మే 21 మంగళవారం)తో ముగియనుంది. రేపటి నుంచి రెగ్యులర్ వీసీల నియామకం జరిగే వరకు ఇన్‌ఛార్జ్ వీసీలను నియమించనున్నారు. అయితే ఇన్‌ఛార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తారా? లేకపోతే ప్రస్తుతం ఉన్న వీసీలనే రెగ్యులర్ వీసీలు వచ్చే వరకు ఇన్‌ఛార్జులుగా కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇస్తారా? అనేది సందిగ్ధంగా మారింది. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న వీసీల్లో కొందరిపై అవినీతి ఆరోపణలు రావడంతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారిని ఇన్‌ఛార్జులుగా కొనసాగించే కంటే ఐఏఎస్‌లకే ఇన్‌ఛార్జులుగా ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు నేడు విడుదల కానున్నాయి.

కొత్త వీసీల కోసం 9 యూనివర్సిటీలకి సంబంధించి సెర్చ్ కమిటీలను ఇప్పటికే నియమించారు. సెర్చ్ కమిటీల సమావేశాలను నిర్వహించి వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ముగ్గురి పేర్లను సెర్చ్ కమిటీకి ప్రతిపాదించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్ఏఎఫ్ఏ లకు సెర్చ్ కమిటీలను నియమించారు. కాకతీయ యూనివర్సిటీకి సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ విసి లేకపోవడంతో సెర్చ్ కమిటీని నియమించలేదు.

10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మా గాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి.

# సాధారణంగా టెట్ పేపర్-2 పరీక్ష

**మొదటిరోజు పరీక్షలకు 77.81 శాతం హాజరు**

**74 కేంద్రాల్లో రెండు సెషన్లలో నిర్వహణ**

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. టెట్ పరీక్షలు మొదటిసారి ఆన్‌లైన్లలో నిర్వహించారు. జూన్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సోమవారం ప్రారంభమైన టెట్ పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్ పేపర్ సాధారణంగానే ఉన్నట్టు అభ్యర్థులు తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాల నుంచే ప్రశ్నల సరళి ఉన్నట్టు చెప్పారు. తెలుగులో గ్రామర్, కవుల గురించిన ఎక్కువ ప్రశ్నలు వచ్చినట్టు, సైకాలజీలో సాధారణంగానే ప్రశ్నలు వచ్చినట్టు తెలిసింది. ఎప్పటిలాగేనే ఇంగ్లీష్ నుంచి కాస్త కఠిన ప్రశ్నలు వచ్చినట్టు, ఇక ప్రధానంగా మ్యాథ్స్ అండ్ సైన్స్‌కి సంబంధించి అన్ని తరగతుల నుంచి ప్రశ్నలు వచ్చినట్టు అభ్యర్థులు చెబుతున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి రోజు పరీక్షలకు 77.81 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 74 కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. ఉదయం సెషన్‌కి 74 కేంద్రాల్లో 17,231 మందిని కేటాయించగా వారిలో 13,110 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 76.08 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కి 17,205 మందిని కేటాయించగా..వారిలో 13,686 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 79.55 శాతం మంది హాజరయ్యారు. ఓవరా ల్‌గా మొదటిరోజు 34,436మందికి గానూ 26,796 మంది హాజరు కాగా.. మరో 7640 మంది హాజరు కాలేదు. మొత్తంగా మొదటిరోజు77.81 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. టెట్ పరీక్షల సరళిని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉదయం సెషన్‌లో హైదరాబాద్‌లోని పరీక్షా కేంద్రంలో పరిశీలించారు.

# చివరి రోజుల్లో నా తల్లికి ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స

## ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, మే 20:** ప్రతి ఎన్నికల నవంయంలో తాను తనతల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవాడినని, కానీ 2022లో ఆమె కన్నుమైసిన తర్వాత మొట్టమొదటిసారి తన తల్లి ఆశీస్సులు లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రధానిమోడీ ఉద్వేగానికి గుర య్యారు. కానీ తనకు ఈరోజు 140 కోట్లమంది భారతీయులు, లక్షలాదిమంది తల్లుల దీవెనలు ఉన్నాయని, వారునాపై చూపే అభిమానం ప్రేమలే అండగా ఉన్నాయని అన్నారు. తన తల్లిహీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరిరోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందారని వివ రించారు. ఒక వార్తా సంస్థతో ముచ్చటించిన మోడీ బ్రాండ్ అంటే ఏమిటో అది ఎలా పనిచేస్తుందో తన కు తెలి యదని, ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారని, 13 యేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసా. పదేళ్లప్రధానిగా ఉన్నానని చెపుతూ దేశానికి బ్రాండ్ అవసరం లేదని, నా జీవితం కొంతవరకూ భిన్నంగా ఉంటుందని తెలుసుకోవచ్చన్నారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎంతనపై ఆరోపణ చేసారని, మోడీకి 250 జతల దుస్తులు న్నాయంటూ మాజీ సీఎం అమర్‌సింహ్‌చౌదరి ఆరోపించారని గుర్తుచేసుకున్నారు. తన రాజకీయ జీవితంలో ఇదే పెద్ద ఆరోపణ అని అయితే నాపై వచ్చినఆరోపణలను అంగీకరిస్తున్నట్లు ఒక బహిరంగ సభలో చెప్పానన్నారు. రూ.250 కోట్లుదోచుకునే ముఖ్యమంత్రి కావాలా. 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా అని ప్రజలను ప్రశ్నించానని, ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాండంటూ ముక్తకంఠంతో నినాదాలుచేసారని, ఆ తర్వాత నాపై ఆరోపణలుచేసేందుకు ప్రత్యర్థులు సాహసించలేదన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని కొమ్నా పోలీసు స్టేషన్ పరిధిలోని సునా బేడా అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి సెర్చ్ ఆపరేషన్ కోసం బలగాలు బయలు దేరగా మావోయిస్టులు తారస పడడంతో మావోలకు మధ్య బలగాలకు మధ్య బీకల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో సీఆర్పీఎఫ్ జవాన్ ఒకరు మృతిచెందగా, ఒడిశాలోని సుప్పాడ జిల్లా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్‌కు చెందిన ప్రకాష్‌సాయి అనే మరొక జవాన్‌కు బుల్లెట్ గాయమై అతని మెడలో ఇరుకుపోయింది. ప్రా ణాపాయస్థితిలో ఉన్న గాయపడిన జవాన్‌ను తోటి జవాన్ లు జిల్లా ఆసుపత్రికి తరలించగా ఎదురుకాల్పులు ఇప్పటికి కొనసాగుతున్నట్లు సమాచారం.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
మంగళవారం, 21 మే, 2024


## వైసిపి దౌర్జన్యాలను అరికట్టాలి

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగ జగదీష్


8లో



మధురవాడలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి ఎంపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎంపి సత్యవతి, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతి నగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య, తదితరులు - ప్రభాతవార్త, విశాఖపట్నం



మాజీమంత్రి, భీమిలి అసెంబ్లీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులు శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లిఖార్జున స్వామిని సోమవారం దర్శించుకున్నారు. వారికి వేదపండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. - ప్రభాతవార్త, విశాఖపట్నం

## ఓటమి భయంతోనే వైసిపి దాడులు

- గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు


8లో

### కమనీయం .. రమణీయం

## వేణుగోపాల స్వామి కల్యాణం


10లో

## మనోధైర్యంతో వ్యవహరించండి

బిష్కెక్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడిన శ్రీభరత్, రామ్మోహన్


8లో

## 48 వ వార్డులో కెకె రాజు పర్యటన

స్థానికుల సమస్యలు, అభివృద్ధి పనులపై ఆరా





**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు సోమవారం 48వ వార్డు ఇందిరానగర్-1 ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో నీలి రవి, కర్రి రామారెడ్డి, వసంతల అప్పారావు, పి. పద్మ, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

### జగదాంబ జంక్షన్ అభివృద్ధి పనులు

## త్వరితగతిన పూర్తి చేయండి

- జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ వెల్లడి


8లో

## గంటాను కలిసిన టిఎన్‌టియుసి నేతలు


8లో

## విదేశాంగ శాఖ మంత్రికి జివిఎల్ వినతి

- కిర్గిజ్‌స్తాన్‌లో 2000 మంది ఆంధ్రా విద్యార్థుల భద్రతపై...



**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త**

కిర్గిజ్‌స్థాన్‌లో రెండు వేల మంది ఆంధ్ర విద్యార్థులు భద్రతకై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని బీజేపీ సీనియర్ నేత జీవీఎల్ నరసింహారావు సహాయం కోరారు. దానికి జీవీఎల్ వినతి పై వెంటనే స్పందించి సరైన చర్యలకు ఆదేశాలిచ్చిన విదేశాంగ శాఖామంత్రి బిజేపీ సీనియర్ నాయకులు జీవీఎల్ నరసింహారావు నిన్న విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్‌ని సంప్రదించి మధ్య ఆసియా దేశమైన కిర్గిజిస్తాన్‌లో చదువుతున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైద్య విద్యార్థుల భద్రత కోసం జోక్యం చేసుకోవాలని కోరారు. కిర్గిజ్‌స్తాన్ రాజధాని నగరమైన బిష్‌కెక్‌లో భారతీయ విద్యార్థులతో సహా విదేశీ విద్యార్థులపై - మిగతా 8లో

## నేడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

-విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్


8లో

## పాడేరులో స్ట్రాంగ్ రూంలు పరిశీలించిన అల్లూరి ఎస్పీ


8లో

## స్ట్రాంగ్ రూంలకు రెండు కిలోమీటర్ల పరిధిలో రెడ్‌జోన్

విశాఖ నగర కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



8లో

## ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు

- విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని - అమల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్


10లో

## ఇసుక రీచ్‌లు పరిశీలించిన కలెక్టర్


8లో

## మనోధైర్యంతో వ్యవహరించండి

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కేక్‌లో గత మూడు రోజులుగా విదేశీ విద్యార్థులపైన దాడులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు బాగోగులు తెలుసుకోవడానికి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు , విశాఖ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ తెలుగు యువత జనరల్ సెక్రటరీ నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో జరిగిన బిష్కేక్‌లో ఉన్న విద్యార్థులతో జామ్ కాల్‌లో పాల్గొని వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులు ధైర్యంగా మరియు సహనంతో అప్రమత్తంగా ఉండాలి అని, భారత దేశ ఎంబసీకి ఎప్పటికప్పుడు తమ సమాచారం ఇవ్వాలి అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దేశ విదేశాంగ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు వచ్చే వరకూ నిరంతరం కృషి చేస్తామని ఆయన విద్యార్థులకు చెప్పారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యవసరానికి తప్పితే బయటకు రాకుండా జాగ్రత్త పడాలి అని భారత విదేశాంగ శాఖ ద్వారా వారికి అన్ని సహకారాలు అందించారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

నగర పాలక సంస్థ జోన్ 4లో గల జగదాంబ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయనయ జగదాంబ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న క్లాక్ టవర్ లేపాక్షి జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్‌ను పరిశీలించి సుందరీకరణ పనులకు తగు సూచనలు పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌కుమార్‌కు సూచించి త్వరితగతిన మే నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం లేపాక్షి జంక్షన్ వద్ద కాలువ నిర్మాణ పనులను పరిశీలించి సర్కిల్ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని రోడ్డు సెంటర్ మీడియన్ పనులను వెంటనే పూర్తి చేయాని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు. జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు అభివృద్ధి చేసిన రోడ్డుకు ఇరువైపులా రోడ్లపై పుట్పాతులపై ఉన్న అక్రమణలను వెంటనే తొలగించాలని జోన్ 4 టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్‌కు కమిషనర్ ఆదేశించారు. జోన్ 4 జోనల్ కమిషనర్ ప్రసాదరావు కార్యనిర్వాహక ఇంజనీర్ సుబ్బారావు డిడి హెచ్. దామోదర్‌రావు, ఏసీపి ఝాన్సీలక్ష్మి, ఏఎంఒహెచ్ రాజేష్ పాల్గొన్నారు.

## నేడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

ద్రోణి ప్రభావంతో మంగళవారం పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తెలిపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, రాయలసీమలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షం పడే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. మరోవైపు శ్రీకాకుళం విజయనగరం 6, మన్యం 12, అల్లూరి జిల్లా 2 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు కర్నూలు నంద్యాల అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిని తెలిపాటి వర్షాలు కురిసేఅవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు వ్యవసాయ కూలీలు పశువు గొర్రెల కాపరులు చెట్ల క్రింద బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. సోమవారం సాయంత్రం 6గంటల నాటికి శ్రీసత్యసాయి జిల్లా ఓబుల దేవ చెరువు మండలంలో 42.5మి మీ , చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో 38.3 మిమీ కోనసీమ మండపేట, విజయనగరం కొత్తవలసలో 30.5 మిమీ, అల్లూరి జిల్లా అడ్డతీ గలలో 27.2మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 30 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షం పడినట్లు తెలిపారు.

## పాడేరులో స్ట్రాంగ్ రూంల పరిశీలించిన అల్లూరి ఎస్పీ

పాడేరు, మే20, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా పాడేరు డిగ్రీక కళాశాలలో పాడేరు, అరకు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను సోమవారం పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలకు వేసిన షీల్డులను అలాగే స్ట్రాంగ్ రూంలకు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను క్షుణ్ణంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతా దళాల బందోబస్తును పరిశీలించి అక్కడ బలగాలకు ఎస్పీ పలు సూచనలు ఆదేశాలను జారీ చేసారు. అలాగే సిసి కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈయనతో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జీవీఎల్ వినతిపై స్పందించిన విదేశాంగశాఖ మంత్రి

7వ పేజీ తరువాయి..

హింస, దాడుల గురించి వచ్చిన వార్తల నేపథ్యంలో ఆ విద్యార్థులు వారి కుటుంబాలు ఆందోళనతో తమ భద్రత కోసం జీవీఎల్‌ను ఆర్థించిన నేపథ్యంలో జీవీఎల్ వెంటనే స్పందించి వెంటనే తగు చర్యకై ఉపక్రమించడం జరిగింది. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కేక్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని జీవీఎల్ మంత్రికి లేఖలో తెలియజేయగా బిష్కేక్‌లోని విద్యార్థుల రక్షణకు అవసరమైన తక్షణ చర్యలను ప్రారంభించమని భారత రాయబార కార్యాలయ అధికారులకు విదేశాంగ శాఖ మంత్రి తగు ఆదేశాలు జారీ చేశారు. అక్కడి విద్యార్థులు సురక్షితంగా ఉండటానికి లేదా తిరిగి రావడానికైనా తగు ఏర్పాట్లు కోరుతూ విదేశాంగ శాఖ జోక్యాన్ని జీవీఎల్ నరసింహారావు తన లేఖలో అభ్యర్థించారు. జీవీఎల్ అభ్యర్థనపై వెంటనే స్పందించిన డాక్టర్ ఎస్. జైశంకర్ కిర్గిజ్‌స్థాన్‌లోని భారతీయ విద్యార్థులకు భద్రత కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. త్వరితగతిన స్పందించిన సకాలంలో జోక్యం చేసుకున్నందుకు విదేశాంగ మంత్రికి జీవీఎల్ నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు జీవీఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## గంటాను కలిసిన టిఎన్‌టియుసి నేతలు

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

రాష్ట్ర టీఎన్‌టీయుసి ఆధ్వర్యంలో టెక్కలి నుంచి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర చేయడం జరిగింది. ఈ యాత్రలో వివిధ కార్మిక సంఘాలతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి , జోన్ వన్ ఇంచార్జి కోగంటి లెనిన్ బాబు నేతృత్వంలో అన్ని వర్గాల కార్మిక సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందించి మాజీ మంత్రి , భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న గంటా శ్రీనివాసరావు న కలిసి నివేదిక ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా టెక్కలి నుంచి కుప్పం వరకు కార్మిక సమస్యలు తెలుసుకోవడం కోసం ఒక బస్సు యాత్ర చేయడం అభినందనీయం అని అన్నారు. ఎన్నికలలో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఎన్‌డిఏ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని నాయకత్వాన్ని అభినందించారు కార్మిక సంక్షేమానికి మ్యానిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని మరికొన్నిటిని అధికారం రాగానే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు యువ నాయకుడు నారా లోకేష్ దృష్టిలో పెడతానని హామీ ఇచ్చారు. శ్రీధ్రాపెంటను ప్రభుత్వ రంగంలోనే కొనసాగే విధంగా కృషి చేస్తానని రాష్ట్రంలో ఉన్న అనార్గనైజ్డ్ సెక్టార్‌లో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం వారి పిల్లల అభివృద్ధి కోసం కార్మిక వర్గానికి దీర్ఘకాలికంగా ఉపయోగపడే అనేక ప్రయోజనాలను చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం అమలు చేసే విధంగా కృషి కార్మిక సంక్షేమానికి ఉపయోగపడే చంద్రన్న బీమా యోజన అన్నక్యాంటీన్ల పునరుద్ధరించే విధంగా రాబోయే చంద్రబాబునాయుడు నాయకత్వంలో వస్తున్న ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగోతు శివాజీ పొట్ల శ్రీనివాస్, ఎం కృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రగడ్డ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే వైసిపి దాడులు

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే వైసిపి దాడులకు పాల్పడుతోందని కూటమి గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు దాడి ఘాతుకులను అండగా నిలిచిన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు పైనా కేసులు నమోదుచేయడం విడ్డూరమని వీటిని ప్రచురించిన పత్రికలు, మీడియాపై కేసులు పెట్టడం దారుణమని ఆయన చెప్పారు. గతంలో తప్పుడు రాతలు రాసిన పత్రికపై ఏ కేసులు పెట్టారని ఆయనప్రశ్నించారు. ప్రజల్ని వర్గాలుగా వర్గాలుగా విభజించి కేసులు పెడుతున్నారని, మరో ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుధాకర్‌ను ఎమ్మెల్యే కార్యకర్త దాడిచేసారని ఒక పత్రికలో ఎమ్మెల్యేపై ఓటరు దాడిచేసారని తప్పుడు వార్తవచ్చిందని ఆయన అన్నారు. భాధితుల పక్షాన తాము ఉండకూడదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పోలీసులు వైసిపి ముసుగు తొలగించాలని ఆయన అన్నారు. ఎయులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న లావణ్యను గత వేధిస్తున్నారని, ఆమె తన భార్య కావడం వల్లే ఈ వేధింపులు అని పల్లాశ్రీనివాసరావు తెలిపారు. లావణ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని నోటీసులిచ్చారని వీటిపై శ్రీవాణిని కలిసి నోటీసులకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చామని తెలిపారు. గత ఎన్నికల్లోను లావణ్య రావాల్సిన ప్రమోషన్ కూడా ఆపేసారు, సస్పెన్షన్‌పై ఆమె న్యాయపోరాటం చేస్తోందని తెలిపారు. ఎయుని వైసిపి కార్యాలయంగా మార్చేసారని, ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రైవేట్ కాలేజీ కరస్పాండెంట్లతో సమావేశం పెట్టారని ఆయన ఆరోపించారు. ప్రసాదరెడ్డిపై వర్సిటీలను తీసుకోవడం ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరిశెట్టిశ్రీనివాసరావు, జిల్లా టిడిపి లీగల్‌సెల్ ప్రధానకార్యదర్శి పతివాడ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వకంగా మెలగండి.. గొడవలకు పోవద్దు..

### గ్రామస్తులకు సూచించిన సీఐ అంబటి..

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు ఎన్నడూ లేనివిధంగా నక్కపల్లి మండలంలో ప్రశాంతంగా జరగడానికి గల కారణం పూర్తిస్థాయిలో ప్రజలు అటు పోలింగ్ సిబ్బందికి ఇటు పోలీసులకు సహకరించిన విధంగా అందరూ అదే స్ఫూర్తితో ఎన్నికల ఫలితాలు వచ్చే నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి తగాదాలకు కక్షలకు పోవద్దని సీఐ అంబటి విజయకుమార్ సూచించారు. మండలంలోని వేంపాడు, చిన్న దొడ్డి గళ్ళు గ్రామంలో జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు నర్సీపట్నం ఎస్పి ఆధ్వర్యంలో గ్రామస్తులకు పలు విషయాలను తెలియజేశారు. అన్ని గ్రామాల్లో 144 సెక్షన్‌తోపాటు సిఆర్పిసి సెక్షన్ 30 అమలులో ఉందని దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. గ్రామాల్లో షాపులు వద్ద గాని రచ్చబండల వద్ద గాని లేక ఇతర బహిరంగ ప్రదేశాల్లో గుమ్మ గూడి ఉండకూడదని అలా ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని, దీన్ని గమనించి చట్టాన్ని గౌరవించి స్నేహపూర్వకమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ఫలితాలు వచ్చిన తర్వాత వచ్చిన అనంతరం కూడా మెలగాలని సూచించారు. గ్రామాల్లో సంబరాలు పేరుమీద ఊరేగింపులు ర్యాలీలు వంటివి నిర్వహించరాదని, ప్రధానంగా బాణా సంచ కాల్చరాదని ఈ నిబంధనలను ఉల్లంఘిం చరాదని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు నడవాలని ఎటువంటి తగాదాలకు పోవద్దని ప్రధానంగా యువకులు దృష్టిలో పెట్టుకోవాలని అసాంఘిక కార్యకలాపాల వద్దకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ప్రత్యేక నిఘాతో పనిచేస్తున్నామని అన్నారు. చిన్నచిన్న తగాదాలకు పోయి కేసులు జోలికి వెళ్ళవద్దని, అలా వెళ్లడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సహకరించాలని అన్నారు.

## కౌంటింగ్ రోజున సమావేశాలు ర్యాలీలు నిషేధం

### ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ముందస్తు అనుమతి అవసరం

యలమంచిలి, మే 20, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో టౌన్ పోలీసులు మైక్ ద్వారా అనౌన్స్‌మెంట్ నిర్వహించారు. కౌంటింగ్ రోజు వరకు పట్టణంలోని ప్రచారాలు సమావేశాలు నిర్వహించరాదని ఎవరైనా నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. సిబ్బంది ద్వారా ప్రతి వార్డులోని మైక్ ద్వారా అవగాహన కల్పించారు. కౌంటింగ్ జరిగే రోజు పోలీస్‌యాక్ట్ అమల్లో ఉంటుందని అందరూ గమనించాలని కోరారు.

## స్ట్రాంగ్ రూమ్స్ ఏరియా నుండి రెండు కిలోమీటర్ల పరిధిలో రెడ్ జోన్‌గా అమలు

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

స్ట్రాంగ్ రూమ్స్ ఏరియా నుండి రెండు కిలోమీటర్ల పరిదిలో రెడ్ జోన్‌గా అమలుచేస్తున్నట్టు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ నగర వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఈ.వి.ఎం. బాక్స్‌లను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల నందు స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటుచేసి భద్రపరిచినట్టు పేర్కొన్నారు. కావున సదరు ఏరియా నుండి చుట్టు పక్కల రెండు కిలోమీటర్ల పరిధి వరకు రెడ్ జోన్ (నో ఫ్లయింగ్ జోన్) గా ప్రకటించడం అయినదని తెలిపారు. కావున సదరు రెడ్ జోన్ ప్రాంతంలో డ్రోన్స్ గాని, బెలూన్స్ గాని ఎగరవేయుట నిషేధించడమైనదన్నారు. దీనిని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ తెలిపారు.

## వైఎస్సార్ ఘాట్‌ని సందర్శించి నివాళులర్పించిన ఇల్లాపు

భీమునిపట్నం, మే 20, ప్రభాతవార్త



విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్మృతి ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్శనలో ఆయన వెంట గొట్టిపల్లి పంచాయితీ వైసిపి యువ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆంధ్రా ప్రిన్సెస్‌గా చిన్నారి చిహ్నిక

గాజువాక, మే 20, ప్రభాతవార్త



గాజువాక ప్రాంతానికి చెందిన ఏడేళ్ల బాలిక చిహ్నిక జాతీయ స్థాయి మోడలింగ్ పోటీల్లో విజేతగా నిలిచింది. స్థానిక ఉడాకాలనీకి చెందిన రాజేశ్ కుమార్, హారిక దంపతుల కుమార్తె చిహ్నిక తొలినాళ్ళ నుంచే కరాటే, వెస్ట్రన్ డ్యాన్స్, స్పెల్ బి, శ్లోకాలను చెప్పటం వంటి అంశాలపై శ్రద్ధ కనపరచటంతో తల్లిదండ్రులు ఆ దిశగా చిన్నారిని ప్రోత్సహించారు. ఇప్పటికే అనేక పోటీలలో పాల్గొని కరాటే కిక్కులు, వెస్ట్రన్ డ్యాన్సు స్టెప్పులతో పాటు హొయలొలికే అభినయంతో అదరగొట్టిన చిన్నారి అన్ని రంగాలలోనూ అనేక బహుమతులను కైవసం చేసుకుంది. అందులో బాగంగా ఇటీవల కేరళలో జరిగిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ కార్యక్రమంలోనూ సత్తా చాటి మొదటి స్థానంలో ప్రిన్సెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా నిలిచింది. ఓ ప్రయివేటు పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న చిహ్నిక జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించటంతో పాటుగా అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో అన్ని వర్గాల నుంచీ చిన్నారికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగా వైజాగ్ ఫర్ యూ అంటూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల నిర్వహణలో చురుగ్గా ఉండే డాక్టర్ అట్టాడ అవినాష్ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించి భరోసా లిటిల్ హగ్స్ నిరాధార పిల్లల ఆశ్రమంలో పిల్లలమధ్య విజ యోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరూ తమ ఉద్యోగ బాధ్యతలలో తలమునకలై ఉన్నా చిన్నారిలోని ప్రతిభను ప్రోత్సహించడాన్ని స్థానికులు అభినందించారు.

## పుస్తక పఠనం నూతన ఆలోచనలకు దారి తీస్తుంది

గాజువాక, మే 20, ప్రభాతవార్త



పుస్తక పఠనం వల్ల మెరుగైన ఆలోచనలు వస్తాయని, ఊహాశక్తి పెరుగుతుందని ప్రముఖ రచయిత కె.సత్తిరాజు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా సోమవారం ఆయన ముఖ్య ప్రసంగం చేస్తూ పుస్తకాలను చదవడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మనస్సుకు ఉల్లాసం, ఉత్తేజం కలుగుతుందని అన్నారు. కొన్ని పుస్తకాలు చైతన్యాన్ని కలిగిస్తాయని, సమాజ సేవకు అంకితం అయ్యేలా చేస్తాయని అన్నారు. చిన్న వయసు నుండి నీతి కథలను చదవడం, ప్రముఖుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ మాట్లాడుతూ మల్కాపురం శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు ప్రత్యేక పుస్తకాలు ఉన్నాయని, వాటిని చిన్నారులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశం లో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మద్యపానం, మత్తు పదార్థాల వాడకం వల్ల అనేక నష్టాలు వున్నాయని అన్నారు. సమాజం లోని అత్యాచారాలకు, రోడ్డు ప్రమాదాలకు, దోపిడీ, దొంగతనాలకు, శాంతి భద్రతలు లేకపోవడానికి, కుటుంబం, సమాజం ఆర్థికంగా వెనుకబడ్డానికి మద్యపాన వినియోగం ప్రధాన కారణం అని ఆమె అన్నారు. అనంతరం మత్తు పదార్థాల వినియోగంపై చర్చా కార్యక్రమం జరిగింది. విద్యార్థులు సంజన, సునీత, సమత, జ్యోతిర్మయి తమ అభిప్రాయాలను తెలిపారు. 12సం.ల లోపు చిన్నారులు నీతి కథలను చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## వైసీపీ దౌర్జన్యాలను పోలీసులు అరికట్టాలి : రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగ జగదీష్

అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారన్న అక్కసుతో విశాఖపట్నంలో వైకాపా మూకలు దాడికి తెగబడం దుర్మార్గమైన సంస్కృతి అని ప్రశాంతమైన విశాఖపట్నంలో రక్తపాతం సృష్టించడం ఇది ముమ్మాటికీ పోలీసుల అసమర్థ చర్యాన్ని ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ మండిపడ్డారు. ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 49వ వార్డులో బర్మా క్యాంప్ కాలనీలో సుంకర ధనలక్ష్మి తన కుమార్తెలు నూకరత్నం రమ్య కుమారుడు కలిసి చంద్రబాబు నాయుడు హయాంలో ఇచ్చిన ఇంట్లో ఉంటున్నారు. ఎన్నికల ముందు రోజు వైకాపా నాయకులు వీరి ఇంటికి వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఒత్తిడి చేశారని ధనలక్ష్మి దానికి నిరాకరించిందని మేము టిడిపికే ఓటు వేస్తామని వాళ్ళు తేల్చి చెప్పడం వలన వైకాపా మూకలో వారిపై దాడి చేయడంపై దానిని తీవ్రంగా తెలుగుదేశం పార్టీ తరపున ఖండిస్తున్నామని నాగ జగదీష్ అన్నారు. కేవలం ఓటమి భయంతో వైకాపా గుండాలు అక్కసుతో తెలుగుదేశం వారిపై మొకుమ్మడి దాడులు చేయడం ప్రజాస్వామ్యమని ప్రశాంతమైన విశాఖ నగరంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పటికైనా మేల్కొని రౌడీ మూకలపై ముందస్తు బైండ్రోవర్ చేయవలసిందిగా పోలీస్ యంత్రాంగాన్ని నాగ జగదీష్ డిమాండ్ చేశారు రాష్ట్ర చరిత్రలో పోలీస్ శాఖపై సిట్టును వేయడం పోలీసు శాఖకు మాయని మచ్చని జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే బాబర్, రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశి, జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ, కసింకోట మండలం విస్సన్నపేట మాజీ సర్పంచ్ సిద్దిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఇసుక ర్యాంపులు పరిశీలన..

ఎటపాక, మే 20, ప్రభాతవార్త

ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్ విజయ సునీత సోమవారం ఎటపాక మండలంలో పర్యటించారు. మండలంలోని గొమ్ముకోతగుడెం, గోమ్ము కోయాగుడెం, నారాయణ పేట, గుండాల, కన్నాయి గూడెం రీచ్‌లను పరిశీలించారు. వాటిలో గొమ్ము కొత్తగూడెం, గుండాల ఇసుక ర్యాంపులను సిద్ధం చేశారు. అర్హులైన గిరిజనులు వారు సొసైటి ద్వారా ఈ రీచ్లను నడపవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కటిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.శేఖర్, డిప్యూటీ తహశీల్దాల్ దార్ పృధ్వీ, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాలపై సంయమనం పాటించండి

### -ఎస్సై శ్రీనివాస్

కూనవరం, మే 20, ప్రభాతవార్త



ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4వ తేదీ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలని కూనవరం ఎస్సై శ్రీనివాస్ కోరారు. సోమవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాజకీయ పార్టీల నాయకులతోనూ, కార్యకర్తలతోనూ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజున విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాకాల్పులు జరపకూడదని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండలంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలందరూ సహకరించాలని కోరారు. అలాగే మండలంలో ఎవరూ సీసాలతో పెట్రోల్ అమ్మరాదని మరియు బాణా సంచా సామాగ్రి కలిగి ఉండరాదని కూడా పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలియజేయడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కాంబోడియాలో విశాఖ యువత నరకయాతన

### అధికజీతం, కమీషన్‌ను ఆశచూపడంతో మోసపోయారు -వచ్చిన కమీషన్ మొత్తం అక్కడే ఖర్చుపెట్టిస్తారు -భారతీయల ద్వారా భారతీయులే మోసపోయేలా చేస్తున్నారు

విశాఖపట్నం, మే 19 ప్రభాతవార్త



ఉద్యోగం సంపాదించాలి.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కుటుంబాన్ని పోషించుకోవాలి అని ఏజెంట్లును ఆశ్రయిస్తూంటారు. అయితే ఈ ఏజెంట్ల కాసులకు కక్కుర్తి పడి వీరి జీవితాలతో ఆడుకుంటున్నారు. ఏజెంట్లు ను నమ్మిన యువత సైబర్‌నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు. వారు పెట్టే నరకయాతన అనుభవిస్తూ మగ్గిపోతున్నారు. కాంబోడియాలోని చైనా దేశీయుల గుప్పిట్లో బలైపోతున్న విశాక యువకుల కష్టాలు పోలీసులు విచారణలో వెలుగులోకి వచ్చాయి. ఆ సంస్థ యాజమాన్యాల బారి నుంచి తప్పించుకొచ్చి ఒకరు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వివరాలు రాబట్టారు. తెలుగురాష్ట్రాల నుంచి వెళ్లిన దాదాపు 150 మంది వారి బారినపడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. యువకులు పడుతున్న బాధలను సీపీ రవిశంకర్ శనివారం వివరించారు. బాధితుల్లో మహిళలు కూడా ఉన్నట్లు సమాచారం. బ్యాంకాక్ లో ఆకర్షణీయ జీతం, ఏసీ గదుల్లో , కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయటమే అని తీయని మాటలు చెప్పిన ఏజెంట్లే ఈ మానవ అక్రమ రవాణాలో కీలక వ్యక్తులు వారి మాటలు నమ్మిన నిరుద్యోగులను ముందుగా బ్యాంకాక్ తీసుకువెళతారు. బాధితులకు విమాన టికెట్లు, ట్రావెల్ ఇన్సూరెన్స్ ,హోటల్ బుకింగ్, పాసుపోర్టు సదుపాయాలతోపాటు కొంత నగదు సహకూరుస్తారు. బ్యాంకాక్ ఏజెంట్లుకు అప్పగించే వరకే వీరి పని అక్కడి ఏజెంట్ ట్రావెల్ వీసా ద్వారా నెల రోజుల నిమిత్తం టూరిస్టు వీసా తీసుకుంటారు. ఎలాంటి అనుమానం లేకుండా కంపెనీ తరుపున కారు కూడా సమకూరుస్తారు. ఆ తర్వాత వీరిని కాంబోడియాలోని చైనా సంస్థలకు అప్పగిస్తారు. అక్కడ వీరి నైపుణ్యత ప్రకారం ఏడాది పాటు ఒప్పందం రాయించుకుంటారు. అలాగే 400 డాలర్లకు స్యూరిటీ తీసుకుంటారు. తిరిగి వెళ్లాలంటే ఆ 400 డాలర్లను చెల్లించాల్సి ఉంటుంది. ఆ అవకాశాన్ని మోసగాళ్లు వీరికి ఇవ్వరు. ఎందుకుంటే ముందుగా చెప్పినంత జీతం ఇవ్వరు. వారి చెప్పిన రీతిలో సైబర్ మోసాలకు పాల్పడితేనే భోజనం పెడతారు. మరో వైపు పలు రకాల వ్యసనాలకు బానిసలుగా మార్చేస్తారు. నిరుద్యోగులను కాంబోడియాలోని చైనా కంపెనీ ప్రతినిధులు తమ వెంట తీసుకువెళ్లి ముందుగా చీకటి గదుల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేస్తారు. వారు చెప్పినట్లు వినకపోతే పలు రకాలుగా హింసిస్తారు. కనీసం తాగునీరు, భోజనం అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తారు. చివరికి చెప్పినట్లు చేస్తామనే స్థాయికి తెస్తారు. అఅ దరిలో వచ్చిన వారికి శిక్షణ ఇచ్చి భారతీయులపై సైబర్‌మోసాల వల విసురుతారు. వీరి నైపుణ్యం ప్రకారం దోచిన సొమ్ములో ఒక శాతం మాత్రమే కమీషన్‌గా ఇస్తారు. వీరి ద్వారా జాబ్‌స్కామ్ , ట్రేడింగ్ ఇన్వెస్టిమెంట్, ఫెడెక్స్ టాస్క్‌గేమ్స్, ఫేక్ ఫేస్‌బుక్ సృష్టించడం హనీ ట్రాప్ వంటి నేరాలను చేయిస్తారు. భారతీయల ద్వారా భారతీయులే మోసపోయేలా చేస్తున్నారు.న ఒకసారి వీరి వలలోచిక్కితే బయటకు రావటం కష్టమని పోలీసులు చెబుతున్నారు. ప్రధానంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం , అనంతపురం , పలాస, తుని, అనకాపల్లి, తెలంగాణ, కోల్‌కతా కుచెందిన బాధితులు పెద్ద సంఖ్యలో కాంబోడియా లో ఉన్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

### ఫెడెక్స్ కొరియర్ మోసం పై 12 కేసులు నమోదు ..

సైబర్ మోసగాళ్లు ఫెడెక్స్ కొరియర్ పేరిట పలు మోసాలకు పాల్పడుతున్నారని ఇప్పటి వరకు నగర పరిధిలో 12 కేసులు నమోదయ్యాయని నగర పోలీసుకమిషనర్ రవిశంకర్ వెల్లడించారు. ఇప్పటి వరకు 12 కేసులు బాధితులు రూ5.93 కోట్ల మేర నష్టపోయారన్నారు. బాధితులు సకాంలో స్పందించి 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయటం తో రూ1.04 కోట్ల మేర నగదును వేరే ఖతాలకు వెళ్లకుండా అడ్డుకున్నామన్నారు. ఇటీవల కాలంలోల ఈ తరహ్యా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఫెడెక్స్ కొరియర్ పార్సిల్‌లో నిషేదిత వస్తువలు ఉన్నాయని ,బెదిరింపులకు పాల్పడుతూ వారి నుంచి నగదును దోచుకుంటారని అందువల్ల ప్రజలంతా ఈ తరహా ఫోన్లుక స్పందించవద్దని కోరారు. బీ బర్మాకాలనీకి సంబంధించి రెండు కుటుంబాల మధ్య జరిగిన గడవపై డీసీప స్థాయి అధికారితో విచారణ జరిపిస్తున్నామని సీపీ రవిశంకర్ తెలిపారు.

## 200 మందికి రాగిజావ పంపిణీ

జగదాంబ, మే 20, ప్రభాతవార్త



స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు రాగిజావను పంపిణిచేసారు. ప్రతి వేసవికాలంలో రాగిజావా, మజ్జిగ పంపిణి చేసినట్టు సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా బాటసారులకు ఉపశమనం కోసం పోషక విలువలతో కూడిన రాగిజావను అందచేసారు. మొబైల్‌చలివేంద్రాల ద్వారా కూడా రాగిజావను, మజ్జిగలను పంపిణిచేస్తున్నామని, ఇంకా 30రోజు వరకు ఈ రాగిజావ పంపిణి కార్య క్రమం కొనసాగుతుందని సూరాడ అప్పారావు తెలిపారు. ఈ రాగిజావ పంపిణికి సహకారం అందించిన వారు సంస్థసభ్యులు డి.లక్ష్మణ్,టి.కృష్ణ పాల్గొన్నారు.

## పలు రైళ్లు రద్దు ...

విశాఖపట్నం, మే 20 ప్రభాతవార్త

పలు రైళ్లను రద్దు చేస్తున్నాట్లు సీనియర్ డివిజనల్ సమర్షియల్ మేనేజర్ కె.సన్‌దీప్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ డివిజన్‌లో పలు ప్రాంతాలలో సేఫ్టీవర్క్ లు జరగడంతో ఈ నెల 27 నుండి జూన్ 23 వరకు పలు రైళ్ల రాకపోకలను నిలిపి వేస్తూన్నామని తెలియజేశారు. రైలు నెంబరు (17219,17220) మచిలీపట్నం -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ మచిలీపట్నం ఈనెల 27 నుండి జూన్ 22 వతేదీ వరకు రద్దు చేస్తున్నారు. రైలు నెంబరు (17239,17240) గుంటూరు-విశాఖపట్టం సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుండి జూన్ 22 వరకు రద్దు చేశారు. రైలు నెంబరు (17243-17244) రాయగడ-గుంటూరు-రాయగడ ఈ నెల 28నుండి జూన్ 23 వరకు రద్దు చేశారు. రైలు నెంబరు (22701- 22702) గుంటూరు- విశాఖపట్నం- గుంటూరు డబుల్ డెకెన్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27 నుండి జూన్ 22 వరకు రద్దు చేశారు. రైలు నెంబరు (22708-22707) విశాఖపట్నం - తిరుపతి డబుల్ డెకెన్ ఈ నెల 28 నుండి జూన్23 వరకు రద్దు చేశారు. రైలు నెంబరు (07466-07467) విశాఖపట్నం- రాజమండ్రి -విశాఖపట్నం మెనూ పాసింజర్ ఈ నెల 27 నుండి జూన్ 23 వరకు రద్దు చేసినట్లు వివరించారు ప్రయాణికులు ఈ అసౌకర్యాలను గుర్తించాలని ఆయన కోరారు.

## వరాహలక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఏపీ జెన్‌కో ఎండీ

విశాఖపట్నం, మే 20 ప్రభాతవార్త



శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామిని ఏపీజెన్‌కో ఎండీ జేఎండీ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆయల సహకార నిర్వాహణాధికారి నక్క ఆనందకుమార్ వేద పండితులు నాదస్వర వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనము స్వామివారి దర్శనము ఆనంతరము వేదపండితుడిచే వేద ఆశీర్వచనం ఇచ్చి ఆలయ సహాయకార్యనిర్వాహ అధికారి స్వామివారి శేషవస్త్రములు , ప్రసాదములు అందజేశారు.

## ఘనంగా సుందరయ్యకు ఘననివాళి

జగదాంబ, మే 20, ప్రభాతవార్త



ప్రముఖ కార్మిక నాయకుడు సుందరయ్య వర్థంతి సందర్భంగా నెలరోజులపాటు సభలో వాడవాడలో జరపాలని నిలుపుమేరకు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు పందిమెట్ట జంక్షన్లో కె.మణి ఆధ్వర్యంలో బి.సత్యవతి అధ్యక్షతన సుందరయ్య చిత్రపటానికి సీనియర్ మహిళా కార్యకర్త బి.సూరమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలబాలికలు దేశభక్తి గీతాన్ని ఆలపించారు. ఈకార్యక్రమానికి పెద్ద మొత్తంలో మహిళా సంఘ నేతలు , మహిళలు బాలబాలికలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

**-మంత్రి శ్యామ్‌ప్రసాద్ పిలుపు**




విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

మానవ హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్టు డిఎస్ఎన్ఎల్‌యూ ఫస్ట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై సత్యనారాయణ తెలిపా రు.సోమవారం రామ్‌నగర్‌లోని మానవ హ క్కుల కౌన్సిల్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు కాలుష్య నియంత్రణ మండలి సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ప్రజలకు తెలియజేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జిల్లా అధికారు యంత్రాంగంతో పాటు జీవీఎంసీ పలు పార్శ్వపరిశ్రమల నుంచి వచ్చే కాలుష్య నియంత్రణపై ప్రజల్లోకి అవగాహన కల్పిస్తున్నామన్నారు. మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం విశాఖ ఫార్మాసెంటర్ కారణంగా పర్యావరణ కాలుష్యంతో నిండి పోతుందని ప్రతి ప్రాంతంలోని సహజ వనరులైన గెడ్డలు కాలువలు తదితర వాటిని కాపాడు కోవాల న్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను పక్కగా అమలుచేసే క్రమంలో మానవ హక్కుల కౌన్సిల్ కూడా భాగస్వామ్యం అయి ప్రజా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూని వర్సిటీ గాంధీయన్ విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.సీతామాణిక్యం ఈ క్రింద అంశాలు స్వచ్ఛ భారత్ అనుభ వంతో రూపొందించారన్నారు. దశల వారీగా చేపట్టే ఈ అవగాహన కార్య క్రమాలకు సంబంధించిన పోస్టర్‌లను మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు ఎస్ వి రమణ, పైడిరాజురెడ్డి, ఎన్ అప్పారావు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలలో ఎరువులను అందుబాటులో ఉంచాలి

ఆనందపురం, మే 20, ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులను అందు బాటులో ఉంచాలని ఏపీ మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి శేఖర్‌బాబు ఆదేశించారు. ఆయన సోమవారం మండలంలోని బోని పద్మనాభం మండలంలోని మద్ది రైతు భరోసా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ గ్రామ సచివాల యాలలో ఉన్న వ్యవసాయ గోదాములతోపాటు ఎరువులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఎరువుల పంపిణీలో జాప్యాన్ని నివారించడానికి ప్రతి రైతు భరోసా కేంద్రంలో కనీసం 22 టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచాలని నిర్దేశించారు. ఈసందర్భంగా మద్ది గ్రామ రైతులు మాట్లాడుతూ తాము పండించిన మొక్క జొన్న బోడి పంటలను సకాలంలో కొనుగోలు చేయాలని కొంత పంట అమ్మిన తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని శేఖర్ బాబు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈసంద ర్భంగా ఆయన వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు కలిసి పంటలు కొనుగోలు క్యాలెండర్ ను ముందుగానే తయారు చేయాలన్నారు. కనీసం 15రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె అప్పలస్వామి భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకుడు బి విజయప్రసాద్, మార్క్ ఫెడ్ డిఎంకె రమేష్, ఆనందపురం వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్యా రత్నప్రభ పాల్గొన్నారు.

# ఇంద్రధనస్సు..ప్రకృతిసొగసు..పులకరించె'మనస్సు'

**ఆసక్తిగా తిలకించిన మండలకేంద్ర రాజేంద్రపాలెంవాసులు**



కొయ్యూరు, మే20, ప్రభాతవార్త

'ఇంద్రధనస్సు చీరకట్టి.చంద్రవదన చేరవస్తే, చుక్కలకే కులుకొచ్చిందంటా, సూర్యడికే కునుకొచ్చిందంట' అని ఓ సినీగేయరచయిత చెప్పిన చందంగా సోమవారం సాయంత్ర సంధ్యాసమయవేళలో మండలకేంద్రమైన రాజేంద్రపాలెం ప్రజలకు ఆకాశంలో దర్శనమిచ్చిన ఇందధనస్సు కనువిందు చేసింది. అందరూ ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతిసొగసు, ఇంద్రధనస్సు, పులకరించె మనస్సు అంటూ మురిసిపోయారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో ఇటువంటి దృశ్యం ఆకాశంలో దర్శనమి చ్చిన దాఖలాలు లేకపోవడంతో ఎన్నో ఏళ్లకు కనిపించిన అరుదైన ఈ దృశ్యాన్ని చూపరులు తమ చేతిలోని సెల్‌కెమెరాల్లో బంధించి, పలువురికి వాట్సాప్‌ల ద్వారా పంపించి ఆనందాన్ని పంచుకున్నారు.

# పందులు పాయె..పశువులు వంతొచ్చె..!

**'దాణా'లేక,పచ్చికబయళ్లు కానరాక చెత్తకుప్పలే దిక్కు?**

కొయ్యూరు, మే20, ప్రభాతవార్త



రైతులు దాణా అందించక, అలాగని గతంలో లాగ పచ్చికబయళ్లులేక తెల్లని పాలిచ్చే పశువులు చెత్తకుప్పల'పాలు'వుతున్నాయి. ఆలోచి ంచే హృదయాలను విచాకరంగా మార్చే ఈ దృశ్యం మండలకేంద్రమైన రాజేంద్ర పాలెంలో చోటుచే సుకుంది. ఒకప్పుడు చెత్తకుప్పలులో పందులు, కుక్కలు కనిపించేవి. కాని ఇప్పుడు అందుకు భిన్నంగా అవే చెత్తకుప్పల్లో ఎద్దులు, ఆవులు, గేదెలు దర్శనమిస్తూ ప్లాస్టిక్‌సంచులను, మనం తినిపారేసిన కాగితపు విస్తరు ఆకులను నము లుతూ కడుపునింపుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అవి చెత్తలో చెత్తతిని వచ్చి ఇచ్చిన తెల్లని పాలను మాత్రం రూ.వేలకు విక్రయించుకుంటున్న వాటి యజమాని మాత్రం వాటికి రూపాయలు వెచ్చించి సరైన దాణాను అందించడానికి వెనకాడుతున్నాడు. దీనితో పాలిచ్చే పశువులు ఆకలితీర్చుకోవడానికి చెత్తకుప్పల్లో పందులతోనూ, కుక్కలతోనూ తిండికి పోటీపడాల్సిన దయనీయ పరిస్థితి చోటుచేసుకుంటోంది.

# టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధవంతి..!

**నివాళులు అర్పించిన గొంతిన శ్రీనివాస రావు**



కశింకోట మే 20 ప్రభాతవార్త

మండలంలోని సోమవారం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతనిధి సోమవారం సర్పంచ్ గొంతిన శ్రీనువాస రావు ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయో ధుడు రాజనీతిజ్ఞుడు ఆంధ్ర కేసరి టంగు టూరి ప్రకాశం పంతులు వర్ధంతి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముందు గా శ్రీనువాసరావు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి వివాళులు అర్పించారు .శ్రీనివాసరావు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఒక భారతీయ న్యాయనిపునులు,రాజకీయ నాయకులు,సంఘ సంస్కర్త,వలసవాద వ్యతిరేక భారతీయవాది,మద్రాస్ ప్రెసిడెన్సీకి ప్రధానమంత్రిగా పనిచేశారు.తదనంతరం భాషా పరంగా మద్రాస్ రాష్ట్ర విభజన ద్వారా ఏర్పడిన పూర్వ ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయ్యారు.స్వతంత్ర సమరయోధుడు పేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని 1940-50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తులలో టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిన్న ఈ యొక్క పాత్ర పోషించారు.మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండె నుంచి ఆంధ్ర కేశరి అని పొందారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన చిరంజీవి,మాజీ సర్పంచ్ కర్రి దుర్గనాయుడు,మండలం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూక నాయుడు,ముద్రగడ జగదీష్,మండల కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను,పాల సంఘం అధ్యక్షులు పప్పల అప్పారావు,నారిపల్లి ప్రసాద్ కుమార్,గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ



విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ వైద్య శిబిరం సీరత్ కమిటీ నిర్వహించడం అభినందనీయమని ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. ఈమేరకు స్థానిక దొండపర్తి లోని సింకా గ్రాండ్ హోటల్లో సీరత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత (ఖత్నా ) సున్తీ వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు సీరత్‌కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ పిల్లలకు ఉచితంగా సున్తీ (ఖత్నా) కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈసందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ సుమారు 250 మంది పేద ముస్లిం పిల్లలకు ఉచిత సున్తీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం ఇస్లామిక్ ధర్మంతో ఈకార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇందుకోసం అనుభవిజ్ఞులైన వైద్యులైన డాక్టర్ మౌలాలి వారిచే ఈ ఉచిత వైద్య శిబిరం చేపట్టామన్నారు వైసీపీ మైనార్టీ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐహెచ్ ఫారూఖీ కమిటీ కార్యదర్శి జనాబ్ మెహబూబ్ షరీఫ్, కోశాధికారి ముస్తాక్ అహ్మద్,వ్యవస్థాపకులు షబ్బీర్,మహమ్మద్ రఫీ, మునీర్ ఖాన్, అబ్దుల్ ఆసీఫ్ అహమ్మద్‌అలీ, అబ్దుల్ మునీర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత షేక్ బాబ్జి పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులకు అటవీ అనుమతులు జాప్యం

**మూడొంతులు రహదారి పూర్తి**




రాజవొమ్మంగి, మే 20 ప్రభాతవార్త

జాతీయ రహదారి పనులకు అటవీశాఖ ఉన్నతస్థాయి అనుమతులు వస్తే మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. రంపచోడవర ంమండలం ఐపోలవరం మండలం నుండి కొయ్యూరు మండలం కాకరపాడు వరకూ 70. 12 కి.మీ, జాతీయ రహదారి 516 ఈపనులను గతేడాదిజనవరి 25 తేదీన పనులను ప్రారంబించినట్లు ఏఇ చక్రవర్తి తెలిపారు. రూ.568.12 కోట్లులో రూ.304కోట్లు చేసే పని విలువ అని అన్నారు.అటవీ అభ్యంతరాలు వలన అడ్డతీగల, పాపంపేట, జెడ్డంగి, సూరంపాలెం వంటి ఐదు ప్రాం తాల్లో అటవీ అభ్యంతరాలు వలన అక్కడ పనులు ఆగిపోయాయి. 6 కి.మీ అటవీప్రాంతానికి ప్రత్యా మ్నాయంగా అడ్డతీగల రేంజ్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ బోనంగిపాలెం ప్రాంత ంలో 18.22 హెక్టార్లు అడవులను ఇవ్వడానికి ఏర్పాటు జరిగాయన్నారు. ఈప్రాంతంలో అడవుల్లో వనా లు పెంపుదలకు టెండరు నిధులు వెచ్చించాల్సి ఉందన్నారు. ఈపనులకు అనుమతులు రావాలన్నారు. రంపచోడవరం, గంగవరం మండలాల్లో జాతీయ రహదారి ప్రక్కనే విద్యుత్‌స్థంబాలు మార్పు జరిగిం దన్నారు. అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో విద్యుత్ స్థంబాలు, లైన్లు మార్పు అంచెలంచెలుగా జరుగుతుందన్నారు. ఐ.పోలవరం నుండి కాకరపాడు వరకూ జాతీయ రహదారి పనుల మధ్యలో 197 ప్రాంతాల్లో కల్వర్టులు, వంతెనల పనులు పూర్తి కావాలన్నారు. భూసేకరణకు రూ.41 కోట్లుకు రూ.31 కోట్లు సంబందిత లబ్ధిదారులకు చెల్లింపులు జరిగాయని చక్రవర్తి వెల్లడించారు. 51 కి.మీ బిటి రహదారి పూర్తిఅయ్యిందన్నారు. 2025సం. జనవరికి రహదారి నిర్మాణపనులు పూర్తి అవ్వాల్సి ఉందన్నారు.

# చీడిపాలెంలో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త




లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల చీడిపాలెం గ్రామంలో సోమవారం 104 వైద్యశిబిరం జరిగింది. పిహెచ్‌సి డా.నాగార్జున 38 మందికి వైద్యపరీక్షలనుచేసి మందులను ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలుపై డా.నాగార్జున అవగాహన కల్పించారు. ప్రసవానికి ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి మెరుగైన వైద్యసేవలను పొందాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం తల్లిబిడ్డ సురక్షితమన్నారు. డా.నాగార్జున, 104 డిఇఒ శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు సుభద్ర, సత్యవతి, పాల్గొని వైద్యసేవలకు సహకారాన్ని అందించారు.

# జెడ్డంగిలో కుండపోతగా వర్షం




రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త

సోమవారం సాయంత్రం మండలంలో పలుప్రాంతాల్లో వర్షం కురిసింది. జెడ్డంగిలో కుండపోతగా వర్షం కురిసి రోడ్లపై వర్షపునీరు పారింది. వేసవిలో ఎండతీవ్రత నుండి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. మెట్టసాగు పనులకు ఈవర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు. పశువులకు పశుగ్రాసం సమస్య రాకుండా వర్షం దోహదపడుతుంది.

# ఇకపై ప్రైవేట్‌గా డ్రైవింగ్ లైసెన్స్..

**కొత్త రూల్స్ జూన్ 1వ తేదీనుండి కొత్త నిబంధనలు జారీ చేసిన కేంద్రం ఇకపై ఆర్టీవో కార్యాలయాల చుట్టూ తిరిగే కష్టాలు తప్పినట్టే శిక్షణ ఇచ్చే సంస్థకు మూడెకరాల స్థలం తప్పనిసరి థియరీ, ప్రాక్టికల్ రూపంలో శిక్షణ**




విశాఖపట్నం,మే 20 ప్రభాతవార్త

డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే ఆర్టీవో కార్యాలయం చుట్టూ స్లాట్ బుక్‌చేసుకొని ,హాజరై.రకరకాల ఎంక్వయిరీలు పూర్తయితే తప్పలైసెన్స్ పొందలేము. అయితే కేంద్రం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువస్తోంది. జూన్1 నుంచి ఈ కొత్త రూల్స్ అమలు కానున్నాయి. ప్రైవేట్ గానూ డ్రైవింగ్ లైసెన్సు పొందేందుకు అవకాశం కల్పిస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఇకవీదట ఆర్టీవో ఆఫీస్‌కి డ్రైవింగ్ టెస్ట్ అటెండ్ అవ్వాల్సిన అవసరం లేదు. త్వరలో రానున్న కొత్త రూల్స్‌తో ప్రైవేట్ సంస్థలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఇకమీదట ఆర్టీవో ఆఫీస్‌కి డ్రైవింగ్ టెస్టు అటెండ్ అవ్వాల్సిన అవసరం లేదు. త్వరలో రానున్న కొత్త రూల్స్‌తో ప్రైవేట్ సంస్థలు కూడా డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేయవచ్చు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్‌ను జారీ చేసింది. జూన్1 నుండే ఈ రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఫోర్ వీలర్ టెస్ట్ నిర్వహించాలంటే ప్రైవేట్ డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్‌కు కచ్చితంగా మూడు ఎకరాల స్థలం ఉండాలి. రూల్స్‌కి అనుగుణంగా టెస్ట్ నిర్వహించేందుకు కావలసిన అన్ని సదుపాయాలు ఉండాలి. డ్రైవింగ్ ట్రైనింగ ఇచ్చేవారు కచ్చితంగా హైస్కూల్ విద్యను పూర్తి చేసుకుని డ్రైవింగ్లో దాదాపు ఐదు సంవత్సరాల అనుభవం ఉండేతీరాలి. వీరికి బయోమెట్రిక్ ఐటిపై ప్రాథమిక అవగాహన కూడా ఉండాలి. రూల్స్ ప్రకారం అన్ని క్వాలిఫికేషన్ ఉన్న ప్రైవేటు సంస్థలకు డ్రైవింగ్ టెస్ట్ చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇవ్వనుండి. డ్రైవింగ్ టెస్ట్ చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. డ్రైవింగ్ నేర్పించేందుకు సమయానికి సంబంధించి కూడా కొన్ని రూల్స్‌ని పాటించాల్సి ఉంటుంది. లైట్ వెయిట్ ట్రైనింగ్ ను కచ్చితంగా నాలుగువారాలపాటు కనీసం 29 గంటల పాటు ట్రైనింగ్ ఇవ్వాలి. ఇందులో ఎనిమిది గంటలు థియరీ తోపాటు 21 ప్రాక్టికల్ ఉండాలి. హెవీవెహికల్స్ డ్రైవింగ్‌కు ఆరువారాలపాటు కనీసం 39 గంటల ట్రైనింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో ఎనిమిది గంటల థియరీ ,31గంటల ప్రాక్టికల్ క్లాసెస్ నిర్వహించాలి. పై రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ని ప్రైవేట్ డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు పాటిస్తారు. వారికి సంబంధిత సర్టిఫికెట్ ఇష్యూచేసి తద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అనుమతి ఇస్తారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఖబడ్దార్!

**ఎన్నికల నియమావళిని పాటించాలి-సిఐ అప్పలనాయుడు,ఎస్ఐ అప్పలసూరి**



గూడెంకొత్తవీధి, మే20, ప్రభాతవార్త

ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టచరమైన కఠినచర్యలు తప్పవని జికెవీధి సిఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి హెచ్చరించారు. సోమవారం మండ లంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ రాజకీయపార్టీల్లో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు,నేతలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ-ఎన్నిక ల నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతుండటంతో ముందస్తు చర్యల్లోభాగంగా 144సెక్షన్ అమల్లో ఉన్నందున జిల్లాఎస్పీ తుహీన్‌సిన్హా ఆదేశాలమేరకు జూన్4న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఓట్ల లెక్కింపు అనంతరం గెలిచిన అభ్యర్థులు ఎటువంటి ర్యాలీలకుగాని, మందుగుండు సామాగ్రితో నిర్వహించే సంబరాలకుగాని ఎటువంటి అనుమతి లేదని స్పష్టంచేసారు. ఈ ఆదేశాలను బేఖాతరుచేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవని సిఐ,ఎస్ఐలు ఈ సంధర్భంగా హెచ్చరించారు.

# జబ్బవాపు వ్యాదితో ప్రాణాపాయ స్థితిలో మూగజీవాలు

**నడవలేని స్థితిలో మృత్యువుతో మూగజీవాలు పోరాటం**



పాడేరు,మే20,ప్రభాతవార్త:

మూగ జీవాలకు సకాంలో వ్యాక్సిన్ వేయకపోవడంతో గేదలకు జబ్బవాపు వ్యాధి సోకి నడవలేని స్థితిలో ఉన్నాయని తక్షణమే పశుసంవర్ధకశాఖ అధికారులు స్పందించి మూగజీవాలను ప్రాణాలతో కాపాడాలని గిరిజన రైతులు విజ్ఞాప్తి చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా పాడేరు మండలం లగిశపల్లి గ్రామంలో పశువులకు సకాలంలో వ్యాక్సిన్ వేయకపోవడంతో పదుల సంఖ్యలో ఉన్న గేదెలకు జబ్బవాపు వ్యాధి సోకి నడవలేని స్థితిలో పడిఉన్నాయి.అంతేకాకుండా పశువులకు వ్యాధి ముదిరి లగిశపల్లి గ్రామంలో ఇప్పటికే ఆరు పశువులు మృత్యువాతపడ్డాయని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.పశువులకు జబ్బవాపు వ్యాధి సోకి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని వాటిని రక్షించాలని పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టికి తీసుకువళ్లినా స్పందించటంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.రెండు సంవత్సరాలు క్రితం ఇదే మాదిరిగా పశువులకు వ్యాధులు సోకడంతో అప్పట్లో పశువులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు.ఏడాదికి మూడు సార్లు డెక్కవాపు,జబ్బవాపు టీకాలను వేయాల్సి ఉండగా ఇప్పటి వరకూ వేయలేదన్నారు.జబ్బవాపు వ్యాధి బారిన పడిన కొన్ని పశువులకు సిబ్బంది వ్యాక్సిన్ వేసి వెళ్లారని అయితే ఈ వ్యాది అన్నిపశువులకు వ్యాపించడంతో ఈ విషయం అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఇదిగో వస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా లగిశపల్లి గ్రామానికి వచ్చే నాదుడే లేరని రైతులు వాపోయారు.పశువులు నడవలేని నిల్చోలేని స్థితిలో ఉన్నాయని వాటికి వ్యాక్సిన్ వేయకపోతే వ్యాధి ముదిరి మృత్యువాత పడే ప్రమాదం ఉందని లగిశపల్లి పశువులు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన ఉన్నతధికారులు స్పందించి వ్యాది బారిన పడి ప్రాణాపాయ స్తితిలో ఉన్న పశువులకు తక్షణమే వైద్యం వ్యాక్సిన్ వేసి మూగజీవాలను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని పశువులు పడుతున్న బాదను చూసి తట్టుకోలేకపోతున్నామని గిరిజన రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మూగ జీవాల ఆర్తనాధాలకు సంబందిత అధికారులు స్పందించాలన్నారు.లగిశపల్లి గ్రామంలో పశుమిత్రగా గతంలో విధులు నిర్వహించన యువకుడు ప్రస్తుతం సచివాలయం వ్యస్థ రావడంతో పశుమిత్ర బాధ్యతలు లేకపోయినా తనకు ఉన్న అనుభవంతో పశువుల యజమానులకు పలు సూచనలు ఇస్తూ వున్నా అందుబాటులో వ్యాక్సిన్ లేకపోవడంతో మూగజీవాలకు ఎటువంటి వైద్యంఅందించలేని పరిస్థితిలో ఉన్నామని తక్షణమే అధికారులు స్పందించి మూగజీవాలను ప్రాణాలతో కాపాడాలని కోరుతున్నారు.



విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు అక్కయ్యపాలెం లో జరిగిన శ్రీ పరదేశమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవ, అమ్మవారు తోలేళ్ల పండగ మహోత్సవంలో పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆళ్ల శివగణేష్ 42వ వార్డు నాయకులు కార్యకర్తలు గ్రామపెద్దలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# ఈనెల 24వ తేదీ నుంచి అల్లూరి జిల్లాలో టెన్త్ సప్లమెంటరీ పరీక్షలు



**అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు:**

పాడేరు,మే20,ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదీ నుండి పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవత రగతి సప్లమెంటరీ పరీక్షల కు అల్లూరి జిల్లా వ్యాప్తంగా 7 సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ పరీక్షా కేంద్రాల్లో 1118 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం గుంటూరు వారు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సి సప్లమెంటరీ పరీక్షల్లో 424 మంది మరియు ఇంటర్ పరీక్షల్లో 321జూన్ 1వ తేదీ నుంచి జరిగే పరీక్షలకు హాజరుకానున్నారని అన్ని పరీక్షా కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని డిఈఒ బ్రహ్మాజీరావు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో ఏ ఒక్క విద్యార్థి క్రింద కూర్చోకుండా పరీక్ష రాయాలని ప్రతీ పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటుతో పకడ్బంధీగా పరీక్షలు నిర్వాహణ జరుగుతుందన్నారు.కావునా ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాలలో పరీక్షల కు హాజర య్యేలా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్టుబ్రహ్మాజీరావు తెలిపారు. ఈనెల 24వ తేదీన ప్రారంభం కానున్న పరీక్షలు జూన్ 3వ తేదీ వరకూ జరగనున్నాయని డిఈఒ బ్రహ్మాజీరావు తెలిపారు.

# గిరులుపై శ్వేతవర్ణపు సోయగాలు

రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త



ప్రకృతిలో ఏర్పడే దృశ్యాలు మనుషలను ఆహ్లాదపర్చుతాయి. ఈ దృశ్యం మనప్రాంతంలో ఏర్పడిందా అనే ఆలోచన కలుగుతుంది. సోమవారం ఉదయం మండలంలో గల జెడ్డంగితో బాటు పలుప్రాంతాల్లో వర్షపు ఆవిరి గిరులుపై శ్వేతసోయగాలతో నిండింది.


**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA/523/2022**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**State Bank of India, SARB, Visakhapatnam**
**VS**
**Sri Kinthali Muralidhar and another**

**To:**
**D3: Sri Kinthali Muralidhar,** S/o. Subba Rao, D.No.57-24-54, Thummadapalem, Opp. Church, Kancharapalem, Visakhapatnam - 08.

**SUMMONS BY PAPER PUBLICATION**

WHEREAS, **OA /523/2022** was listed before Hon'ble Registrar on **13/09/2024.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.25,58,761.06 Ps** (Application along with copies of documents etc.annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **13-09-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 16th May, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**



**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 72/2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**State Bank of India, Rep.by its Chief Manager, SME Center, Visakhapatnam**
**VS**
**M/s. Silicon R InfoTech and Another**

**To:**
**D1: M/s. Silicon R InfoTech, Rep.by it's Prop: Jyothula Satya Sri Devi,** W/o. Govinda Raju Rajini Kanth, Flat No.50, D.No.5-170/39, Sri Sai Plaza, Dwarakanagar, Visakhapatnam - 530016.
**D2: Jyothula Satya Sri Devi,** W/o. Govinda Raju Rajini Kanth, Flat No.501, D.No.5-170/39, Sahitya Enclave, Mubarak Colony, Near Masjid, Yendada, Visakhapatnam - 530045.

**SUMMONS TO DEFENDANT S BY PAPER PUBLICATION**

WHEREAS, **OA /72/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **10/09/2024.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.46,33,307.50 Ps** (Application along with copies of documents etc.annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **10-09-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 16th May, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంట శ్రీనివాసరావును కలిసిన విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్

పీఎం పాలెం, మే 20, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంట శ్రీనివాసరావు నివాసంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాద రావు పట్నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వ కంగా ఆయనను కలవడం జరిగింది. వెల్లంకి గ్రామ పంచాయతీ నుంచి బిజెపి ఆనందపురం మండల నాయకులు, బోర శ్రీను వాసురెడ్డి, పి.సాయి రమేష్, కె.వి.వి.సూర్య నారాయణ, ఇంటి సత్తిరాజు, బిజెపి బూత్ స్థాయి కన్వీనర్లు బిజెపి కార్యకర్తలును వెల్లంకిలో బిజెపి కేడర్ బూత్ స్థాయిలో బాగా పని చేసినందుకు వారికి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస రావుఅందరికి అభినందనలు తెలిపారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

పీఎం పాలెం, మే 20, ప్రభాతవార్త



గురుదేవ్ రవి శంకర్ జన్మదిన దినము సందర్భంగా దొండపర్తి నిరంజన్ మెడిటేషన్ హాలులో అధ్యక్షులు గోపికృష్ణ నిర్వహించిన రక్తదాన శిబిరంనకు వచ్చిన ది పిఎంపి ఆసోషియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి వారి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి రక్తం స్వచ్ఛందంగా దానం ఇవ్వవచ్చునని రక్త దానం ప్రాణదానంతో సమానం అని రక్తదానంపై ఎటువంటి అపోహలు ఉండకూడదని తెలిపారు. దీనిలో నిరంజన్ మెడిటేషన్ హాల్ అధ్యక్షులు గోపికృష్ణ, నీలం నారాయణ, పర్యవేక్షకులు వాణి ప్రియ లక్ష్మీపతి, మెహరె నారాయణ ఇతరులు పాల్గొన్నారు. 153 రక్త యూనిట్స్ వచ్చాయి. దీనికి పూర్తి సహాయ సహకారాలు ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సభ్యులు అందించారు.

## మూడంచెల భద్రతతో ఈవిఎంల భద్రత స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర గస్తీ

### పాడేరు డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్ శర్మ

పాడేరు,మే20,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు స్థానిక డిగ్రీ కళాశాలలో అరకు పార్లమెంట్ ఈవిఎంలను మూడంచెల భద్రతతో జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ అరకు పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాలతో నిరంతర గస్తీ మధ్య ఈవిఎంలను భద్ర పరుస్తున్నారు అని బీజేపీ అరకు పార్లమెంట్ కొత్తపల్లి గీత రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక అన్నారు. సోమవారం ఉదయం పాడేరు డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్ శర్మతో కలసి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ పాడేరు డిగ్రీ కళాశాలలో భద్రత చేసిని ఈవిఎంల భద్రత పట్ల పార్లమెంట్ స్ట్రాంగ్ రూముల మూడంచెల భద్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరుగుటకు సహకరించిన జిల్లా ఎలక్షన్ అధికారికి, రిటర్నింగ్ అధికారికి ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీకి పాడేరు పోలీసులకు ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4న జరుగబోవు కౌంటింగ్ ప్రక్రియ వరకు మూడంచెల భద్రత కొనసాగుతుందని పాడేరు డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ తెలిపారు.

## స్ట్రాంగ్ రూం తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి భావన వశిష్ఠ్

పాడేరు,మే20,ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జెసి భావన వశిష్ఠ్ సోమవారం తనిఖీ చేశారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం, ఇవిఎం లను భద్రపరిచిన గదులను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమరాలు సక్రమంగా నిరం తరం పని చేసేలా చూడాలని ఆదేశించారు. గదుల కు వేసిన సీళ్లను పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్య వేక్షించాలని ఆదేశించారు. అనధికార వ్యక్తులు కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నియంత్రిం చాలని ఆదే శించారు. అనంతరం లాగ్ బుక్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు స్ట్రాంగ్ రూం తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి, పీ.ఓ అభిషేక్

పాడేరు,మే20,ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను అరకు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ సోమవారం తనిఖీ చేశారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం, ఇవిఎంలను భద్రపరిచిన గదులను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమ రాలు సక్రమంగా నిరంతరం పని చేసేలా చూడాలని ఆదేశించారు. గదులకు వేసిన సీళ్లను పరిశీలిం చారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇతరులు డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నియంత్రించాలని ఆదేశించారు. అనంతరం లాగ్ బుక్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాలలో అప్లై చేసిన ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ ప్రభు

పాడేరు,మే20,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండల కేంద్రంలో ఏపీ ఆర్ గురుకుల బాలికల కళాశాలలో ఈ నెల 21,22వ తేదీల్లో గురుకుల కళాశాలలో 2024 విద్యార్థుల ప్రవేశానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఐటిడిఏ పాడేరు పివో వి.అభిషేక్ తెలియజేశారని, దీనికి అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆమోదిస్తుందని అయితే గురుకులాలలో అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి కళాశాలలో సీట్లు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రభు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఏజెన్సీ 11 మండలాలలో 8 గురుకుల కళాశాలలు ఉన్నాయని, అయితే కొన్ని కళాశాలలో వసతి గృహాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చాలా సార్లు ఐటిడిఏ పిఓ గోపాలకృష్ణని అనేకమార్లు గతంలో కలిశామని,అయినా ఎటువంటి స్పందన పిఓ నుండి రాలేదని మండిపడ్డారు. గతంలో సమాచారం లేక అప్లై చేసుకున్న విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌కు రాలేకపోయారని అనేకమంది విద్యార్థులు ఐటిడిఎ లా చుట్టూ తిరు గుతూ విద్యార్థులు కాలయాపన చేశారు. అంతే కాకుండా ఒక గ్రూపుకి అప్లై చేసుకుంటే వేరే ఒక గ్రూపులు ఇచ్చి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు గురి చేశారని ప్రభు ఆవేదన చేశారు. మొదటి విడత, రెండో విడత అంటూ దయచేసి కాలయాపన చేయవద్దని, మొదటి కౌన్సిలింగ్ లోనే అందరికీ సీట్లు సర్దు బాటు చేయాలని ఐటిడిఏ పీఓ అభిషేక్ అయన కోరారు. లేదంటే కౌన్సిలింగ్ నిర్వహించే రోజు కళాశాల ఎదుట ఆందోళన చేయటానికి ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ పోరాటం చేస్తుందని ప్రభు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు పాపారావు, మహేష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల పోరాటాల్లో ముందు నడిచిన వ్యక్తి శిరమయ్య

### : సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, మే 20, ప్రభాతవార్త



సమస్య ఏదైన ప్రజా సమస్యల పట్ల జరిగిన ప్రతీ పోరాటంలోను కారం శిరమయ్య అగ్రభాగాన నడిచేవా రని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంపిపి కారం శిరమయ్య మూడవ వర్ధంతి సభ స్థానిక ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా శిరమయ్య చిత్ర పటానికి పలువురు నాయకులు, కార్యాకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిపిఎం మండల కార్యదర్శి సోయంచినబాబు, జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణలు శిరమయ్య తన జీవిత కాలంలో పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం శిరమయ్య, బత్తుల భీష్మారావు, బండారు చంద్రరావు, బొప్పిన భీమయ్య, పులిరామయ్య, శ్యామల వెంకటరెడ్డి అనేక మంది నాయకులు ఎత్తిన ఎర్రజండాను కడవరకు మోసి నేటి తరం కార్యాకర్తలకు ఆదర్శప్రాయు లయ్యారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారం లక్ష్మి, శ్రీరామగిరి, రామవరం, రేఖపల్లి సర్పంచులు పులి సంతోష్ కుమార్, కారం బుచ్చమ్మ, పూనెం సరోజినీ, మాజీ ఎంపిపి సన్నం నాగమ్మ, మండల నాయకులు కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, గుండెపుడి లక్ష్మణరావు, చీరపు తాతబాబురెడ్డి, సోడి మల్లయ్య, సున్నం రంగమ్మ, సున్నం చుక్కమ్మ, పులి బొజ్జి, తొడం రాజు, నాల్లారపు ప్రకాశరావు, కారం కృష్ణమూర్తి, సున్నం దూలయ్య, పండా వెంకటేశ్వర్లు, వీర్ల నాగేశ్వరరావు, కారం సారయ్య, ఆసు లక్ష్మయ్య, రాజేశ్వరి, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు



డుంబ్రిగుడ రూరల్ మే 20 ప్రభాతవార్త

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని పశుసంవర్ధక శాఖ ఏడి రాజా రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న పశు సవర్ధక శాఖ కార్యాలయంలో సందర్శించి రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉన్న పశువులు మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ఎటువంటి వ్యాధులు సంభవించిన పశుసంవర్ధక సిబ్బందిని సంప్రదించి మెరుగైన వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు పొందాలని ఆయన అన్నారు.

## ఎట్టకేలకు ఉపయోగంలోకి వచ్చిన బ్యాటరీ వాహనాలు

యలమంచిలి, మే 20, ప్రభాతవార్త



యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా చెత్తను సేకరించే బ్యాటరీ వాహనాలను సోమ వారం నుండి అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఫిబ్రవరి 22న రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభిం చిన ఈ బ్యాటరీ వాహనాలను ఎట్టకేలకు అధికారులు సోమవారం నుండి వాడుకలోకి తీసుకువచ్చారు. వీటి ద్వారా ప్రతి వార్డు పరిధిలోని ఇంటింటికి తిరిగి తోపుడుబండ్ల ద్వారా సేకరిస్తున్న చెత్తను బదులుగా ఈ బ్యాటరీ వాహనాలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 13 బ్యాటరీ వాహనాలను ప్రస్తుతానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్యాటరీ వాహనాల ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పారిశుద్ధ కార్మికులు ఉదయం పూట తోపుడు బండి ద్వారా చెత్తను సేకరించేవారు వాటిని ఎన్నిసార్లు మరమ్మత్తు చేసినా అవి మల్ల మరమ్మతుకురయ్యేవి వాటి వల్ల చెత్తన సేకరిస్తున్న పారిశుధ్య కార్మికులు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు బ్యాటరీ వాహనాలు ద్వారా చెత్తను సేకరించడం వల్ల సమయం కూడా ఎక్కువ ఆదావుతుందని అధికారులు తెలిపారు.

## సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి..

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



సనాతన భారతీయ ధర్మం ప్రపంచానికే ఆదర్శవంత మైనదని, ఎంతో గొప్పదైన సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని హిస్టరీ లెక్చరర్ కాపారపు నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ఉదయం నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రామాయణ, మహాభారత, ఇతిహాసాల విశిష్టత గురించి తెలిపారు. కుటుంబం, సమాజం బాగుండాలంటే పురాణ గాధలను తెలుసుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారి గోవిందేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. రమణీయం వేణుగోపాలస్వామి కళ్యాణం



నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవ స్థానంలో ఆదివారం క్షేత్ర పాలకుడు వేణు గోపాల స్వామి వార్షిక కల్యాణం ఘనంగా జరిగింది. ప్రతీ ఏటా వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున క్షేత్ర పాలకుడు వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తులను ఆలయ ఆస్థానమండ పంలో అలం కరించి పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం కల్యాణాన్ని ఆలయ అర్చకుల బృందం ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులుచ, భాగవతం సాయి గోపాలాచార్యులు, రంగాచార్యులు జరిపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ వద్ద జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్‌ను టిడిపి అభిమానులు జూని యర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండ రావులు కలసి కేక్ కట్ చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి రాము, మైలపల్లి సతీష్, వాసపలి శివాజీ, పిక్కి పోతురాజు, తాతాజీ, లోవరాజు, సూదుల రాంబాబు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ఏర్పాటు



రంపచోడవరం, మే 20, ప్రభాతవార్త

వచ్చేనెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రం లో పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. సోమవారం గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కాలేజీలో అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరు గా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్ల పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ వచ్చే నెల నాలుగో తారీఖున జరగబోవు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు వచ్చే అధికారులకు సిబ్బందికి అసెంబ్లీకి, పార్లమెంటుకు ఓట్లు లెక్కింపునకు సంబంధించిన కేంద్రాలలో మౌళిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఓట్ల లెక్కింపు అయ్యేంతవరకు స్ట్రాంగ్ రూమ్ దగ్గరకు ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. 24/7 పటిష్ట భద్రత స్ట్రాంగ్ రూముల దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని, సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అనంతరం సిఆర్పిఎఫ్ భద్రత సిబ్బంది వద్ద ఉన్న విజిట్ బుక్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, తహశీల్దార్లు ఏవి రమణ, నాగరాజు, కృష్ణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి విరుద్ధంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి మే 20 ప్రభాతవార్త



ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి అన్నారు. సోమవారం మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ పార్టీలలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో వివిధ ప్రాంతాలలో అల్లర్లు చెలరేగుతుండడంతో ముందస్తు చర్యలో భాగంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జూన్ 4న ఓట్ల లెక్కింపులో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ఓట్ల లెక్కింపు అనంతరం గెలిచిన అభ్యర్థులు ఎటువంటి ర్యాలీలు గాని మందు గుండు సామాగ్రితో సంబరాలకు అనుమతి లేదన్నారు. ఆదేశాలను బేఖాతారు చేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



నర్సీపట్నం,మే 20,ప్రభాతవార్త

మండలంలో గల 11 రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అప్పారావు తెలిపారు. 50శాతం సబ్సిడిపై విత్తనాలు ఇస్తున్నామని చెప్పారు. జనుము 10కేజీలకు గాను పూర్తి ధర రూ.880కాగా సబ్సిడి 440 పోను 440 రైతు చెల్లించాలన్నారు. అదే విధంగా జీలుగ 10 కేజీలు రూ.800 గాను రూ.400 సబ్సిడి గాను రూ.400 రైతు వాటా చెల్లించాలని చెప్పారు. పిల్లిపెసర ఎనిమిది కిలోలకు గాను 1072 కాగా రూ.536 సబిడ్స్ పోను రూ.536 రైతు వాటా చెల్లించాలన్నారు. అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రం వద్ద ఆధార్, భూమి పాసు పుస్తకం, ఫోన్ నెంబర్ ఇచ్చి తీసుకోవాలని చెప్పారు.

## కొనసాగిన సమ్మర్ క్యాంపు



నర్సీపట్నం, మే 20, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధి కారి పీ.దమయంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించారు. రీసోర్స్ పర్సన్ కృష్ణవేణి పార్ట్స్ ఆఫ్ స్పీచ్ కోసం చెప్పారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉ పాధ్యక్షులు త్రిమూర్తులరెడ్డి గురజాడ అప్పారావు నిరాసిన దేశమును ప్రేమించుమన్న గీతాన్ని పాడిం చి, అందులో అర్థాన్ని వివరించారు. అలాగే ఇందిరాగాంధీ, మదర్ థెరిస్సా, భగత్ సింగ్, నెహ్రు, గాంధీల కోసం ఒక పేజీ రాసుకురమన్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ నిజాయితీ ఎంత. విలువైనదో కథ రూపంలో వివరిం చారు. చివర్లో బాల్స్ రిక్రియేషన్ గేమ్ ఆడించారు. విద్యార్థులకు ప్రతిరోజు సాక్స్ ఇవ్వడం జరుగుతుంది.

## నర్సీపట్నం టౌన్ లిమిట్స్‌లో ఆర్మ్యూర్ ఫోర్సుతో పోలీస్ ఫ్లాగ్ మార్చి

నర్సీపట్నం, మే 20, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అనకాపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ సిఐ క్రాంతి కుమార్, టౌన్ సిబ్బంది ఆర్మ్యూర్ ఫోర్సుతో కలిసి నర్సీపట్నం టౌన్ లిమిట్స్‌లో ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగింది. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా ఎలక్షన్ కౌంటింగ్ అయ్యేంతవరకు ఎక్కడా గుంపులుగా ఉండకుండా కౌంటింగ్ సమయంలో ఎవరు ఎటువంటి అల్లరకు పాల్పడకుండా ఉండేందుకు ప్రజలందరికీ ధైర్యం నింపేలా భరోసా కల్పించే విధంగా ఈ దినం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎక్కడ గొడవకు పాల్పడిన తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ సుధాకర్,టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి వైద్యుని నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలి

### వారం రోజులు పాటు క్లినిక్‌లో వైద్యం -శృతిమించడంతో విశాఖ తరలించాలని ఆర్.ఎం.పి.. విశాఖలో మృతి

గొలుగొండ, మే 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణా దేవి పేటలో దారుణం చోటుచేసుకుంది. అల్లూరి క్లినిక్‌ని నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులు రామదాసు నిర్లక్ష్య వైద్యానికి లింగంపేట గ్రామానికి చెందిన నెల్లూరి సత్యనారాయణ(53) మృతి చెందాడు. పది రోజుల క్రితం జ్వరంగా ఉందని అల్లూరి క్లినిక్‌కి వెళ్ళిన సత్యనారాయణకు రామదాసు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మలేరియా టైఫాయిడ్ పచ్చకామెర్లు ఉన్నాయని నిర్ధారించాడు. తన క్లినిక్‌లో వారం రోజులపాటు ఉండి వైద్య సేవలు పొందితే అన్ని వ్యాధులను తగ్గిస్తానని చెప్పి ఎనిమిది రోజులు పాటు వైద్య చేశారు. సత్యనారాయణకు ఆరోగ్యం రోజురోజుకు క్షీణించడంతో రామదాసు అందించిన వైద్య సేవలు రోగికి ఎటువంటి ఉపశమనం కాకపోవడం, మోతాదుకు మించి వైద్యం చేయడంతో రోగి కోమాలోకి వెళ్లిపోయే పరిస్థితి రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది సత్యనారాయణ వైజాగ్ కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పేషెంట్‌ను పరిశీలించి సకాలంలో పేషెంట్‌కి వైద్య సేవలు అందకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పి పేషెంట్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు సత్యనారాయణను కేజీహెచ్ వైద్య సేవలకు తరలించారు. అక్కడ కూడా వైద్యులు పేషెంట్ పరిస్థితి చివరి దశలో ఉందని చెప్పి తమ వంతు ప్రయత్నం చేస్తామని వైద్య సేవలు అందించారు. అయినప్పటికీ సత్యనారాయణను కాపాడలేకపోయారు. ఇదంతా కేవలం కేడీపేటలో ఆర్ఎంపి వైద్యుడు రామదాసు అక్కరకు రాని వైద్య సేవలను పేషెంట్‌కి అందించడం వల్లే ఈ దుస్థితి దాపరించిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆయన నిర్లక్ష్య వైద్యానికి తమ కుటుంబం బలైపోయిందని వారు వాపోయారు బాధ్యత లేని ఇటువంటి ఆర్ఎంపీ వైద్యుల లైసెన్సులను జిల్లా ఆరోగ్యశాఖ రద్దుచేసి రోగుల ప్రాణాలను కాపాడాలని సత్యనారాయణ కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

గొలుగొండ, మే 20, ప్రభాతవార్త



ఏఎల్ పురంలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సోమ వారం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ద్వారా వచ్చిన డాక్టర్లు కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 90 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించినట్లు వైద్యులు తెలిపారు. వీరిని ఫౌండేషన్ ద్వారానే తీసుకెళ్లి శస్త్రశికిత్స అనంతరం తిరిగి ఏఎల్ పురం చేర్చుతామని అన్నారు. కంటిలో అన్ని రకాల వ్యాధులకు శంకర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్యం, కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఐ కేర్ డాక్టర్ రాజశేఖర్‌తో పాటు శంకర్ ఫౌండేషన్ సిబ్బంది దుర్గ భవానితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ కొరకు పటిష్ట చర్యలు

### అమలులో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ -విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని ఐపీఎస్

అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి పార్లమెంట్, 6 అసెంబ్లీ సెగ్మెంట్స్‌లకు జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించుటకు చెయ్యవలసిన కార్య చరణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీతో కలిసి శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల నందు ఉన్న కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఆదేశాల మేరకు జిల్లా ప్రజలందరూ ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా జిల్లా యంత్రాంగానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో కౌంటిం గ్ ప్రక్రియ పూర్తి చేయుట తదితర అంశాలపైన, స్ట్రాంగ్ రూమును సందర్శించి, స్ట్రాంగ్ రూములో ఈవీఎంలు, వీవీప్యాట్‌ల, కంట్రోల్ యూనిట్ రక్షణకు కేంద్ర బలగాలు, ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీసుల తో మూడంచెల భద్రత ఏర్పాట్లును సమీక్షించి ఎన్నికల కౌంటింగ్ రోజు, తదనంతరం ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన భద్రత చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్‌కి ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుం టున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండ కూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, అల్లర్లలో పాల్గొనే వారి వాహనాలు సైతం సీజ్ చేస్తామన్నారు. ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. డీఐజీతో పాటు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు పాల్గొన్నారు.

## తేగాడ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు రెండవ దశ శిక్షణ తరగతుల్లో భాగంగా జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల తేగాడ నందు ఈ నెల 20, 21 తేదీల్లో సి.బి.ఎస్. ఈ గల ప్రభుత్వ పాఠశాలలలో పని చేయుచున్న ఇంగ్లీషు, జీవశాస్త్రం, సోషల్ ఉపాధ్యాయులకు నిర్మాణాత్మక బోధన, పాఠ్య ప్రణాళికలపై రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎమ్ వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఈ శిక్షణకు విశాఖపట్టణం, అనకాపల్లి జిల్లాల నుండి 294 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని, శిక్షణా కార్యక్రమానికి బి.విజయ భాస్కర్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (పాఠశాల విద్య) అనకాపల్లి వారు సందర్శించి శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారని అన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీడ్ మెంబర్ (విశ్రాంత ఐఎఎస్) కూడా పాల్గొని పలు సూచనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధి కారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ, స్టేట్ అబ్జర్వర్ చిరకాల శ్రీలత, కోర్సు డైరక్టర్ పి.అప్పారావు, ప్రిన్సిపాల్ మార్తా తిలకం పాల్గొన్నారని ఆమె తెలిపారు.

## ఘనంగా సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు



అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త

ప్రముఖ సినీ పాటల రచయిత, గాయకుడు సిరివెన్నెల సీతారామశాస్త్రి గేయాలు ఒక అద్భుతమని వక్తలు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేసే విధంగా పాటలు ఉండేవ న్నారు. స్థానిక ఓ రెసిడెన్సిలో సోమవారం సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనకా పల్లికి చెందిన ఆయన యుక్త వయసులోనే ఎన్నో పాటలు రచించి మెప్పించేవారన్నారు. అతిథిగా పాల్గొన్న డా.డిడి నాయుడు మాట్లాడుతూ సీతారామశాస్త్రి ప్రతిభను వివరించారు. కార్యక్రమంలో సంఘ్ ప్రతినిధి సత్యారావు మాస్టారు, నాయక్, నాట్యం సినిమా డైరెక్టర్ రేవంత్, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**రామభద్రపురం, మే 20 ప్రభాతవార్త :**



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు అన్నారు. మండలంలోని బూసాయివలస గ్రామంలో స్వర్గీయ మడక శ్రీదేవి మెమోరియల్ క్రీడకెట్ టోర్నమెంటు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు పట్ల కూడా నైపుణ్యత సాధించాలన్నారు. ముఖ్యంగా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా సరైన ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం ఈ క్రికెట్ టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన ఎన్ని బరువు గిరిజన క్రికెట్ జట్టుకు ప్రధమ బహుమతి, పాత బొబ్బిలి జట్టుకు ద్వితీయ బహుమతి కింద పది వేలు నగదును అందించారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన ఆడారి ప్రవీన్‌కుమార్ 63 పరుగు సాదించి ప్రత్యేక బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంద్రపు బాను మడక పాపారావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**చీపురుపల్లి, మే 20 ప్రభాతవార్త**



గడచిన ఎన్నికల సందర్భంగా వాటి లెక్కింపునకు ముందుగాని, ఓట్ల లెక్కింపు తరువాత గాని గ్రామంలో ఏ ఒక్కరైనా తగాదాలు సృష్టించడానికి కవ్వింపు చర్యలకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ చక్రవర్తి హెచ్చరించారు. మండలంలోని గొల్లలములగాం గ్రామానికి చెందిన వైసీపీ తెలుగుదేశం పార్టీలకు చెందిన ప్రధాన నాయకులతో పాటు ముఖ్య నాయకులతో చీపురుపల్లి పోలీస్‌స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో జరిగిన తగాదాలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఏ ఒక్కరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన 144 సెక్షన్‌తో పాటు, బైండోవర్ కేసులు అమల్లో ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముఖరావు ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంతోషపురంలో ఏనుగులు గుంపు

**గరుగుబిల్లి, మే 20 ప్రభాతవార్త :**



మండలంలోని సంతోషపురంలో ఏనుగుల గుంపు తిష్ట వేశాయి. సోమవారం పంట పొలాల్లో సంచరిస్తున్నాయి. నాగావళి నదికి అనుకుని గ్రామం ఉండటంతో అరటి, పామాయిల్ వరి తదితర పంటలు ఎక్కువగా ఉన్నాయి. ఏనుగుల గుంపు సంచరించడంతో అటువైపుగా రైతులు వెళ్ళలేని పరిస్థితుల్లో ఉన్నారు. చేతికి అందివచ్చిన పంటలను ఏనుగులు ధ్వంసం చేస్తూ ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది మార్గం గుండా సుంకివైపు తరలించేందుకు అటవీశాఖ సిబ్బంది అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఏనుగుల గుంపు సంచరిస్తున్న ప్రాంతాలలో విదు  య్ త్ సరఫరాను నిలుపుదల చేస్తున్నారు. ఒకవైపు ఒక్క పూత, రెండో వైపు ఏనుగుల బెడదతో వివిధ గ్రామాల ప్రజలు సతమతమవుతున్నారు. సంబందిత సిబ్బంది ఏనుగుల గుంపును శాశ్వతంగా ఈ ప్రాంతం నుంచి తరలించాలని అధికారులకు స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా దారగంగమ్మ పుట్టిక

**శృంగవరపుకోట, మే 20 ప్రభాతవార్త :**

ఎస్.కోటలో గ్రామదేవత శ్రీదారగంగమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో భాగంగా సంప్రదాయ ప్రకారం సోమవారం సాయంత్రం పుట్టిక సంభవించి చాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారు గుడి వద్ద అనువంశిక పూజారి మోపాడ నాయుడు ముందుగా అమ్మవారి చెవిలో ఈ పండుగ విధానం చెప్పి ప్రారంభించారు. ఆలయ పూజారి రాజా పంతులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి పండుగ నిర్వహణలో మాదిగలతో డప్పులు కొట్టి ముందుగా ఆలయంలో ప్రకటించి గ్రామమంతా ప్రకటించుకుని వెళ్ళారు. వీరికి గ్రామంలో ఉన్న ప్రజలంతా సాదరంగా ఆహ్వానించి వీరి కాళ్లు కడిగి పూజలు నిర్వహించారు. ఇకనుంచి 23 తేదీ నుంచి గ్రామంలో ఉదయం జంగిడి కార్యక్రమల సాయంత్రం పాల ఘటం రాత్రి కూటి ఘటాలుగా గ్రామం అంతా తిరుగుతారు. దీంతో గ్రామం అంతా తొమ్మిది రోజులు పండుగ వాతావరణం కనిపిస్తుంది. అనంతరం 26వ తేదీ ఉదయం అమ్మవారి నిజరూప దర్శనంతో భక్తులు అమ్మవారు దర్శన బాగ్యం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు బిందెలతో నీళ్ల తీసుకొచ్చి అమ్మవారికి అబిషేకం చేశారు. ఇక 27వ తేదీ తొలేళ్ల మహోత్సవం, 28వ తేదీ అనుపోత్సవం నిర్వహించనున్నారు.

## విమానాశ్రయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**భోగాపురం, మే 20 ప్రభాతవార్త :**



విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం, తన్‌వే, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ భవనాలు, ఇతర నిర్మాణ పనులను ఆయన సందర్శించారు. ఎయిర్‌పోర్టు ప్లాన్లను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబందించి అంశాను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనులపట్ల జవహర్‌రెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్డీఒ ఎం.వి సూర్యకళ, తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్, జీఎంఆర్ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ సిఇఒ మనోమయ్‌రాయ్, ప్రాజెక్టు హెడ్ బి.హెచ్.ఎ.రామరాజు, ఇతర ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా సజావుగా జరగాలి : కోలగట్ల

**విజయనగరం, మే 20 ప్రభాతవార్త ప్రతినిధి :**



సార్వత్రిక ఎన్నికలు ఎంత ప్రశాంతంగా జరిగాయో అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా అంతే సజావుగా జరగాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయాలే తప్ప సిద్ధాంతపరంగా ఇబ్బందులకు గురి చేసే స్వభావం తనది కాదన్నారు. కూటమి అభ్యర్థులు అపోహలకు పోయి పోస్టల్ బ్యాలెట్ తరలింపులో ఏదో జరిగిపోయినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. అయితే, కూటమి అభ్యర్థులు ఈ రకంగా చెప్పడం వలన అధికారులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్న అపవాదు తొలగినట్లయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్యాలెట్ బాక్సులు తరలింపు సమయంలో అధికారులు తనకు సమాచారం అందించారని అయితే భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులు తరలించే కేంద్రానికి తాను వెళ్లే అవకాశం లేకపోవడంతో ఏజెంట్లుగా మామిడి అప్పలనాయుడు, ఈశ్వర్ కౌశిక్‌ను పంపించామన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదన్నారు. 40 ఏళ్ళుగా రాజకీయాలు చేస్తున్న తన జీవితంలో గెలిచిన సంఘటనలు ఉన్నాయని, ఓటమి చెందిన సంఘటనలు ఉన్నాయని చెబుతూ ఈ రెండు అంశాలను హుందాగానే స్వీకరించామన్నారు. అంతేగాని లేకితనమైన రాజకీయాలు చేయలేదన్నారు. ఏ పదవి చేపట్టిన ఆ పదవికి న్యాయం చేశామన్నారు. అదేవిధంగా ప్రశాంతమైన నగరంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, అదేవిధంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా జరగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.




## సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులు లేవు

**మక్కువ, మే 20 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ జూన్ 6 వరకు ఉందని అంతవరకు 144 సెక్షన్ అమలులో ఉన్నందున మండలంలోని ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వడం లేదని ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు.

## మహిళ పోలీసులకు అవగాహన సదస్సు

**బలిజిపేట, మే 20 ప్రభాతవార్త :**



మండలంలోని సోమవారం మహిళ పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించిన స్థానిక ఎస్.ఐ పాపారావు మండలంలో వివిధ సచివాలయంలో పని చేస్తున్నటువంటి మహిళా పోలీసులకు మీరు మీ విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా మీరు గ్రామంలో ఉన్నటువంటి పూర్తి అధికారంతో కలిగి ఉండారు కాబట్టి మీరు వివిధ కార్యకలాపాలు క్షుణ్ణంగా పరిశీలించి వాటిపైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏదైనా వాలంటరీ సెంటర్‌కి వెళ్ళిన అంగన్వాడీ సెంటర్‌కి వెళ్లిన అక్కడ రికార్డులు తనిఖీ చేసి బాధ్యత మీపై ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున బెల్ట్‌షాపుల్లో మద్యం, పెట్రోల్ దుకాణంలో బాటిల్స్‌తో అమ్మినా సరే కేసు నమోదు చేయాలని కోరారు. ఈ ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘించినట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్.ఐ పాపారావు తెలిపారు.

## మిమ్స్‌లో అరుదైన శస్త్రచికిత్స

### శస్త్రచికిత్స ద్వారా మహిళ వంకర వెన్నెముక సరిచేసిన వైద్యులు ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ శశిభూషణ్ వెల్లడి

**నెల్లిమర్ల,మే 20 ప్రభాతవార్త**



పుట్టుకతోనే వంకర వెన్నెముకతో జన్మించిన ఓ మహిళకు మిమ్స్ జనరల్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి వెన్నెముక వంకరను సరిచేశారు. ఇంత కాలం వెన్నునొప్పి, కాళ్ల నొప్పిలు, తిమ్మిర్లతో బాధపడిన ఆమెకు ఈ సర్జరీ ద్వారా వైద్యులు శాశ్వత పరిష్కారం చూపించారు. ఎలాంటి సమస్యలు, నొప్పి, బాద లేకుండా ఆమెకు శాశ్వత ఉపశమనం కల్పించారు. అరుదైన ఈ శస్త్ర చికిత్సను మిమ్స్ వైద్యులు ఆమెకుపైసా ఖర్చు కాకుండానే కేవలం ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే శస్త్ర చికిత్స చేసి ఆమెకు ఆర్థిక కష్టాలనుంచి కూడా తప్పించారు. ఈ వివరాలను మిమ్స్ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ శశిభూషణ్ వివరించారు. విజయనగరం వి.టి అగ్రహారం ప్రాంతానికి చెందిన ఎ.జ్యోతి (33) పుట్టుకతోనే వెన్నెముక వంకర (వెన్నెముక వైకల్యం)తో పుట్టడంతో ఆమె అందరిలా నిటారులా నడవడం గాని, అందరిలా కష్టపడి పనిచేయడం గాని చేయలేని పరిస్థితిలో ఉండేదని తెలిపారు. శస్త్ర చికిత్స ద్వారా వంకరను సరిచేసేందుకు అవకాశం ఉన్నా బయటి ఆసుపత్రుల్లో లక్షల్లో ఖర్చు పెట్టాల్సి రావడంతో ఆమె శస్త్రచికిత్స చేయించుకోలేకపోయిందని అన్నారు. మిమ్స్ ఆసుపత్రిని ఆశ్రయించిన ఆమెకు అధునాతన సాంకేతిక పద్ధతులు, పరికరాలతో విజయవంతంగా శస్త్రచికిత్స చేయడం జరిగిందని డాక్టర్ శశిభూషణ్ వివరించారు. తమ వైద్య బృందం సుమారు ఆరు గంటల పాటు శ్రమించి ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ శస్త్రచికిత్స బయటి ప్రాంతాల్లోని ఆసుపత్రిల్లో లక్షల్లో ఖర్చు అవుతుందని, మిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకంలో రోగికి పైసా ఖర్చు లేకుండా విజయవంతంగా పూర్తి చేశామని ఆయన వివరించారు. గతంలో ఈ తరహా శస్త్రచికిత్సలకు ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, వెల్లూరు ప్రాంతాల్లోని ఆసుపత్రిలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మిమ్స్‌లో కూడా ఈ తరహా శస్త్రచికత్సలకు అధునాతన సాంకేతిక పరికరాలు, వైద్య బృందం అందుబాటులో ఉందని డాక్టర్ శశిభూషణ్ వివరించారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో జరిగిన ఈ శస్త్రచికిత్సలో తనతో పాటు వైద్యులు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ విజయ్‌భూషణ్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సతీష్, డాక్టర్ ప్రదీప్, అనస్థీషియా బృందం తదితరులు పాల్గొన్నారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో రోగి జ్యోతి మాట్లాడుతూ తన జీవితంలో ఈ మార్పు వస్తుందని ఊహించలేకపోతున్నామని, పుట్టిన నుంచి గత 33 సంవత్సరాలుగా వెన్నెముక వైకల్యం వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఇప్పుడు సమస్యలను అధిగమించి ప్రశాంతంగా జీవించగలుగుతున్నానని, ఇందుకు సహకరించిన మిమ్స్ వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## బోధనలో విలువలు జోడించాలి

### సెంచూరియన్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మహంతి

**నెల్లిమర్ల, మే 20 ప్రభాతవార్త**




సెంచూరియన్ విశ్వవిద్యాలయంతో అనిట్స్ (అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)ఉమ్మడి పరిశోధనలు చేసేందుకు ముందుకు వచ్చింది. సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధన, ప్రచురణలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. అధ్యాపకులు ఏటా తమ బోధనలో 40 శాతం విలువలు జోడించి బోధనలుచేయాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలకు నైపుణ్యం ఉన్న వారు అవసరమని డిగ్రీలు ప్రధానం కాదని అన్నారు. ఈ సందర్భంగా అనిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రామకృష్ణ మాట్లాడుతూ వినూత్న బోధన, పాఠ్య ప్రణాళిక రూపకల్పక ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నార. ఈ కార్యక్రమంలో అనిట్స్ అధ్యాపక సిబ్బందితో పాటు సెంచూరియన్ అధ్యాపక సిబ్బంది డీన్ డాక్టర్ సన్నిడియోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, ప్రొఫెసర్ శాంతమ్మ , ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ మురళి, డీన్ డాక్టర్ పుష్పలత, డాక్టర్ విజయ్‌బాబు, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జి.జె ప్రవేశాలకు అవగాహన

**కురుపాం, మే 20 ప్రభాతవార్త :**



కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఉషారాణి, సిబ్బంది కురుపాం గ్రామంలో ఇంటర్‌లో ప్రవేశాలు కోసం ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. సోమవారం కురుపాంలో గల ఉన్నత పాఠశాలలకు వెళ్ళి పదోతరగతి పాసైన విద్యార్థులు వివరాలు తెలుసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తమ కళాశాలలో జాయిన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్న్‌షిప్ సర్టిపికేట్లు అందజేత

**గజపతినగరం, మే 20 ప్రభాతవార్త :**



స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తిచేసిన ఒకేషనల్ విద్యార్థులకు సోమవారం ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్‌లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్ చేతుల మీదుగా ఈ సర్టిపికేట్‌ల ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తయిన నలుగురు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్‌లు అందేజేశామని అన్నారు. ఒకేషనల్ కోర్సులతో పాటు ఇంటర్న్‌షిప్‌చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా విద్యార్థులకు పూర్తిచేయడానికి సహకరించిన సమగ్ర శిక్ష అభియాన్, లెర్నింగ్ స్కిల్స్ సంస్థలతో పాటు కంప్యూటర్ ఉపాధ్యాయుడు కార్తీక్‌ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ డి.వెంకటరమణ, కంప్యూటర్ టీచర్ కార్తీక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తలారి శ్రీ సత్యవమ్మ పేరంటాలు జాతర

**లక్కవరపుకోట, మే 20 ప్రభాతవార్త :**



మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో ఎల్.కోట మండల వైసీపీ పార్టీ అమ్మవారి సత్యవమ్మ పేరంటాలు జాతర సోమవారం వైభవంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు సత్యవతమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు, కోలాట ఆటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే ఉచిత మెడికల్ క్యాంప్ రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమం ద్వారా ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సత్యనారాయణ, రామకృష్ణలతో పాటు కుటుంబ సభ్యులు వైసీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సంతబొమ్మాళి, మే 20, ప్రభాతవార్త**



పేద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే లక్ష్యంగా పనిచేస్తూ శభాష్ అని పించుకుంది సంతబొమ్మాళి మండలం ఆర్‌హెచ్ పురం పంచాయతీలో రుంకు గ్రామానికి చెందిన జై హనుమాన్ సేవా సంఘం. స్వగ్రామంకు చెందిన బారిక వాడు అనే వ్యక్తి ప్రమాద వసాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. పేద కుటుంబానికి చెందిన బారిక వాడు కుటుంబానికి సాయం అందించాలనే దృఢ సంకల్పంతో సేవా సంఘం యువత ముందుకొచ్చి యువత, ఉద్యోగులు, స్నేహితులు చేయి చేయి కలిపి రూ.91,700 సేకరించారు. ఈ మొత్తాన్ని గ్రామ పెద్దలు సమక్షంలో సోమవారం బాధిత కుటుంబానికి అందించారు. బాధితకుటుంబం కోసం యువత చేసిన సాయానికి పలువురు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ పోలాకి కృష్ణమూర్తితో పాటు సేవా సంఘం సభ్యులు టంకాల బాబురావు, లొల్ల శ్రీనివాసరావు, టంకాల రాజు టంకాల బాలరాజు, మీసేవా బ్రదర్స్, టంకాల జగదీష్, టంకాల ఎర్రం, సుంకరి నర్సింహామూర్తి, యువకులు పాల్గొన్నారు.

## డీజి పురం పాఠశాలలో సాంప్రదాయ ఆటలపై శిక్షణ

**సంతబొమ్మాళి, మే 20, ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి వినోదంలో భాగంగా వుయ్ లవ్ రీడింగ్, లెర్న్ విత్ ఫన్ అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అంతరించి పోతున్న జానపద సాంప్రదాయ ఆటలను నేటి తరం బాలబాలికలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్న కారణంతో ఈ ఆటలలో శిక్షణ ఇచ్చుటకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైతన్య ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం 7గం.ల నుండి 9గం.ల వరకు యోగాతో ప్రారంభించి తరువాత కర్ర-బిళ్ల, గోళీలాట, జోరోబాలు, 5పెంకులాట, బచ్చాఆట, అష్టాచమ్మా, పులి-మేక, దాడి ఆట, గుంటాట, మండాట, గుడుగుడు గుంచము, పిచ్చుక గూల్లు ఇటువంటి సాంప్రదాయ జానపద ఆటలను పిల్లలకు నేర్పిస్తూ ఉత్సాహ పరుస్తున్నారు. కొత్త పది రోజులు నుంచి ఈ ఆటలు కొనసాగిస్తూ పాఠశాల తెరిచే వరకు కొనసాగించడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమం వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతిరావు ఉపాధ్యాయులు భాస్కరరావు, ఆదికేశవరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**పాతపట్నం, మే 20, ప్రభాతవార్త**

పాతపట్నం మండలం, కోదూరు గ్రామానికి చెందిన పాతూరు గోవిందరావు సన్/ఆఫ్ లేట్ సిమ్మయ్య, వయస్సు 26సం.లు., ట్రాక్టర్ డ్రైవింగ్ పని చేసుకుని జీవిస్తున్నట్లు, అదే గ్రామానికి చెందిన వనిత రాణితో వివాహం జరిగినట్లు, వారికి ఒక కుమార్తె దర్శిని, ఒక కుమారుడు అభిరామ్ సంతానం కలిగినట్లు, మద్యానికి బానిసైనట్లు, భార్య వద్దన్నా మద్యం తాగడం మాననట్లు దాని వలన భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు అదే విధంగా నిన్న రాత్రి భార్యతో గొడవపడినట్లు, మనస్తాపంతో క్షణికావేశంలో వారి ఇంట్లో ద్వారంపై గల బీమ్ పైన రంధ్రంకు తువ్వాలు, బెడ్ షీట్‌తో ఉరి వేసుకున్నట్లు, అతని అన్నయ్య రామచంద్ర తలుపులు బలవంతంగా తెరిచి ఆటోలో పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి నట్లు మృతుడు తల్లి చిన్నమ్మి ఇచ్చిన పిర్యాదు మేరకు పాతపట్నం ఏ.ఎస్.ఐ. టి.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు మీడియాకి తెలిపారు.

## మాధవరావుకు వైసీపీ అండగా ఉంటుంది : ఎంపీపీ ఉమామల్లేశ్వరావు

**కోటబొమ్మాళి, మే 20, ప్రభాతవార్త**



మండలం నిమ్మాడ పంచాయతీ చిన్నవెంకటాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త తోట మాధవరావు తండ్రి తోట మల్లేషు పై టీడీపీ నాయకులు చేసిన దాడిలో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైసీపీ అన్ని విధాల అండగా ఉంటుందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. అయన సోమవారం చిన్నవెంకటాపురం గ్రామంలో జరిగిన మల్లేషు అంత్యక్రియల్లో మండల వైసీపీ నాయకులతో పాల్గొని తీవ్ర సం తాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ మాధవకు, ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మాధవకు భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లేషు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మెండ తాతయ్య, రెడ్డి లక్ష్మణ్, కోతి చిన్నారావు, బోనేల ఎల్లయ్య, బెలమర మహేష్, వాసు, సతీష్, రాము, కేశవ్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నివాళులర్పించారు.

## వైసీపీ నాయకులు గృహనిర్బంధం

**కోటబొమ్మాళి, మే 20, ప్రభాతవార్త**



మండలం నిమ్మాడ పంచాయతీ చిన్న వెంకటాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త తోట మాధవరావు తండ్రి మల్లేషు మృతిచెందిన సంగతి తెలిసిందే. మల్లేషు అంత్యక్రియలో పాల్గొనటానికి, ఈ కుటుంబానికి పరామర్శించేందుకు బయలుదేరిన రాష్ట్ర కళింగ కర్పొరేషన్ డైరెక్టర్, వైసీపీ నాయకుడు సంపతిరావు హేమ సుందరరాజు కమలనాభపురం తన స్వగృహంలో జిల్లా రైతు భరోసా అడ్వైజరి కమిటి సభ్యులు, వైసీపీ నాయకుడు కవిటి రామరాజులను యలమంచలి గ్రామంలో తన స్వగృహంలో పోలీసులు సోమవారం గృహనిర్భధం చేశారు. మల్లేషు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి మృతికి కారణమైన నిధుతు తక్షణమే శిక్షించి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మల్లేషు కుటుంబాన్ని పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొనేందుకు బయలుదేరిన వైసీపీ నాయకులను అరెస్టు చేయడం దారుణమని వైసీపీ నాయకులు అన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**ఇచ్చాపురం, మే 20, ప్రభాతవార్త**



గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఇచ్చాపురం ఎన్టీఆర్ ఫ్యాన్స్ జన్నెల సంతోష్, కాళ్ల జైదేవ్ మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. లయన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 35 మంది దాతలు అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన కృష్ణయ్య, ఎండి జిలాని, కాళ్ల గోపి, నాగరాజు పాత్రో, బుగత వినయ్, సప్ప నితీష్, విజయ్, దేవా, సంతోష్, జగదీష్, కేదారిపురం ఎన్టీఆర్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో ఇసుక లారీలు

**ఆముదాలవలస, మే 20, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వాలు పాటు పడుతున్నప్పటికీ కొంతమంది పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ కార్యక్రమాలు నిర్వహించడంపై ఇటీవల సుప్రీంకోర్టు నియమ నిబంధనతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఆముదాలవలస ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు స్థానిక పోలీసులు సమన్వయంతో చెవ్వాకులపేట ర్యాంపు వద్ద నుంచి సుమారు పది లారీలను సీజ్ చేసి ఆముదాలవలస పోలీస్‌నకు ఎస్ఈబి అధికారులు అప్పగించారు. అక్రమంగా విసురు తరలించేందుకు ర్యాంపు వద్ద ఉన్న లారీలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిసింది. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన నియమ నిబంధనలు కూడా ధిక్కరించి పర్యావరణానికి ఆటంకం కలిగే విధంగా ఇసుక లారీల తీరు ఉన్నట్లు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు పూర్తిస్థాయి సమాచారం ఉండటంతో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు మేరకు ఇసుకను తరలించేటప్పుడు ఇసుక పైన టార్పోలిన్ వేయవలసి ఉంది. మట్టి తవ్వుతున్న జెసిబిని కూడా పోలీసులు సమక్షంలో ఉన్నాయి. ఇసుకను తరలించే లారీలు నిబంధన అతిక్రమిస్తున్నాయి అన్న ఉద్దేశంతో లారీలను సీజ్ చేసి నట్లు తెలిసింది. ర్యాంపు మూసి వేసి నప్పటికీ ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది. నిబంధన అతిక్రమించిన లారీలను పోలీసులు అదుపులో ఉన్నట్లు తెలిసింది.

21-5pg10.qxd:21-5pg10.qxd 1/1/02 5:51 AM Page 1



# నేడు ప్లే ఆఫ్స్ రేస్




**ఢిల్లీ:** ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా, ఊహించిన పరిణామాలతో, కొత్త రికార్డులతో కొనసాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకూ ప్లే ఆఫ్స్‌కు వచ్చే జట్లలో పూర్తి స్పష్టత రాకున్నా, దానికి వర్షం చెక్ పెట్టింది. ఐపీఎల్‌లో చివరి లీగ్ దశ మ్యాచ్ ఆదివారం వర్షం కారణంగా రద్దయింది. ఈ వర్షం రాజస్థాన్ రాయల్స్‌ను ముంచగా, సన్ రైజర్స్ హైదరాబాద్‌ను మురిపించింది. దీంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనులో ప్లే ఆఫ్స్‌లో తలపడే ప్రత్యర్థ టీములు ఎవరో తేలిపోయింది. గువహటి వేదికగా జరగాల్సిన కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ వర్షంతో తుడిచిపెట్టుకుపోయింది. వాస్తవానికి వర్షంతో టాస్ ఆలస్యమైంది. కానీ వాన తగ్గినట్లు కనిపించడంతో అంపైర్లు ఏడు ఓవర్ల మ్యాచ్ ఆడించాలని నిర్ణయించారు. దీంతో టాస్ కూడా వేశారు. టాస్ గెలిచి కోల్‌కతా నైట్ రైడర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, మరోసారి వర్షం మొదలైంది, ఇక చేసేదేం లేక మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఫలితంగా ఇరు జట్లకూ చెరో పాయింట్ కేటాయించారు. ఈ మ్యాచ్ ఫలితంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో టాప్ 4 జట్ల స్థానాలు ఖరారయ్యాయి. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 9 విజయాలతో కోల్‌కతా నైట్ రైడర్స్ ఖాతాలో 20 పాయింట్లు చేరడంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్‌తో పాటు, 17 పాయింట్లు కలిగి ఉన్న రాజస్థాన్ రాయల్స్ నెట్ రన్ రేట్ తక్కువగా ఉన్న కారణంగా మూడో స్థానానికి పడిపోయింది. దీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ దశ మ్యాచ్‌లు ఆదివారంతో ముగియగా, ప్లే ఆఫ్స్ రేసు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో కోలకతా నైట్ రైడర్స్ జట్టుతో సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. అలాగే ఈ నెల 22వ తేదీన జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఢీ కొట్టనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుకు మధ్య ఈ నెల 24న క్వాలిఫయర్-2 జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. క్వాలిఫయర్-2లో విజయం సాధించిన జట్టు మరో ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంటుంది. ఈ నెల వాటి మధ్య 26న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా, క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్‌లు చెన్నైలోని చెపాక్ మైదానంలో జరగనున్నాయి.

## నైట్ రైడర్స్‌తో సన్ రైజర్స్ ఢీ

## 22న రాజస్థాన్‌తో బెంగళూరు ఎలిమినేటర్ మ్యాచ్

## చివరి దశకు చేరుకున్న ఐపిఎల్, 17వ సీజన్




## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్ నిషాద్‌కు సిల్వర్

**ఢిల్లీ:** వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా పారా అథ్లెట్ నిషాద్ కుమార్ సిల్వర్ మెడల్ గెలిచాడు. జపాన్‌లోని కోబెలో జరిగిన మెన్స్ టీ-47 హైజంప్‌లో నిషాద్ 1.99 మీటర్ల ఎత్తును క్లియర్ చేసి రెండో ప్లేస్‌లో నిలిచాడు. 2.05 మీటర్ల ఎత్తును అధిగమించిన అమెరికాకు చెందిన రోడెరిక్ టౌన్సెండ్‌కు గోల్డ్ మెడల్ దక్కింది. ఇక ఇండియాకే చెందిన రామ్ పాల్ 1.90 మీటర్లతో 6వ స్థానంలో నిలిచాడు. కాగా విమెన్స్ టీ-35లోని 200 మీటర్ల ఫైనల్లో ప్రీతి పాల్ 30.49 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌ను సొంతం చేసుకుంది. దీప్తి జీవాంజి విమెన్స్ టీ-20లోని 400 మీటర్ల ఫైనల్‌కు అర్హత సాధించింది. హీట్స్‌లో దీప్తి 56.18 సెకన్ల టైమింగ్‌తో లక్ష్యాన్ని చేరింది. ఓవరాల్‌గా ఓ సిల్వర్, బ్రాంజ్ మెడల్‌తో ఇండియా 29వ ప్లేస్‌లో ఉంది.



## ఒకప్పటి హీరో నేడు జీరో

### నిరుడు గుజరాత్ విలన్, ఇప్పుడు బెంగళూరు హీరో

**ఢిల్లీ:** క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఒక మ్యాచ్‌లో హీరో ట్యాగ్ కొట్టిన వాళ్లు, జీరో అనిపించుకునే వాళ్లు ఇప్పుడు రివర్స్ అవుతోంది. అయితే ఒక్కసారి జీరో ముద్ర పడ్డాక హీరో అనిపించుకోవడం ఎంతో కష్టం. కానీ తమ శక్తిని నమ్ముకుని మ్యాచ్ విన్నర్లుగా నిలిచిన వాళ్ల జాబితాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యువ పేసర్ యశ్ దయాల్ చేరాడు. చిన్నస్వామి స్టేడియంలో ఈ కుర్ర పేసర్ ఆఖరి ఓవర్లో ఒత్తిడిని అధిగమించి లెజెండ్ ఎంఎస్ ధోనీని ఔట్ చేసి 7 పరుగులే ఇచ్చి బెంగుళూరు ప్లే ఆఫ్స్‌కు చేర్చాడు. ఐపీఎల్ 16వ సీజన్‌లో కోల్‌కతా చిచ్చర పిడుగు రింకూ సింగ్ ఊచకోత నుండి తేరుకున్న దయాల్ ఈ ఏడాది సంచలన బౌలింగ్‌తో చెన్నై ప్లే ఆఫ్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. అంతే అతడికి అందరూ హీరో అంటూ ఆకాశానికి ఎత్తేస్తున్నారు. రింకూ సైతం దయాల్‌ను అభినందిస్తూ దేవుడు ప్లాన్ చేసిన బేబీ అని పోస్ట్ పెట్టాడు. కాగా 16వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడిన దయాల్ జీవితంలో అది మరచిపోలేని రోజు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఆఖరి ఓవర్ తన కెరీర్‌ను ప్రశ్నార్థకం చేస్తుందని అతడు ఎప్పుడూ అనుకొని ఉండడు. కోల్‌కతా నైట్ రైడర్స్ విజయానికి 25 రన్స్ అవసరమైన వేళ హిట్టర్ రింకూ సింగ్ అతడి ఓవర్లో వరుసగా 5 సిక్సర్లు బాదాడు. అంతే స్టేడియం అంతా రింకూ నినాదాలతో మార్మోగిపోయింది. కోల్‌కతా ప్లేయర్లు విజయతాండవం చేస్తున్న ఆ క్షణం దయాల్ ఉన్న చోటనే కూలబడి రెండు చెవులు మూసుకున్నాడు. ప్రపంచంలో ఏ బౌలర్‌కు ఇలాంటి రోజు రాకూడదనే బాధలో ఉన్న దయాల్ ఇక పనికి రాడని గుజరాత్ అతడిని వదలించుకుంది. అయితే తన శక్తిని నమ్ముకున్న దయాల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు అక్కున చేర్చుకుంది. ఆ యంగ్ పేసర్‌పై ఎంతో నమ్మకం ఉంచింది. బెంగుళూరు ఫ్రాంచైజీ నమ్మకాన్ని నిలబెడుతూ దయాల్ తానెంటో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌తో ప్రపంచానికి చాటాడు. 219 పరుగుల ఛేదనలో చెన్నై ప్లే ఆఫ్స్ చేరాలంటే 201 కొడితే సరిపోతుంది. ఆఖరి ఓవర్ వేసేందుకు బంతి అందుకున్న దయాల్ ఈ సారి తన టైమ్ అనుకున్నాడు. తొలి బంతిని ధోనీ సిక్సర్‌గా మలవడంతో మరో 11 పరులు చేస్తే చాలు బెంగుళూరు ఇంటికి వెళ్లడం ఖాయం. అంత ఒత్తిడి లోనూ ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఏ పొరపాటు చేయకుండా వ్యూహాత్మకంగా స్లో బాల్‌తో ధోనీని పెవిలియన్ పంపాడు. అంతే ఆ దెబ్బతో బెంగుళూరు ఊపిరి పీల్చుకుంది.

ఆ తర్వాత 4 బంతుల్లో రవీంద్ర జడేజా ఒక్క రన్ తీయలేకపో యాడు. ఇంకే ముంది నేను మ్యాచ్ విన్నర్‌ను అంటూ దయాల్ స్టేడియంలోనే ఉద్వేగభరింతో ఒక్కసారిగా సింహనాదం చేశాడు. తన సంచలన బౌలింగ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన దయాల్‌కు కెప్టెన్ డూప్లేసిస్ మర్చిపోలేని కానుక ఇచ్చాడు. తనకు వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దయాల్‌కు అంకితం చేశాడు.




## దక్షిణాఫ్రికా సిరీస్‌కు వెస్టిండీస్ ద్వితీయ శ్రేణి జట్టు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ కోసం క్రికెట్ వెస్టిండీస్ 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. వరల్డ్ కప్‌కు ముందు ఇరు జట్లు ఆడుతున్న చివరి సిరీస్. విండీస్‌లోనే వరల్డ్ కప్ జరుగనుండడంతో ప్లేయర్లకు ఈ సిరీస్ ప్రాక్టీస్‌గా ఉపయోగపడుతుందని భావించిన వెస్టిండీస్ కీలక నిర్ణయం తీసుకుంది. స్టార్ ప్లేయర్లుకు రెస్ట్ ఇచ్చి, ద్వితీయ శ్రేణి జట్టును పంపనుంది. ప్రస్తుతం వెస్టిండీస్ స్టార్ ప్లేయర్లు రస్సెల్, హెట్ మేయర్, కెప్టెన్‌రోవ్ మన్ పావెల్ ఐపీఎల్‌లో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ఆడుతుండడంతో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు వారి నిర్ణయాన్ని గౌరవించింది. ఈ జట్టుకు బ్రాడం కింగ్ కెప్టెన్సీ చేయనున్నాడు. హోప్, పూరన్, అల్జారీ జోసెఫ్ లాంటి స్టార్ ప్లేయర్లకు రెస్ట్ ఇచ్చారు. అంతకు ముందు క్రికెట్ సౌత్ ఆఫ్రికా సైతం విండీస్ టూరుకు ద్వితీయ శ్రేణి జట్టును ఎంపిక చేసింది. మార్క్రంకు రెస్ ఇవ్వడంతో రాస్సీ వాన్ డెర్ డుస్సెన్ ప్రొటీస్ జట్టు కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ జట్టులో ముగ్గురు స్టార్ ప్లేయర్లు డికాక్, నోకియా, కొయెట్జ్‌ను సెలక్ట్ చేసింది. కెప్టెన్ మార్క్‌రామ్, డేవిడ్ మిల్లర్, కగిసో రబాడ, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహారాజ్, మార్కో జాన్సెన్ లాంటటి స్టార్ ప్లేయర్లు ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండరు.

## రిలయన్స్ చేతికి డిస్నీ స్టార్ ఇండియా

**ముంబై, మే 20:** 2016లో టెలికం వ్యాపారం లోకి అడుగుపెట్టిన ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో అతిపెద్ద మ్యాజిక్ చేసింది. మార్కెట్లోకి ఇతర వ్యాపారులు కనుమరుగయ్యేలా చేసింది. ఉచితాలతో ఆకట్టుకుని కస్ట మర్లను సముపార్జించింది. అయితే ప్రస్తుతం కంపెనీ ఇదే స్ట్రాటజీనికి మీడియా వ్యాపారం లోనూ కొనసాగిస్తోంది. జియో దెబ్బకు ప్రపంచ దిగ్గజ సంస్థ డిస్నీ కూడా తన వ్యాపారాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితికి దిగ జారింది. చాలాకాలంగా రిల యన్స్ మీడియా విభాగం వయాకామ్ 18, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ మధ్య కొనుగోలుకు సంబంధించి చర్చలు కొనసాగు తున్న విషయం విదితమే. తాజాగా ఈ ఒప్పందానికి నేషనల్ లా ట్రిబ్యునల్ ముంబై శాఖ నుంచి కీలక అనుమతులు లభించాయి. దీంతో రిలయన్స్ వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా కలయికకు పూర్తి స్థాయిలో లైన్ క్లియర్ అయింది. విలీన పథకానికి ఆమోదంపొందేందుకు వారి సురక్షితమైన, అసురక్షిత రుణదాతలతో సమావేశాలు నిర్వహించమని కోరింది. విలీన ప్రక్రియ రెండు దశల్లో కొనసాగనుంది. మొదటగా వయాకామ్ 18 ఆస్తులను డిజిటల్ 18కి బదలాయింపు జరుగుతుంది. దీని తర్వాత వీటిని స్టార్ ఇండియా కోసం డీమెర్జర్ చేయబడతాయి. దీని తర్వాత ఏర్పడే కొత్త సంస్థకు ఏకంగా దేశంలో 100 టివి ఛానల్స్, రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఉండనున్నాయి. ప్రస్తుతం డిస్నీ ప్లస్ హాట్ స్టార్, జియో సినిమాలకు దాదాపు 750 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. మెర్జర్ తర్వాత సంయుక్తంగా ఏర్పడే సంస్థ మార్కెట్ విలువ 70,352 కోట్ల రూపాయలు లేదా 8.5బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. కొత్తగా ఏర్పడే మీడియా దిగ్గజ సంస్థకు నీతా అంబానీ చైర్ పర్సన్, ఉదయ్ శంకర్ వైస్ చైర్ పర్సన్‌గా వ్యవహరించనున్నారు.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 21:** అంతర్జాతీయంగా అనేక కారణాలతో సోమవారం కూడా పసిడి ధరలు విపరీతమైన పెరుగుదలను నమోదు చేశాయి. వాస్తవానికి అమెరికా ఫెడ్ వడ్డీరేట్లపై సానుకూల సంకేతా లతో పాటు ఇతర కారణాలతో అక్షయ తృతీయ తర్వాత గోల్డ్ ధరలు మళ్లీ తిరిగి పుంజుకున్నాయి. వీటిని చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రూ.లక్ష మార్కును దాటింది. ఈక్రమంలో 22 క్యారెట్ల పసిడి ధర క్రితం ముగింపు తో పోలిస్తే సోమవారం 100 గ్రాములకు రూ.5వేలు పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో రిటైల్ విక్రయ ధరలు గ్రాముకు చెన్నైలో రూ.6,900, ముంబైలో రూ.6,890, ఢిల్లీ, రూ6,905, కోల్‌కతాలో రూ.6,890, బెంగళూరులో రూ.6,8,90, కేరళలోరూ.6,890, పుణెలో రూ.6,890, జైపూర్‌లో రూ.6,905, సూరత్‌లో రూ.6,895, నాసిక్‌లో రూ.6,893, అయోధ్యలో రూ.6,905, బళ్లారిలో రూ.6,890, గురుగావ్‌లో రూ.6,905, నోయిడాలోరూ.6,950 వద్ద కొనసాగాయి. ఇదేక్రమంలో 24 క్యారెట్ల పసిడి ధరలు 100 గ్రాముల కు రూ.5,400 పెరుగుదలను నమోదు చేశాయి. దీంతో ప్రధాన నగరాల్లో గ్రాములకు రిటైల్ విక్రయ ధరలు చెన్నైలో రూ.7,528, ముంబై లో రూ.7,516,ఢిల్లీలో రూ.7,531, కోల్‌కతాలో రూ.7,516, బెంగళూరు లో రూ.7,521,నాసిక్‌లోరూ.7,519, అయోధ్యలో రూ.7,531, బళ్లారిలో రూ.7,516,గురుగావ్‌లో రూ.7,531, నోయిడాలో రూ.7,531 వద్ద ఉన్నా యి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ,విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22క్యారెట్ల గ్రాము బంగారం రూ.6,890గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.7,516గా ఉంది. అలాగే వెండి ధర కేజీకి రూ.3,500 పెరిగి రూ.1,01,000 వద్ద కొనసాగింది.



## స్టాక్ మార్కెట్లకు పోలింగ్ సెలవు




**ముంబయి, మే 20:** ఐదో విడత సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండటంతో బాంబే స్టాక్‌ఎక్చేంజీ, నేషనల్ స్టాక్ ఎక్చేంజీలు మూతపడ్డాయి. మహారాష్ట్రలో ఆరు స్థానాలకు సోమవారం పోలింగ్ జరిగింది. దీనితో ఆర్థికరంగం వైపు నుంచి కూడా ఓటర్లు పాల్గొంటున్నందున ట్రేడింగ్‌ను సోమవారం నిలిపివేసారు. మంగళవారం మళ్లీ ట్రేడింగ్ పునరుద్ధరణ జరుగుతుందని సెన్సెక్స్, నిఫ్టీ ఎక్చేంజి అధికారులు ప్రకటించారు. అలాగే వచ్చే జూన్ 17వ తేదీ బక్రీద్ సందర్భంగా కూడా శెలవు ఉంటుందని ప్రకటించారు. ముంబయి నార్త్, ముంబయి వాయవ్యం, ముంబయి ఈశాన్యం, ముంబయి సౌత్, ముంబయి దక్షిణమధ్య స్థానం, ఉత్తర మధ్య స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఇతర నియోజకవర్గాలు ఐదోదశలో ధూలే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండి, థాణెలున్నాయి. గత శనివారం స్టాక్ ఎక్చేంజీలు ఒక ప్రత్యేక సెషన్ కూడా నిర్వహించాయి. బిఎస్ఇ 73,959 పాయింట్ల వద్ద మూత పడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 22,052 పాయింట్ల వద్ద స్థిరపడింది. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్, టాటా మోటార్స్, హిందాల్కో, ఒఎన్‌జిసి, దివిస్‌ల్యాబ్, టిసిఎస్‌ల షేర్లు పెరిగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్లనుంచి తమతమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. అయినా కూడా దేశీ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా పెట్టుబడులు పెడుతున్నారు. వచ్చేనెల 4వ తేదీ తర్వాత మార్కెట్లు మళ్లీ ఒక్కసారిగా పుంజుకుంటాయని మార్కెట్ నిపుణులు అజయ్‌బగ్గా తెలిపారు. భారత్ మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్లు పదిరోజుల్లోనే 28,242 కోట్లు విత్‌డ్రా చేసుకున్నారు.

## వచ్చే నెల నుంచి గూగుల్ పే సేవలు బంద్!


**ముంబై, మే 21:** ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానం అనేది విపరీతంగా పెరిగిపోయింది. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఫోన్ పే, గూగుల్ పే వాడుతున్నారు. ఏ చిన్న అవసరానికైనా వీటినే ఉపయోగిస్తున్నారు. రోజు రోజుకు ఈ ఫోన్ పే, గూగుల్ పే వాడే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. మరీ ముఖ్యంగా మొదట్లో గుగూల్ పే స్క్రాచ్ కార్డులో క్యాష్ బ్యాక్ ఆఫర్ పెట్టి అందరినీ ఆకర్షించింది. ఇక ప్రస్తుతం స్క్రాచ్ కార్డులో ఓచర్స్, క్యాష్ బ్యాక్ లాంటివి వస్తుంటాయి. దీంతో దీనికి ఎట్రాక్ట్ అయిపోయి చాలా మంది గూగుల్ పే ను వాడుతున్నారు. అయితే ఈ గూగుల్ పే వాడే వినియోగదారులకు బిగ్ షాక్ తగలనుంది. జూన్ 4 నుంచి గూగుల్ పేను మూసి వేయబోతున్నట్లు ఆ సంస్థనే స్వయంగా తెలిపింది. కాగాదీనిని ఏయే దేశాలుమూడు వేయబోతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. భారత్, సింగపూర్‌లో మాత్రమే పని చేస్తాయి. అమెరికాలో దీని సేవలు నిలిపి వేయబోతున్నట్లు గూగుల్‌తెలిపింది. కంపెనీప్రకారం వినియోగదారులందరూ గూగుల్ వాలెట్‌కి బదిలీ చేయబడుతారు. అందువల్ల గూగుల్ పే సేవలు బంద్ కానున్నాయి. గూగుల్ వాలెట్‌ను ప్రమోట్ చేసేందుకే కంపెనీఇలాంటి చర్య తీసుకుందని భావిస్తున్నారు. దాదాపు 180 దేశాల్లో గూగుల్ పేని గూగుల్ వ్యాలెట్ భర్తీ చేసిందని కంపెనీ తన బ్లాగ్‌లో పేర్కొంది.




## ఫలితాల తర్వాత స్టాక్ మార్కెట్లలపై మోడీ కామెంట్స్

**న్యూఢిల్లీ, మే 21:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు ఈ సారి ఎన్నికల వేళ స్టాక్ మార్కెట్లపై కామెంట్స్ చేస్తున్నారు. గతవారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోం మంత్రి అమిత్ షా స్టాక్ మార్కెట్లలో ఆందోళనలపై స్పందించారు. విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్లను వీడుతున్న వేళ వారి వ్యాఖ్యలు వచ్చాయి. ఎన్నికల ఫలితాలపై దేశీయ స్టాక్ మార్కెట్లలోని విశ్లేషకులు గందరగోళంలో ఉన్నప్పటికీ, దలాల్ స్ట్రీట్‌లోని ఒడుదుడుకులను ప్రధాని మోడీ పెద్దగా పట్టించుకోలేదు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మోడీ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదలైన తర్వాత స్టాక్ మార్కెట్లుఎటువైపు మళ్లుతాయనే అంశంపై తన అంచనాలను వెల్లడించారు. దీనికి ముందు ఇతర మంత్రులు కూడా దీనిపై తమ స్పందనలు వెల్లడించిన విషయం విదితమే. ఎన్నికల ఫలితాల రోజున దేశీయ స్టాక్ మార్కెట్లు తమ పాత రికార్డులన్నింటిని బ్రేక్ చేస్తాయని మోడీ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన ఒక వారం తర్వాత భారతీయ స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయిలను తాకుతుందని పేర్కొన్నారు.


ఈ భారీ తాకిడితో స్టాక్ మార్కెట్ ప్రోగ్రామర్లు అలసిపోతారని మోడీ చెప్పారు. తమ ప్రభుత్వం గరిష్టంగా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని, ఎంట్రప్రెన్యూర్ షిప్ విధానం మన ఆర్థిక వ్యవస్థకు భారీ ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. దశాబ్దకాల పాలనలో మార్కెట్లు 25వేల స్థాయి నుంచి 75వేల స్థాయికి చేరుకున్నాయని మోడీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్రమంలో సాధారణ పౌరులు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎంత పెట్టుబడులు పెడితే ఆర్థిక వ్యవస్థ మరింత పుంజుకుంటుందని అన్నారు. గతంలో ప్రభుత్వ కంపెనీల షేర్లు పడిపోయేవని, కానీ ఇప్పుడు మాత్రం స్టాక్ మార్కెట్లో వాటి విలువ చాలా రెట్లు పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు.



# వాణిజ్యం

## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.లక్ష కోట్ల డివిడెండ్..

**న్యూఢిల్లీ, మే 20:** ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ప్రభుత్వానికి రూ.లక్ష కోట్లు డివిడెంట్ రూపంలో అందించనున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికలకు ఇది కీలకమైనది. వాస్త వానికి గడచిన ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ డివిడెండ్ రూపంలో కేంద్ర ప్రభుత్వా నికి ఏకంగా రూ.87,416 కోట్లను ఇచ్చింది. ఇది ఆపరేటింగ్ ఖర్చులు, నిబంధనలను లెక్కించిన తర్వాత అంచనా వేసిన డివిడెండ్ ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ మిగులుపై ఆధారపడి ఉంటుంది. ఈ యేడాది అధిక ఆదాయానికి యుఎస్ ఫెడ్ రేట్ల పెంపుతో విదేశీ మారకపు ఆస్తులపై పెరిగిన వడ్డీ ఆదాయం దోహదపడనుంది. ఈ యేడాది మే చివరి నాటికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వార్షిక నివేదికప్రకారం 2023లో భారతదేశ బ్యాంకింగ్ రెగ్యులేటర్ మొత్తం ఆదాయం రూ.2.3 లక్షల కోట్లుగా ఉంది. ఈ సంఖ్య గతేదాది బడ్జెట్‌లో 5శాతానికిపైగాఉంది. అయితే ఇంత భారీస్థాయిలో ఆర్‌బిఐ ఆదాయం ఎక్కడి నుంచి సంపాదిస్తుందని చాలా మందిలో ఉన్న అనుమానం. కరెన్సీ ముద్రణ, కరెన్సీ ధర నియంత్రణ వంటివి ఉన్నాయి. ఇక్కడ ఆర్‌బిఐ ఆదాయానికి మూలం కరెన్సీ ముద్రణ ద్వారా వచ్చే లాభం. ఆ కరెన్సీ విలువ కరెన్సీని ముద్రించడానికి ఆర్‌బిఐ ఖర్చు చేసే దానికంటే చాలా ఎక్కువ. అంటే ప్రింటింగ్ ఖర్చుకు ఎంత ఎక్కువ విలువ జోడించబడితే అంత లాభం. దీనికి తోడు దేశంలోని వాణిజ్య బ్యాంకులకు ఆర్‌బిఐ రుణాలను అందిస్తుంటుంది. అలాగే ఆర్‌బిఐ విదేశీ మారక నిల్వలు ఆదాయాన్ని ఆర్జించే విదేశీ ఆస్తులను కలిగి ఉంటాయి. ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్‌లో 70శాతం విదేశీ కరెన్సీ ఆస్తుల రూపంలో ఉండగా, 20శాతం ప్రభుత్వ బాండ్ల రూపంలో ఉన్నాయి. ఈ సెక్యూరిటీల నుంచి ఆర్‌బిఐకి వచ్చే వడ్డీ ఆదాయం రూ.1.5 లక్షల కోట్ల నుంచి రూ.1.7 లక్షల కోట్ల మధ్య ఉండవచ్చుని నివేదిక అంచనా వేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.